# Word Bible College

## & Theological Research Institute

(Word Ministries Trust)

Material for

B.D (Bachelor of Divinity)

First Year

***Subjet-1 : Understanding Holy Bible***

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | పిండోత్పత్తి శాస్త్రము | 2 |
| 2. | దేవుడు ఏథేను వనములో మంచిచెడ్డల తెలివి నిచ్చు వృక్షమును ఎందుకు వేశాడు? | 9 |
| 3. | బైబిల్ వాతావరణ శాస్త్రము | 14 |
| 4. | దెయ్యం విశ్వరూపము | 23 |
| 5. | యెహోవా సాక్షులా? యేసుక్రీస్తు సాక్షులా? | 29 |
| 6. | మానవ జీవితాన్ని శాసిస్తున్నది దేవుడా? జ్యోతిష శాస్త్రమా? | 40 |
| 7. | క్రైస్తవ జ్యోతిష్యులు | 44 |
| 8. | దేవదూతలు మనుష్యకుమార్తెలను పెళ్లిళ్లు చేసుకున్నారా? | 46 |
| 9. | యేసు బాల్యము ఎక్కడ? | 50 |
| 10. | యేసుక్రీస్తు రెండవ రాకడ | 53 |
| 11 | గుడ్‌బై భూమీ గుడ్‌బై | 58 |

# బైబిల్ పిండోత్పత్తి శాస్త్రము
## Biblical Embriology

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

పిండోత్పత్తి అనగా తల్లి గర్భములో పిండము ఏర్పడిన దగ్గరనుండి శిశువు ఎదుగుదలను గురించిన జ్ఞానము. గర్భములో ఉన్న శిశువు రోజుకు,వారానికి,నెలకు,...............జన్మించేవరకు తల్లి గర్భములో ఎటువంటి ఎదుగుదల మార్పులు జరుగు చున్నాయో అధ్యయనం చేయునది. శాస్త్రము. వైద్య శాస్త్రము తండ్రి నుండి బయలు దేరిన క్రోమోజోములు తల్లి అండాన్ని చేరిన క్షణము నుండి తన అధ్యయనాన్ని ప్రారంభిస్తుంది. గర్భములో ఎదుగుచున్నది ఆడబిడ్డా? మగబిడ్డా ? అని శిశువు పుట్టక మునుపే తెలుసుకునే స్థాయికి వైద్య శాస్త్రము ఎదిగినది. తల్లి గర్భములో శిశువు పడిన తర్వాత మెడికల్ సైన్స్ పిండము ను గురించి తన పరిశోధన ప్రారంభిస్తుంది. వైద్య శాస్త్రములో మహా మేధావులైన డాక్టర్లు ఈ రోజు సమాజంలో ఉన్నారు. వారు సైతం అర్థంచేసుకోలేని జ్ఞానాన్ని బైబిల్ బోధిస్తుంది. తల్లి గర్భములో శిశువు పడకమునుపే ఒక వ్యక్తి జీవితాన్ని అధ్యయనం చేస్తున్న దైవ జ్ఞాన గ్రంధము బైబిల్. ఈ భూమి మీ ద ఉన్న మహా మేధావులకు అర్థం కాక పోవడం విచిత్రమే. పుట్టక ముందే ఉన్న మానవుని ఉనికిని ధ్యానం చేసేదే బిబ్లికల్ ఎంబ్రియాలజీ అనగా బైబిల్ పిండోత్పత్తి శాస్త్రము.

**ద్వితీయోప.కాం. 32:6.** **ఆయనే నిన్ను పుట్టించి స్థాపించెను.**

**కీర్తనలు. 119:73.** **నీ చేతులు నన్ను నిర్మించి నాకు రూపు ఏర్పరచెను.**

**యోబు. 33:4.** **దేవుని ఆత్మ నన్ను సృజించెను.**

**యెషయ. 44:2.** **నిన్ను సృష్టించి గర్భములో నిన్ను నిర్మించిన యెహోవా ఇలాగు సెలవిచ్చు చున్నాడు.**

## దేవుడు నరుని ఎలా సృజించాడు.

దావీదు దేవుని జ్ఞానాన్ని ఎరిగిన వాడై తల్లి గర్భములో తనను సృజించిన తన జన్మ రహస్యాన్ని ఎరిగిన వాడై ఆశ్చర్యమును తెలియజేస్తున్నాడు.

**కీర్తన 139:14.** **నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి.**

**15వ.** **నేను రహస్యమందు పుట్టిన నాడు భూమిమీద అగాధ స్థలములో విచిత్రముగా నిర్మింపబడిన నాడు నాకు కలిగిన ఎముకలు నీకు మరుగైయుండలేదు.**

**16వ.** **నేను పిండమునైయుండగా నీకన్నులు నన్ను చూసెను. నియమించ బడిన దినములలో(జననము మరియూ మరణము మధ్యకాలము.) ఒక్కటైననూకాక మునుపే నాదినములన్నియూ (ఎంతకాలము బ్రతకాలో) నీ గ్రంధములో లిఖితములాయెను.**

దావీదు అభి ప్రాయములో మనిషి భూమియొక్క అగాధ స్థలములో నున్న మన్నుతో మానవుడు సృష్టింప బడ్డాడు. భూమియొక్క లోపలి భాగమును అగాధ స్థలముఅని బైబిల్ పిలుస్తుంది. భూమి లోపలి భాగము ఎలా ఉంటుందో బైబిల్ వివరణ ఇస్తుంది.

**యోబు 28:5.** **భూమి లోపలి భాగము అగ్నిమయమైనట్టు ఉండును.**

భూమి లోపల వేడి ఉన్నదని సైన్సు ఇప్పుడు చెపుతుంది. వేల సంవత్సరాల క్రితము బైబిల్ చెప్పిన సత్యమిది. భూమి మీద ఉష్ణము 30 నుండి 40 డిగ్రీల సెంటీగ్రేడు ఉంటుంది. భూమిని త్రవ్వుకుంటూ లోపలికి వెళితే ఒక కిలోమీటరు లోతున 100 డిగ్రీల సెంటిగ్రేడు ఉంటుంది. 500 కి.మీ .లోతుకు వెళితే అక్కడ ఉన్న వేడి వలన రాళ్లు సైతం కరుగుతాయి.

అటువంటి చోటునుండి దేవుడు మట్టిని తీసి మానవుడిని చేశాడు.

**యోబు 10:9 (అగాధ స్థలములో)జిగట మన్నుగా నున్న నన్ను నీవు నిర్మించితివి.**

దేవుడు నరుడిని ఎలా నిర్మించాడు.నిర్మాణము అనగానే మనకు గుర్తుకు వచ్చేది భవనాలను నిర్మించడం. మనం ఇల్లు నిర్మించుకునేటపుడు ఇల్లు కట్టడానికి అవసరమైన మెటీరియల్ సమకూర్చుకుంటాము. సిమెంట్, ఇసుక, మెటల్, ఐరన్ వంటివి. తర్వాత ఇంజనీరు ఇంటి నిర్మాణము చేయునపుడు గోడలు కట్టునపుడు కరెంటు వైరులు ఏర్పాటు చేయడానికి లోపల ప్లాస్టిక్పైపులు ముందుగానే పెట్టి నిర్మాణము చేస్తాడు. ఇల్లు కట్టిన తర్వాత ఆ పైపుల ద్వారా వైర్లు లాగి, కరెంటు వైరులు బల్బులకు, ఫ్యానులకు, ఇంకా అవసరమైన చోట్ల కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా దేవుడు మానవుని నిర్మించినట్లు బైబిల్ బోధిస్తుంది.

**యోబు. 10:10 ఒకడు పాలు పోసినట్లు నీవు (అగాధ స్థలమునుండి జిగట మంటినైన నన్ను)పోసితివికదా'**

ఇల్లు కట్టు నపుడు భీములు, పిల్లర్లు ఏ ఆకారంలో పోస్తారో 20 రోజుల తర్వాత సెంట్రింగ్ తీసిన తర్వాత అవి ఆ ఆకారంలోనే తయారవుతాయి. అలా దేవుడు మానవుడిని తయారు చేయుటకు ఒక మూసను (అచ్చును) ఆ మూసలో అగాధ స్థలములోనున్న జిగట మన్నును తీసి పెరుగును తోడు పెట్టినట్టు మానముడిని మూసలో తోడుపెట్టాడు. శరీరము మూస ద్వారా తయారయింది.

**యోబు. 10:11. చర్మముతోనూ, మాంసముతోనూ నీవు నన్ను కప్పితివి. ఎముకల తోనూ, నరములతోనూ నన్ను సంధించితివి.జీవము నునుగ్రహించి...............................................**

**ఆది. 2:7. దేవుడైన యెహోవా నేల మట్టితో (అనగా అగాధ స్థలమునుండి జిగట మన్నుతో) నరుని నిర్మించి వాని నాశికా రంధ్రములో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను.**

దేవుడు మొదట నరుడు అనే ఇంటిని నిర్మించి(హెబ్రీ 3:6) ఆయింటి లోనికి దేవుడే ప్రవేశించాడు.

**ఎఫెసి. 4:6 ఆయన అందరిలోనూ వ్యాపించి, అందరిలో ఉన్నాడు.**

ఆదాము అనే మట్టి శరీరములోనికి దేవుని ఊపిరి అనగా ఆత్మ ప్రవేశించక మునుపు ఆ ఊపిరి దేవునిలోనే ఉన్నది.దేవుడై ఉన్నది.ఆదాములోనికి ప్రవేశించిన తర్వాత వేరుగా కనిపిస్తున్నదిగానీ, ఆదాములోనికి ప్రవేశించక ముందు దేవునిలోనే ఉన్నది.

**యోబు. 27:2 దేవుని ఆత్మ నా నాశికా రంధ్రములో ఉన్నది.**

**యోబు 33:4 సర్వశక్తుని యొక్క శ్వాస నాకు జీవమును ఇచ్చెను.**

వైద్య శాస్త్రము తల్లి గర్భములోనున్న పిండమును గురించి పరిశీలించినా ఆ పిండమును గురించిన అవగాహన సైన్సుకు లేదని అనేక సంధర్భాలలో ఋజువు చేయబడినది. గర్భములోనున్న శిశువు ఆడ, మగ అని స్కానింగ్ ద్వారా తెలుసుకోవడానికివెళ్లి డాక్టర్లు ఆడపిల్ల అన చెప్పినపుడు మగబిడ్డ పుట్టిన సంధర్భాలు, మగ బిడ్డ అని చెప్పినపుడు ఆడబిడ్డ పుట్టిన సంధర్భాలు ఎన్నో ఉన్నాయి.

**ప్రసంగి 11:5. శూలాలి గర్భమందు ఎముకలు ఏరీతిగా ఎదునదీ నీకు తెలియదు**

గర్భములో ఉన్న శిశువుయొక్క జీవ కణాలకు వేళ్లుగా మారాలని, కాళ్లుగా మారాలని, శరీరములో వివిధ అవయవాలుగా మార్పుచెందాలని ఆ జీవకణములకు ఎలా తెలుసు? ?? ఇది దేవుని నిర్మాణము.

**యోబు. 10:8. నీ హస్తములు నాకు అవయవ నిర్మాణము చేసెను.**

**హెబ్రీ 10:15. నాకొక శరీరమును అమర్చితివి.**

**కీర్తన 119:73. నీచేతులు నన్ను నిర్మించి నాకు రూపమును ఏర్పరచెను.**

మానవుని నిర్మించడం సృష్టికర్తయైన దేవాది దేవునియొక్క పిండోత్పత్తి విధానం.

**జన్మకు ముందు మానవుని ఉనికి**

మానవుడు శరీరాన్ని ధరించుకొనిన తర్వాత , తల్లి గర్భములోనుండి బయటకు వచ్చిన తర్వాత ఉనికి ప్రారంభం అవుతుంది. ఇది లోక జ్ఞానము. తల్లి గర్భములో పడక మునుపే మానవుని ఉనికి ఉన్నది అనీ, మనిషిగా ఈలోకంలోనికి రాకమునుపే మనిషి మనుగడ ఉన్నది. అనేది ఈ లోకానికి తెలియని రహస్యాలను బైబిల్ తెలియజేస్తుంది. ఈ లోక ఫిలాసఫీతో, తార్కిక జ్ఞానముతో ఆలోచన చేస్తే దేవుని ఆత్మ సంగతులు అర్థము కావు.

**యోబు. 38:4. నేను భూమికి పునాదులు వేసినపుడు నీవు ఎక్కడ ఉంటివి.**

(అని యోబును దేవుడు ప్రశ్నిస్తున్నాడు. )ఇది అంతయూ నీకు తెలిసే యున్నది కదా. నీవు బహు వృద్ధుడవు. నీవు అప్పటికి పుట్టియుంటివి.

**యోబు 15:7. మొదట పుట్టిన పురుషుడవు నీవేనా.?**

దీనిని బట్టి యోబు శరీరాన్ని ధరించుకొనక మునుపే ఉన్నాడు. శరీరాన్ని విదిలిపెట్టినా గానీ మనము ఉంటాము.

**లూకా. 16:.22. ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతలు చేత అబ్రహాము రొమ్మున ఆనుకొనుటకు కొనిపోబడెను. ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడు అతడు పాతాళములో బాధ పడుచూ......కన్నులెత్తి దూరమునుండి అబ్రహామును, అతని రొమ్మున ఆనుకొనియున్న లాజరును చూసెను.**

దీనికి బట్టి శరీరాన్ని ధరించుకొనక మునుపు, శరీరాన్ని వదిలిపెట్టిన తర్వాత మానవుని ఉనికి ఉన్నది.

**1కొరింథి. 15:44. ప్రకృతి సంభందమైన శరీరము ఉన్నది. ఆత్మ సంభందమైన శరీరము కూడా ఉన్నది.**

అందువలననే లాజరు, ధనవంతుడు చనిపోయిన తర్వాత కూడా పై వాక్యం ప్రకారము ఆత్మ మట్టి శరీరంలోనికి ప్రవేశించిన తర్వాత ఆత్మ శక్తి వలన మనిషి చూస్తున్నాడు,వింటున్నాడు, ఆలోచిస్తున్నాడు, చలిస్తున్నాడు, ఇది ఆత్మ ప్రభావము. శరీర శక్తి కాదు. ఈ ఆత్మ ప్రబావమే లాజరు, ధనవంతుడు చనిపోయినా వారి
ఉనికిని తెలియజేస్తుంది.

**యోహాను6:63. ఆత్మయే జీవింపజేయునది. శరీరము కేవలము నిష్ప్రయోజనము.**

**సామెతలు. 8:24. ప్రవాహజలములు లేనపుడు, నీళ్లలో నిండిన ఊటలు లేనపుడు నేను పుట్టితిని.**

దీనిని బట్టి మానవుని జన్మశరీరముతో ప్రారంభం కాలేదు. ముందు ఆత్మ పుట్టింది.

(యోబు. 38:21. , 15:7. సామెతలు 8:24-26) ఆ తర్వాత శరీరము సృష్టించ బడినది. (యోబు 10:8-12., ఆది. 2:7)

శరీరములోనికి ప్రవేశించిన ఆత్మ భూమి మీద నివశించి తిరిగి వెళ్లిన తర్వాత ఈ మట్టి శరీరము జీవము లేనిదై మట్టిలో కలుపబడుతుంది.

**ప్రసంగి. 12:7. మన్నయినది వెనుకటి వలెనే భూమిని చేరును, ఆత్మ దానిని దయజేసిన దేవుని యొద్దకు మరలా పోవును.**

**(2పేతురు. 1:21.,2 సమూయేలు. 23:2.అపో. కా. 1:16** గమనించండి)

**మానవ జన్మ ప్రారంభం.**

దేవుడు తనకు బిడ్డలు కావాలని ఎన్నో కలలు కన్నాడు. తన బిడ్డలకోసం భూమిని సృషించాలని భూమిమీద తన పిల్లలకు కావలసిన ఏర్పాట్లన్నీ చేయాలని తన బిడ్డలు తనతో సహవాసం చేయాలి అని ఎన్నో ఆలోచనలు దేవునికి ఉన్నాయి.

**ఎఫెసి. 1:6. ......తన చిత్త ప్రకారమైన దయాసంకల్పం చొప్పున యేసు క్రీస్తు ద్వారా తన కుమారులుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసం నిర్ణయించుకొని మనము**

**తన ఎదుట నిర్ధోషులముగాఉండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**
**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

ఈ భూమిమీదకు రావడానికి మనము ఆత్మరూపములో ఉన్నప్పుడే పరిశుద్ధుల సభలో(దేవుని ఆలోచన సభ)నిర్ణయించ బడిన వారము.ఈ భూమిమీదకు ఎవరు ఏ సమయంలో రావాలో ఎంత కాలము ఈ భూమిమీద నివశించాలో ఆలోచన సభలో నిర్ణయించ బడుతుంది

**యోబు 15: 8.. నీవు దేవుని ఆలోచన సభలో చేరియున్న వాడవా?**

దేవుడు భూమిమీద ఏమి చేయాలని అనుకుంటాడో ఈ ఆలోచన సభలో నిర్ణయాలు తీసుకుంటాడు. ఇది ఒక కమిటి మీటింగ్ లాంటిదని చెప్పుకోవచ్చు.ఈ ఆలోచన సభలో నిర్ణయించినదే భూమి మీద జరుగుతుంది.

**యోబు. 1:6. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను.**
**(యోబు 2:1.,38:7)**

**1రాజులు.22:19. యెహోవా సింహాసనాసీనుడైయుండగా పరలోక సైన్యమంతయూ ఆయన కుడి పార్శ్వమునను,ఎడమ పార్శ్వమునను నిలిచి యుండుట చూచితిని . ఒకడు ఈ విధముగాను, మరియొకడు ఆవిధముగా యోచన చెప్పుచుండిరి.**

**దానియేలు. 7:9. ఇంకా సింహాసనములను వేయుట చూచితిని. మహా వృద్దుడు ఒకడు కూర్చుండెను.ఆయన వస్త్రము హిమము వలే దవళముగాను, ఆయన తల వెంట్రుకలు శుద్దమైన గొఱ్ఱెబొచ్చు వలె తెల్లగాను ఉండెను.....వేవేల కొలది ఆయనకు పరిచారకులు ఉండిరి.కోట్లకొలది మనుషులు ఆయన ఎదుట నిలిచిరి.**

**కీర్తన. 89:7 పరిశుద్ధుల సభలో ఆయన మిక్కిలి భీకరుడు.**

దేవుని ఆలోచనలు ఈ ఆలోచన సభలో తీర్మానములు చేయబడిన తర్వాత దేవదూతలు వాటిని నెరవేర్చుటకు భూమి మీదకు పంపబడతారు.

**లూకా 1:19. నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాటలాడుటకును, (దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడిన) ఈ శుభ వర్తమానము తెలుపుటకును పంపబడితిని.**

ఈ ఆలోచన సభలో ఎవరైతే భూమిమీదకు పంపబడాలని తీర్మానం చేయబడతారో వారే ఈ భూమి మీదకు వచ్చి శరీరాన్ని ధరించుకొని జీవిస్తారు.

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**
**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

**హెబ్రీ .10:4. ఆయన ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఇలాగు చెప్పుచున్నాడు నాకొక శరీరమును అమర్చితివి.గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను.**

ఆత్మ శరీరమును ధరించుకోవడానికి దేవుని అనుమతి తీసుకొని తల్లి గర్భములో ఏర్పడిన పిండములోనికి ప్రవేశిస్తుంది. పిండములోనికి ప్రవేశించిన ఆత్మ శిశువుగా , (శరీరాన్ని దాల్చుకొని) ఎదిగి దేవుడిచ్చిన, నిర్ణయించిన ఆయుష్కాలము భూమిమీద జీవించి, శరీరాన్ని వదిలి తిరిగి దేవుని యొద్దకు వెళుతుంది. ఇదే ఆత్మ మర్మము. ఇది ఈ లోక జ్ఞానానికి అందని అపురూపమైన దేవుని రహస్యము.

## శరీరము ఎలా ఏర్పడుతుంది.

వైద్య శాస్త్రము పిండోత్పత్తిని గురించి ఏమని వివరిస్తుందంటే మగ బిడ్డ పుట్టాలంటే .....పురుషునిలోను, స్త్రీలోను శ్. క్రోమోజోములు కలవాలని శ. శ క్రోమోజోముల కలయిక వలన ఆడబిడ్డ పుడుతుందని, ,శ్. .,⁻ క్రోమోజోములు కలిస్తే మగబిడ్డ పుడతాడని వైద్య శాస్త్రము చెపుతున్న సత్యము. మానవ జన్మ ఎంత ఉన్నతమైనదో దీనిని బట్టి ఆలోచన చేస్తే మనకు అర్థము అవుతుంది.

భార్యా భర్తల కలయికలో భర్తనుండి కోట్లకొలది క్రోమోజోములు బయలుదేరి తల్లి దగ్గర విడుదలఅయి ఉన్న ఒకే ఒక అండాన్ని చేరుకొని శరిరాన్ని ధరించుకొని భూమిమీదకు వెళ్లాలని ప్రయాణిస్తుంటాయి. భర్త దగ్గరనుండి బయలుదేరినది కోట్ల సంఖ్యలో క్రోమోజోములైనా వాటిలో ఒకేఒక క్రోమోజోముకి మాత్రమే తల్లి అండాన్ని చేరుకునే అవకాశము ఉంటుంది.మరి మిగతా క్రోమోజోముల పరిస్థితి ఏమిటి???.అవన్నియు శరీరాన్ని ధరించుకొనే అవకాశములేక రాలిపోవలసినదే. మానవులుగా పుట్టిన ప్రతి ఒక్కరూ ఈ విధంగా పోటీ పడి తల్లి అండాన్ని ముందుగా చేరుకొని శరీరాన్నిధరించుకొని వచ్చిన వారే. మనము కూడా అలా వచ్చిన వారమే. మరి మనతో కూడా తండ్రి దగ్గరనుండి పోటీ పడి పరిగెత్తి, తల్లి అండాన్ని చేరుకోలేక రాలిపోయిన మన సహోదరుల పరిస్థితి ఏమిటి??? **<u>వాళ్లు పరుగు పందెంలో ఓడిపోయారు,</u>** రాలిపోయారు. మనం మాత్రమే తల్లి అండాన్ని చేరుకొని ఈ శరీరాలను ధరించుకొని వచ్చాము. ఒక వేళ మన సహోదరులలో మరొకరు మనకంటే ముందుగా వెళ్లి, మన తల్లి అండాన్ని చేరుకొని శరీరాన్ని ధరించుకొని ఉంటే................మనము రాలిపోయి ఉండేవారము

......మన ఉనికి ఉండేది కాదు

***<u>మరొక ప్రశ్న.</u>*** కోట్ల క్రోమోజోములలో ఒక క్రోమోజోము అయిన మనము మాత్రమే (శరీరాన్ని ధరించుకొనక ముందు).పోటీలో ఎందుకు గెలిచాము? మనమే ఎందుకు శరీరాన్ని ధరించుకున్నాము.? ఈ ప్రశ్నకు వైద్య శాస్త్రములో సమాధానము లభించదు. ఈలోకంలో ఏ జ్ఞాన గ్రంథములో ఈ మిష్టరీకి సమాధానము లభించదు.మహా జ్ఞాన గ్రంధమైన బైబిల్ లో మాత్రమే ఈ ప్రశ్నకు సమాధానము ఉన్న దంటే ఆశ్చర్యపోక తప్పదు. బైబిల్ ఈ సమాధానము ఇస్తుంది. ఆ సమాధానము ఏమిటంటే శరీరాలను ధరించుకున్న ప్రతి ఒక్కరూ దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడినవారు, దేవుని ఏర్పాటులో ఉన్నవారు, దేవునితో నిబంధన చేసుకొని శరీరాలను ధరించుకోవడానికి భూమి మీదకు వచ్చిన వారు.

**హెబ్రీ 10:4-7, ఆయన (యేసు) ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఈ లాగు చెప్పుచున్నాడు. నాకొక శరీరమును అమర్చితివి.**

**7వ. గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను**

**ఎఫెసి. 1:6 .............తన చిత్త ప్రకారమైన దయాసంకల్పర ఆయన ...................క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను. ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

శరీరాన్ని ధరించుకోవడానికి తల్లి ఆండాన్ని చేరుకోవడం ఒక పోటీ అయితే **ఆ**పోటీలో మనము విజయం సాధించాము. ఫలితమే ఈ జీవితము.

ఇప్పుడు రెండవ పోటీ మానవుని ఎదుట ఉన్నది. ఈ పోటీ తల్లి దగ్గరనుండి పరలోకపు తండ్రి దగ్గరకు పరిగెత్తాలి. ఈ పోటీ చాలా క్లిష్టమైనది, కష్టమైనది. ఖచ్చితంగా గెలవాలి. లేకపోతే నరకం ఎదురు చూస్తుంది. ఓడిపోయిన వారిని మ్రింగి వేయాలని పాతాళము ఎదురుచూస్తుంది. దేవునితో నిబంధన (రోమా 8:30)చేసుకొని ఈ లోకంలోనికి అడుగు పెట్టిన వారు దేవునితో చేసుకున్న నిబంధన మరచిపోయి, దేవుని తృణీకరించినపుడు, దేవుని అవమానించినపుడు...

దేవుని న్యాయవిధులను మీరి తన ఇష్టాను సారంగా బ్రతుకుతూ దేవుడిని అవమాన పరిచేవారిని దేవుడు రీ ప్లేస్‌మెంటు చేస్తుంటాడు. గవర్నమెంటు ఉద్యోగులు అవినీతికి పాల్పడి,గవర్నమెంటుకి నష్టము కలిగిస్తున్నప్పుడు వారిని ఉద్యోగములోనుండి తొలగించి వేరొకరిని ఆ ఉద్యోగములో నియమించడం ఎలా జరుగుతుందో అలాగే దేవుడు కూడా భూమిమీద నరులను గతి తప్పి ప్రవర్తిస్తున్నపుడు మొదట గద్దిస్తాడు, ఆ తర్వాత అవకాశం ఇస్తాడు. అప్పటికీ మనిషి మారక పోతే వారిని మనిషి అనే ఉద్యోగంనుండి తొలగించి వారి స్థానంలో వేరొక మనిషిని నియమిస్తాడు.

**యోబు. 34:24. విచారణ లేకుండానే బలవంతులను ఆయన నిర్మూలము చేయుచున్నాడు.వారి స్థానములను ఇతరులకు నియమించు చున్నాడు.**

**యోబు. 8:19. అతడున్న దూళినుండి ఇతరులు పుట్టెదరు.**

**1.సమూయేలు.2:6.జనులను సజీవులుగాను, మృతులుగానూ చేయువాడు యెహోవాయే.**

**ద్వితీయోప.32:39. మృతినొందించు వాడను, బ్రతికించు వాడను నేనే.(ప్రసంగి 1:4,,యోబు 33:14-25 తో పోల్చండి.)**

## రెండవ పోటీ

దీనిలో గెలవాలంటే శరీరాన్ని ధరించుకొనే వరకు ఆత్మకు తెలియదు ఈ శరీరము తనకు శత్రువుగా మారి దేవుని దగ్గర నుండి వచ్చిన తనను దేవునికి కాకుండా చేస్తుందని. శరీరాన్ని ధరించుకోవడానికి ఉత్సాహంతో వచ్చిన ఆత్మ శరీరం యొక్క మాయలో పడిపోయి కన్న తండ్రిని మర్చిపోయింది. తన అడ్రసును మరచిపోయింది. (ఫిలిప్పి 3:20) కారణము శరీరం యొక్క బలము.

కొలస్సీ **3:5.** **భూమి మీద ఉన్నవి............ మీ అవయవములను అనగా జారత్వము, అపవిత్రత, కామాతురత, దురాశ, విగ్రహారాధన , ధనాపేక్షలను చంపివేయుడి.**

**యాకోబు 4:5. మీలో యుద్ధములు , పోరాటములు దేని వలన కలుగుచున్నవి.? మీ అవయవములలో పోరాడే భోగేచ్ఛలనుండియే కదా.**

రోమా **7:14.** నేను పాపమునకు అమ్మబడి శరీర సంభందినైయున్నాను.

**18** వ. నాయందు అనగా నా శరీరమందు మంచిది ఏదియూ నివశింపదని నేను ఎదుగుదును.

<u>పౌలుకి కలిగిన భయము.</u>

గలతీ **2:2.** నా పరుగు వ్యర్థమై పోవునేమోనని, నేను అన్యజనులలో ప్రకటించుచున్న సువార్త వారికిని (పరుగు పందానికి) ఎన్ని కయిన వారికి విశద పరిచితిని.

<u>పౌలు హెచ్చరిక</u>

గలతీ **5:7.** మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి. సత్యమునకు విధేయులు కాకుండా ఎవరు అడ్డగించెను.

<u>పౌలు పోరాటము</u>

**రోమా 7:22. అంతరంగ పురుషుని బట్టి నేను దేవుని ధర్మ శాస్త్రమందు ఆనందించుచున్నాను, కానీ వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది . అది నా మనసునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచూ నా అవయవములలోనున్న పాపపు నియమానికి నన్ను చెరపట్టి లోబరచుకొను చున్నది. అయ్యో...నేనెంత ధౌర్భాగ్యుడను.**

<u>ముగింపు</u>

**ఫిలిప్పీ 3:13**క్రీస్తు యేసు నందు పరసంభందమైన పిలుపునకు కలుగు బహు మానము పొంద వలెనని గురియొద్దకే పరుగెత్తుచున్నాను.

**2.**తిమోతి. **4:7.** మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కద ముట్టించితిని.

**8వ. ఇక మీదట నాకొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది.**

ప్రతి మానవుడు తన జన్మ రహస్యము , బ్రతుకు రహస్యము, మరణ రహస్యము ను తెలుసుకొని బ్రతక వలెనని జన్మనిచ్చిన తండ్రియైన దేవుని ఆశ.

**ప్రసంగి. 12:13. ఇతందయూ వినిన తర్వాత తేలిన ఫలితార్థము ఇదే. దేవుని యందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలను అనుసరించి నడుచుచుండవలెను. మానవ కోటికి ఇదియే విధి. .......**

# దేవుడు ఏథేను వనములో

## మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును ఎందుకు వేశాడు?

Why GOD has planted forbiden Tree in Garden of Eden

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

దేవుడు ఆదికాండములో మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును వేసి ఆ చెట్టు ఫలములను తినకూడదని ఆదాము , హవ్వలకు ఆజ్ఞాపించాడు.ఆదాము హవ్వలు ఆ చెట్టు ఫలములను తిన్నారు. లోకము లోనికి శాపము వచ్చినది. చాలా మంది ఈ వాక్యమును అపార్థం చేసుకుంటారు.ఆదాము హవ్వలు ఆ చెట్టు ఫలమును తింటారని దేవునికి తెలియదా? తెలిసి ఎందుకు ఆ వృక్షమునువెయ్యాలి? ఎందుకు శపించాలి? అని అంటారు.దేవుడు సర్వంతర్యామి కదా? సర్వ జ్ఞాని కదా? పండు తింటారని ముందుగా తెలియదా?? అని అంటుంటారు.దీనికి కారణములు ఈ వాక్యములు చూపిస్తారు.

**యిర్మియా. 17:10. యెహోవా అను నేను హృదయములను పరిశోధించు వాడను,అంతరింద్రియములను పరీక్షించు వాడను.**

**యిర్మియా. 11:20 హృదయాంతరింద్రియములను శోధించు వాడు యెహోవాయే.**

**1దిన వృత్తాంతములు. 28:9............ యెహోవా అందరి హృదయములను పరిశోధించు వాడును,ఆలోచనలన్నింటిని,, సంకల్పములన్నింటిని ఎరిగినవాడైయున్నాడు.**

### ప్రశ్న

ఆదాము హవ్వలు హృదయములను దేవుడు తెలుసుకోలేక పోయాడా??? ఆదాము హవ్వలు తమ ఆలోచనలు దేవునికి తెలియకుండా జాగ్రత్త పడ్డారా???ఈ ప్రశ్నకు సమాదానము తెలియక దేవుని సంకల్పాన్ని అపార్థం చేసుకుంటున్నారు. దేవుని వాక్యము అబద్ధమును ప్రచురించదు. ఎందుకంటే అది మానవుడగు కల్పించి వ్రాసిన ఇతిహాసం కాదు. సృష్టికర్తయైన దేవుడు మానవాళికి ఇచ్చిన బహుమతి.పరిశుద్దాత్మదేవుని ప్రేరణ వాక్యాన్ని వ్రాయించడం జరిగినది.

**1పేతురు.1:20,21. ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనము పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనం ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగ లేదుగానీ, మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారై దేవుని సహాయం చేత పలికిరి.**

**2 సమూయేలు. 23:2. యెహోవా ఆత్మ నా ద్వారా పలుకుచున్నాడు , ఆయన వాక్కు నా నోట ఉన్నది.**

## దేవుడు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును ఎందుకు వేసినట్లు.???

దేవుడు అన్నిరకముల చెట్లు ఏథేను వనంలో సృష్టించాడు. అన్ని రకాల పండ్లు తినడానికి అనుమతి ఇచ్చిన దేవుడు ఈ ఒక్క వృక్షం విషయంలో నిషిద్ధ ఆజ్ఞ ఎందుకు ఇచ్చాడు అని ఆలోచించాలి. అంతే గానీ ఈ ఒక్క వాక్యమునే చూని వెంటనే దేవుడిని అపార్థం చేసుకోకూడదు. బైబిల్‌లో అన్ని ప్రశ్నలకు సమాధానము ఉన్నది. బైబిల్ ప్రశ్నలకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి. అంతే గానీ మానవుడు తన స్వంత జ్ఞానముతో త్వరపడి దేవుని జ్ఞానాన్ని పెడత్రోవ పట్టించకూడదు

## మనకు తెలియని పోరాటము.

ఈ మర్మం తెలియాలంటే చరిత్రను ఒక సారి జ్ఞాపకం చేసుకోవాలి. అపవాది యొక్క చరిత్రను తెలుసుకోవాలి. అపవాది దేవుని మీద తిరుగుబాటు ఎందుకు చేశాడంటే వెంటనేమనం చెప్పేసమాధానం దేవుని సింహాసనం కోసం అని. అది కరెక్టు కాదు అని బైబిల్ బోధిస్తుంది.

1వ కారణము.

**హెబ్రీ. 1:14.** **వీరందరూ(దేవదూతలు)రక్షణయను స్వాస్థ్యమును పొందబోవు వారికి (మానవులకు) పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు.**

2వకారణము.

**హెబ్రీ 2:5.** **మనము మాట్లాడుచున్న రాబోవు లోకము (దేవుని రాజ్యము)ను దేవుడు దూతలకు లోబరచలేదు.**

**8వచనం.** **ఆయన సమస్తమును వానికి (నరునికి)లోబరచినపుడు వానికి లోపరచకుండా దేనిని విడిచి పెట్టలేదు.**

అందువలన అపవాది మనసులో తిరుగుబాటు స్వభావమును పెంచుకున్నాడు. దేవుని రాజ్యము మీద ఆదిపత్యమును కోరుకున్న అపవాది నిరుత్సాహానికి గురి అయ్యాడు. దేవ దూతలను సమకూర్చుకుని దేవుని మీద తిరుగుబాటు చెయ్యడానికి సిద్ధ బడ్డాడు.

## అపవాది యొక్కస్థితి

**యెహెజ్కేలు. 28::13.దేవుని తోటయగు ఏధేనులో నీవుంటివి.**

**14వచనం.** **అభిషేకము పొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి.దేవునికి ప్రతిష్ఠింప బడిన పర్వతము పై నీవుంటివి.**

**16వ.** **అయితే నీకు కలిగిన విస్తారమైన వర్తకము చేత లోలోపల నీవు అన్యాయమును పెంచుకుంటివి,పాపము చేయుచు వచ్చితివి...గనుక**

**17వ.** **కావున నేను నిన్ను నేలను పడవేసెదను.**

**ప్రకటన. 12:7.** **అంతట పరలోకమందు యుద్ధము జరిగెను.. మిఖాయేలును, అతని దూతలును ఆ ఘట సర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా, ఆఘట సర్పమును, దాని దూతలును యుద్ధము చేసిరిగానీ గెలువలేకపోయిరి.గనుక పరలోకములో వారికి స్థలము లేకపోయెను.. ఆది ఘట సర్పమైన ఆ మహా ఘట సర్పము పడద్రోయబడెను.అది భూమి మీద పడద్రోయ బడెను.**

## అపవాది పరలోకములోనికి వెళ్లగలడు.

**యోబు. 1:6** **దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి వచ్చెను. ఆ దినమున అపవాది యగు వాడు వారితో కలసి వచ్చెను. యెహోవాఎక్కడ నుండి వచ్చితివని వానినడుగగా అపవాది–భూమిమీదఅటూ ఇటూ తిరుగులాడుచూ, అందులో సంచరించుచు వచ్చితిననెను**

**జకర్యా 3:1.** **మరియు యెహోవా దూత ఎదుట ప్రధాన యాజకుడైన యెహోషువ నిలువబడి యుండుటయు, సాతాను ఫిర్యాధియై అతని కుడి పార్శ్వమున నిలువబడుటయు, నాకు కనపరిచెను**

**యూదా. 9వచనం. అయితే ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదితో వాదించుచు మోషే యొక్కశరీరమును గురించి తర్కించినపుడు.........**

పై వచనాలు గమనించినట్లుయితే అపవాది పరలోకానికి వెళతాడు. దేవుని ఆలోచన సభలో జరుగు నిర్ధయాలను గురించి వింటాడు, దేవునితో వాదిస్తాడు. మానవులను శోదించడానికి అనుమతి తీసుకుంటాడు. దేవునితో సవాలు చేస్తాడు. పందెం కాస్తాడు. యోబు1:8 నుండి 112 వరకు చదివితే ఈ విషయం అర్థము అవుతుంది. యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినము ఎలా ఉంటుంది?

## దేవుని ఆలోచన సభ

**యోబు15: 8.. నీవు దేవుని ఆలోచన సభలో చేరియున్న వాడవా?**

**దేవుడు భూమిమీద ఏమి చేయాలని అనుకుంటాడో ఈ ఆలోచన సభలో నిర్ణయాలు తీసుకుంటాడు. ఇది ఒక కమిటి మీటింగ్ లాంటిదని చెప్పుకోవచ్చు. ఈ ఆలోచన సభలో నిర్ణయించినదే భూమి మీద జరుగుతుంది.**

**యోబు. 1:6. దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను.**

**(యోబు 2:1.,38:7)**

**1రాజులు. 22:19. యెహోవా సింహాసనాసీనుడైయుండగా పరలోక సైన్యమంతయూ ఆయన కుడి**

పార్శ్వమునను,ఎడమ పార్శ్వమునను నిలిచి యుండుట చూచితిని . ఒకడు

ఈ విధముగాను, మరియొకడు ఆవిధముగా యోచన చెప్పుచుండిరి.

**దానియేలు. 7:9. ఇంకా సింహాసనములను వేయుట చూచితిని. మహా వృద్ధుడు ఒకడు కూర్చుండెను.**

**ఆయన వస్త్రము హిమము వలే దవళముగాను, ఆయన తల వెంట్రుకలు శుద్ధమైన గొఱ్ఱెబొచ్చు వలె తెల్లగాను ఉండెను.....వేవేల కొలది ఆయనకు పరిచారకులు ఉండిరి.కోట్లకొలది మనుషులు ఆయన ఎదుట నిలిచిరి.**

**కీర్తన.89:7 పరిశుద్ధుల సభలో ఆయన మిక్కిలి భీకరుడు.**

## దేవుని ఆలోచనలు

ఈ ఆలోచన సభలో తీర్మానములు చేయబడిన తర్వాత దేవదూతలు వాటిని నెరవేర్చుటకు భూమి మీదకు పంపబడతారు.

**లూకా 1:19. నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాటలాడుటకును, (దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడిన) ఈశుభ వర్తమానము తెలుపుటకును పంపబడితిని.**

ఈ ఆలోచన సభలో ఎవరైతే భూమిమీదకు పంపబడాలని తీర్మానం చేయబడతారో వారే ఈ భూమి మీదకు వచ్చి శరీరాన్ని ధరించుకొని జీవిస్తారు.

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**

**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

**హెబ్రీ .10:4. ఆయన ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఇలాగు చెప్పుచున్నాడు నాకొక శరీరమును అమర్చితిని. గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను.**

ఈ ఆలోచన సభలో తీర్మానములు చేయబడిన తర్వాత దేవదూతలు వాటిని నెరవేర్చుటకు భూమి మీదకు పంపబడతారు.

**లూకా 1:19. నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును, నీతో మాటలాడుటకును, (దేవుని ఆలోచన సభలో తీర్మానం చేయబడిన) ఈ శుభ వర్తమానము తెలుపుటకును పంపబడితిని.**

ఈ ఆలోచన సభలో ఎవరైతే భూమిమీదకు పంపబడాలని తీర్మానం చేయబడతారో వారే ఈ భూమి మీదకు వచ్చి శరీరాన్ని ధరించుకొని జీవిస్తారు.

**రోమా 8:30. ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను.**

**ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను.**

**హెబ్రీ .10:4. ఆయన ఈ లోకంలోనికి ప్రవేశించునపుడు ఇలాగు చెప్పుచున్నాడు నాకొక శరీరమును అమర్చితిని. గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడియున్న ప్రకారము నేను వచ్చి యున్నాను.**

## భూమిమీద ఏమి జరుగుతుంది?

ఈ ఆలోచన సభలో దేవుడు నిర్ణయించిన ప్రకారము నిర్ణయించబడిన ఆత్మ శరీరమును ధరించుకోవడానికి దేవుని

అనుమతి తీసుకొని తల్లి గర్భములో ఏర్పడిన పిండములోనికి ప్రవేశిస్తుంది. పిండములోనికి ప్రవేశించిన ఆత్మ శిశువుగా , (శరీరాన్ని దాల్చుకొని) ఎదిగి దేవుడిచ్చిన, నిర్ణయించిన ఆయుష్కాలము భూమిమీద జీవించి, శరీరాన్ని వదిలి తిరిగి దేవుని యొద్దకు వెళుతుంది. ఇదే ఆత్మ మర్మము. ఇది ఈ లోక జ్ఞానానికి అందని అపురూపమైన దేవుని రహస్యము.

## దేవునితో అపవాది వాగ్వివాదము

దేవుడు: – నా సేవకుడైన యోబు యదార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగిచెడుతనమును విసర్జించిన వాడు. ఆ మనుష్యుని వంటి వాడు ఎవడును లేడు. అతని సంగతి నీవుఎప్పుడైనా ఆలోచించితివా? **(యోబు 1:8,9.)**

అపవాది: – యోబు ఊరకయే దేవునియందు భయభక్తులు గలవాడు ఆయనా? నీవు అతనికిని, అతని ఇంటివారికినిఅతనికి తలిగిన సమస్తమునకును, చుట్టూ కంచె వేసితివి గదా. నీవు అతని చేతి పనిని దీవించుట చేత అతని ఆస్థి దేశమందు బహుగా విస్తరించి యున్నది..అయినను నీవు ఇప్పుడు నీ చెయ్యి చాపి అతనికి కలిగిన సమస్థమును మొత్తిన ఎడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచి పోవును **(యోబు. 1:11,)**

దేవుడు: – ఇదిగో అతనికి కలిగిన సమస్తమును నీవశములో ఉన్నది. అతనికి మాత్రము ఏ హాని చేయకూడదు.
అప్పుడు అపవాది యోబును శోధించుటకు బయలుదేరాడు.

పై సంభాషణలను బట్టి అపవాది దేవునితో ప్రతివిషయం శోధిస్తాడు. అని అర్థం చేసుకోవాలి.

అనాధికాలంలో జరిగిన ఆలోచన సభలో దేవుడు కొన్ని తీర్మానాలు చేశాడు.

## మానవుని విషయంలో దేవుని తీర్మానాలు

ఎఫెసి**1:6. ఎట్లనగా తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకు అనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయా సంకల్పం చొప్పున యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగాతన కోసరము నిర్ణయించుకొని మనము తన ఎదుట ...............జ.గత్తు పునాది వేయబడక మునుపే(దేవుని ఆలోచనసభలో తీర్మానము చేసుకొని) ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

దేవుడు భూమ్యాకాశములు సృష్టించాలి...... మరియు ఆ భూమి మీద తన పిల్లలను సృజించాలి. ఇదీ దేవుని ఆలోచన. దేవుని ఏర్పాటు. ఈ ఆలోచనలు దేవుని ఆలోచన సభలో తీర్మానముకై దేవుడు ఉంచినపుడు పరలోకం వెళ్లిన అపవాది ఈ తీర్మానాలను గురించి విన్నాడు. యోబు విషయంలో జరిగినట్టుగానే , మోషే శరీరం విషయంలో జరిగి నట్లుగానే , అలాగే ప్రధాన యాజకుడయిన యెహోషువ విషయంలో వాదించినట్లుగానే సృష్టించబోయే భూమి గురించి, సృజించబడబోయే నరులను గురించి అపవాది దేవునితో వాదనలు చేశాడు. సృష్టించబోయే నరులు దేవునిమాట వినరని, తన మాటే వింటారని అపవాది దేవునితో వాదించాడు.

నరులు తన పోలిక చొప్పున సృజించ బడిన వారని, వారితో ఉన్నది తన ఆత్మ అని,వారిలో ఉన్నది తన ఊపిరి అనీ, వారు తన బిడ్డలు కాబట్టి తన మాటే వింటారని దేవుడు వాదించాడు. దేవునికి, అపవాదికి మధ్య తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. పందెం వేసే వరకు ఈ వాదనలు జరిగాయి. ప్రధమ మానవుడు ఎవరిమాట వింటాడు అనేది పందెం. పందెం ప్రకారము మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును వెయ్యాలి. ఆ చెట్టు ఫలమును తిన వద్దని దేవుడు చెప్పాలి. ఆ చెట్టు ఫలమును తినమని అపవాది చెప్పాలి. ఆ నరుటు చెట్టు ఫలమును తినకపోతే దేవునిదే విజయం. ఒకవేళ దేవుని మాటను తృణీకరించి తింటే అపవాది విజయం సాధించినట్టు లెక్క. ఈ పందెం వేయబడినది. ఈ పందెం ప్రకారం ఏధేను వనంలో మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టును దేవుడు మొలిపించాడు.

## గేమ్ మొదలైంది

**ఆది.2:16,17, దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్షఫలమును నీవు నిరభ్యంతరముగా తినవచ్చును.అయితే మంచి చెడ్డల వృక్షఫలమును తినకూడదు.**

పోటీ ప్రకారము దేవుడు ఈ మాటను ఆదాము, హవ్వలకు ఖచ్చితంగా చెప్పేశాడు. ఇదీ దేవుని నీతి. ఆ తర్వాతఅపవాడి వంతు వచ్చింది. ఆదాము, హవ్వల దగ్గరకు వచ్చి తన అనుమానాన్ని తీర్చుకుంటున్నాడు. ఆ అనుమానం దేవుని మీద . ఒకవేళ దేవుడు పందెంలో గెలవడానికి మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలమును తినమని చెప్పాడో లేదో అనేదే అపవాది అనుమానం . ముందు ఈ అనుమానాన్ని తీర్చుకోవాలి అనుకొని ఏ చెట్టు ఫలమును తినవద్దని దేవుడు చెప్పాడో తెలుసుకోవాలి అనుకున్నాడు.

## అపవాది యాక్షన్ ప్రారంభం.

**అపవాది:- (ఆ స్త్రీతో ) ఇది నిజమా? ఈతోట చెట్లలో దేని ఫలమునైనను తినకూడదని దేవుడు చెప్పెనా?**

ఇక్కడ అపవాది హవ్వను ఏమార్చి రాంగ్ డైరెక్షన్‌లో గెలవడానికి పోటీకి వచ్చాడు.

**హవ్వ:- ఈ తోట చెట్ల ఫలములన్నింటిని మేము తినవచ్చును.అయితే తోట మధ్యనున్నచెట్టు ఫలమును మేముతినకూడదు.వాటిని ముట్టకూడదు. అని చెప్పాడు...... (ఆది. 3:2)**

దురదృష్టము ఏమిటంటే ఆదాము హవ్వలు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తిన్నారు. దేవుడు ఓడిపోయాడని జీవ వృక్ష ఫలమును కూడా దేవుడు మొలిపించడం లో దేవునికి ఉన్న ఉద్దేశ్యము ఏమిటంటే ఒకవేళ వారు తప్పు చేస్తే తిరిగి బ్రతికించుకోవడానికి.

**ఆది.3:22. అప్పుడు దేవుడైన యెహోవా ఇదిగో మంచి చెడ్డలనెరుగునట్లు ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను. కాబట్టి అతనొకవేళ తన చెయ్యి చాచి జీవ వృక్ష ఫలమును కూడా తీసుకొని తిని నిరంతరము జీవించునేమో అనుకొనెను.**

## ముగింపు

మంచి చెడ్డ తెలివినిచ్చు వృక్షమును దేవుడు పోటీలో బాగముగా మొలిపించాడే గానీ ఆయనకు ఏమీ తెలియక కాదు.

బైబిల్ కి బైబిల్ లో మాత్రమే సమాధానం వెదకాలి.అంతే గానీ ఇష్టం వచ్చినట్టు పిచ్చి కథలు వ్రాయకూడదు.

# బైబిల్ వాతావరణ శాస్త్రము

**తుఫాను, భూకంప , సునామీ రహస్యాలు.**

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

భూమిమీద పరిస్థితులను గమనిస్తూ ఉంటే ఆధునికంగా మా నవుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాడు, సక్సెస్ అవుతున్నాడు. అంతరిక్షంలో నిగూఢమైన , నిక్షిప్తంచేయబడిన రహస్యాలను అతి సునాయాసంగా అభివృద్ధి చెందిన టెక్నాలజీ సహాయంతో తెలుసుకుంటున్నాడు. కంటికి కనిపించని అతిసూక్ష్మ పదార్థాలను విశ్లేషిస్తున్నాడు. ప్రపంచానికి ఇంత వరకు తెలియని అద్భుత విషయాలను తెలుసుకొంటున్నాడు. కానీ భూమి మీద చాపక్రింద నీరులా విస్తరిస్తున్న అనేక ప్రమాదాలను తెలుసుకోలేక పోతున్నాడు. భూమిని రారాజులా ఏక ఛత్రాదిపత్యంతో పాలిస్తున్న మానవుడు తన ఉనికినిగురించి గానీ,భూమి మీద జరుగుతున్న అర్థం కాని విషయాల వెనుక ఉన్న దేవుని ఆలోచనల గురించి గానీ ఆలోచించడంలేదు. దేవునికి విరోధమైన తన ప్రవర్తన ద్వారా సమస్యలను సృష్టించుకుంటున్నాడు మానవుడు. ఫలితంగా ఏర్పడుతున్న సంక్షోభాన్ని తట్టుకోలేక పోతున్నాడు. గ్లోబల్ వార్మింగ్ ఈ రోజు ప్రపంచాన్ని వణికిస్తున్న సమస్య. ఓజోన్ పొర చిరిగిపోయింది కారణం కాలుష్యం ఇది మానవుని స్వయంకృతాపరాధం. హిమ పర్వతాలు నీరుగా మారి ప్రళయం రాబోతుంది. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాలు, మరొక వైపు కరువు కాటకాలు,అంటు వ్యాదులు, మత వైషమ్యాలు, మారణ హోమాలు, ఇవన్నీ నివాసయోగ్యముగా దేవుడిచ్చిన భూమిని మరుభూమిగా మార్చడానికి కొద్దికాలమే చాలు అనిపిస్తుంది. అయినా మానవుని ఆలోచనలలో మార్పు రావడంలేదు. సేవ చేయాల్సిన ప్రకృతి ఎందుకు ఎదురు తిరుగుతుందో మానవునికి అర్థం కావడంలేదు. సమస్య తీవ్రతను పరిశోధిస్తున్న మానవుడు సమస్యలు ఎందుకొస్తున్నాయి అని ఆలోచించడంలేదు. ప్రతి సమస్యకు పరిష్కారం

ఉంటుంది. మానవులను దేవుడు నాశనం చేయడానికి సృష్టించలేదు. ఇప్పుడు జరుగుతున్న మానవుని వినాశనం దేవుడు నియమించినది కాదు. మానవుడు తనకు తాను చేసుకున్న అపరాధం. దేవుడు నరుడ్ని ఉంచాలనుకున్న స్థానం ఉన్నతమైనది. కానీ దేవుని కుమారుడైన నరుడు పతనావస్థలో బ్రతకడానికి అలవాటు పడుతున్నాడు. ఈ పరిస్థితులకు కారణం ఏమిటని బైబిల్‌ని అడిగితే దేవుని ఉగ్రత అని తెలియజేస్తుంది. అంతే కాదు ఈ లోకంలోని జ్ఞానవంతులకు అర్థం కాని అనేక సమస్యలకు బైబిల్ పరిష్కారం చూపిస్తుంది. బైబిల్ ని మత గ్రంథముగా కొట్టి పారేసినంత కాలము ఏ సమస్యకు పరిష్కారం దొరకదు. భూమిమీద ఈ పరిస్థితులకు , మానవుడు మనశ్శాంతి లేకుండా బ్రతక డానికి కారణం మానవునిలో ఉన్న అవిధేయతే.

**ప్రసంగి. 7:29. దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గానీ, వారు వివిధ తంత్రములను కల్పించుకొనియున్నారు.**

**ఆది. 6:5. నరుల చెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలం చెడ్డదనియుయెహోవా చూచి తాను భూమిమీద నరులను సృష్టించినందుకు సంతాపము నొంది తన హృదయంలో నొచ్చుకొనెను.**

దేవునికి కోపం వచ్చినపుడు దేవుని కోపానికి ఫలితం మానవుడు తన ఆయుష్షు మీద అనుభవించాడు. దాదాపు వెయ్యి సంవత్సరాలు బ్రతక వలసిన మానవుడు 120 సంవత్సరాలకు ఆయుష్షు తగ్గించ బడ్డాడు. (ఆది . 5 అధ్యాయం మరియు. ఆది. 6:3, గమనించండి.)

దేవునికి కోపం వస్తే పాత నిబంధనలో జల ప్రళయం, సొదోమా నాశనం, క్షామం, తెగుళ్లు, దీర్ఘ కాల కుదరని వ్యాదులు వ్యాపించాయి. ఇప్పుడు కూడా మానవుడు ఇదే తీర్పుని పొందుతున్నాడు.

**కీర్తన. 38: 3. నీ కోపాగ్నివలన ఆరోగ్యం నా శరీరమును విడిచిపోయెను.**

**కీర్తన. 90:7. (మోషే) నీ కోపమును బట్టి మేము క్షీణించుచున్నాము.**

**ద్వితీయో. 11:17 యెహోవా మీ మీద కోపపడి ఆకాశమును మూసివేయును, అప్పుడు వాన కురియదు, భూమి పండదు, యెహోవా మీకిచ్చుచున్న దేశంలో నివసించకుండా శీఘ్రముగా మీరు నశింతురు.**

**కీర్తన 135:7,భూదిగంతముల నుండి ఆవిరి లేవ జేయువాడు ఆయనే, వాన కురియునట్లు మెరుపు పుట్టించువాడు ఆయనే , తన నిధులలోనుండిగాలిని ఆయన బయలు వెళ్ల జేయును,**

దేవుడు ఆకాశాన్ని తెరిస్తే జల ప్రళయం. ఆకాశాన్ని మూస్తే క్షామము.దేవుడు ఆకాశాన్ని మూయగలడు,తెరవగలడు అదిక్రమముగా పనిచేయునట్లు ఆదేశించ గలడు అది పూర్తిగా మానవుని ప్రవర్తన మీద ఆధారపడిఉంటుంది

## భూకంపములు తుఫానులు ,సునామీలు ఎందుకు వస్తున్నాయి?

ఈనాడు మానవుడు ప్రకృతి వైపరీత్యాల వలన చాలా నష్ట పోతున్నాడు. ఇంతకు ముందు కాలంలో భూకంపాలు, తుఫానులు,గురించి తెలుసు . ఈమధ్య కాలంలో ఎక్కువగా వినబడుతున్నది సునామీ గురించి. సుమత్రా దీవులలో సునామీ వచ్చి అనేక మంది చనిపోయే వరకు సునామీ ఇలా ఉంటుంది అని ఎవరికీ తెలియదు. ఇప్పుడు సునామీ అంటే ఏమిటో చిన్న పిల్లలకు కూడా తెలిసిపోయింది. అసలు తుఫానులు, భూకంపాలు ఎందుకు వస్తున్నాయి? అనేది ఒక సమాధానం లేని ప్రశ్నగా మిగిలిపోయింది. ఇవి ఎందుకు , ఎలా ఏర్పడుతున్నాయి? వీటిని ఎలా నిరోధించాలి అని ఈనాడు మానవుడు తల బద్దలు కొట్టుకుంటున్నాడు.దీని కోసం భూమి మీద వాతా వరణ శాఖ అనే దానిని ఏర్పాటు చేసి చాలా వరకు ఈ శాఖ ద్వారా నిష్ణాతులైన శాస్త్ర వేత్తల ద్వారా ప్రమాధాలను కనుక్కోవడంలో మానవుడు విజయం సాధించాడు అని చెప్పాలి. కానీ ఎందుకో వాటి రహస్యాలు రహస్యాలుగానే మిగిలిపోతున్నాయి. వర్షం ఎలా వస్తుంది? వర్షం తుఫానులా ఎలా మారుతుంది? సునామీ అంటే ఏమిటి? భూకంపాలు ఎలా ఎందుకు ఏర్పడతాయి? వాటిని ఎలా కనుక్కోవాలి? వాటిని ఎలా నిరోధించాలి? అనే వాటి మీద ఈనాడు మేథావులైన అనేక మంది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ, అమూల్యమైన సమయాన్ని వెచ్చిస్తూ అహోరాత్రులు పోరాటం చేస్తున్నారు వీటి అంతు తేల్చాలని . కానీ కుదరడంలేదు. వాటి జన్మ స్థానాన్ని కనుక్కోలేక ఓడిపోయారనే చెప్పాలి. ఇది ప్రకృతి ధర్మం అని స్టేట్‌మెంట్‌తో త్రోసిపారవేస్తున్నారు.అయితే ఎంత మంది మేథావులు, జ్ఞాన వంతులు తమ జ్ఞానంతో ఈ లోకంలో దేనినయినా కనుగొనవలెనని ప్రయత్నించినా దేవుని రహస్యాలను వారు కనుగొనలేరని, ఈ తుఫాను, భూకంపాలు, సునామీలు దేవుని చేతిలో యుద్ధాయుదములని బైబిల్ బోధిస్తుంది. గమనించండి..

**ప్రసంగి. 8:7. సంభవించబోవునది నరులకు తెలియదు. అది (తుఫాను,భూకంపం,సునామీ)ఎలాగు సంభవించునో వారికి తెలియజేయువారు ఎవరు?**

**8వ . గాలి విసరకుండా చేయుటకు గాలిమీద ఎవరికిని అధికారములేదు.**

**ప్రసంగి. 11:5. .........గాలి ఏ త్రోవలో వచ్చునో నీవెరుగవు. అలాగునే సమస్తమును జరిగించు దేవుని క్రియలను నీవెరుగవు.**

**యోహాను. 3:8. గాలి తనకిష్టమైన చోటును విసురును. నీవు దాని శబ్దము విందువే గానీ ఎక్కడనుండి వచ్చునో, ఎక్కడికి పోవునో నీకు తెలియదు.**

మానవుడు బ్రతక డానికి గాలి కావాలి గాలిలో ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ ఉన్నది. దీని వలన మానవాళి బ్రతుకుచున్నది.మానవులను బ్రతికిస్తున్న గాలి కొంచెం తీవ్రమైతే..........? గాలికి తోడు వర్షం తోడయితే...........? గాలి మరియు వాన తీవ్రమై తుఫానుగా మారితే భూమిమీద ప్రళయం ఏర్పడుతుంది. మనిషిని బ్రతికించడానికి దేవుడు ఏర్పరచిన గాలి, నీరు , వాతా వరణము అవసరమైతే దేవుని ఎదిరిస్తూ ఉన్న మానవాళికి బుద్ధి చెప్పడానికి ప్రళయ రూపము దాల్చి ప్రాణాలు తీయ గలవు. వైజ్ఞానిక శాస్త్రవేత్తలు ప్రకృతి వైపరీత్యాలను ఏర్పడకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు గానీ, దేవుని కోపాన్ని ఎలా ఆపాలి అని ఒక్క క్షణమయినా ఆలోచించడంలేదు. వీళ్లు ప్రకృతి ప్రకోపాన్ని ఎంత ఆపాలని చూచినా దేవునికి శత్రువులుగా మారిని మానవాళిని నాశనం చేయడానికి సిద్దమైన

ప్రకృతిని శాంతింపచేయలేక పోతున్నారు.

## దేవుని యుద్ధాయుధములు.

బుద్ర తిరిగి దేవుని మీద తిరుగు బాటు చేస్తున్న మానవుడికి బుద్ధి చెప్పి, జ్ఞానం నేర్పించడానికి దేవుని దగ్గర ఉన్న యుద్ధాయుదములు కొన్ని

ఉన్నాయి. అవి శత్రువు మీద ఉపయోగించాలి. కానీ మానవుడు తన క్రియల వలన దేవునికి శత్రువుగా మారాడు. (యాకోబు. 4:4) అందుకే దేవుడు తన ఉగ్రతను నరుని మీద ప్రయోగిస్తున్నాడు.

**యోబు.38:23. ఆపత్కాలము కొరకును,యుద్ధము కొరకును, యుద్ధదినము కొరకును,నేను దాచియుంచిన వడగండ్ల విధులను నీవు చూచితివా**

**యెషయ. 13:4..... సైన్యములకు అధిపతి యగు యెహోవా యుద్ధమునకై తన సేనను వ్యూహ క్రమముగా ఏర్పరచుచున్నాడు.**

**యెషయ. 13:13. . సైన్యములకు అధిపతి యగు యెహోవా ఉగ్రతకును, ఆయన కోపాగ్ని దినమునకును, ఆకాశము వణుకునట్లును, భూమి తన స్థానము తప్పునట్టును(భయంకరమైన భూకంపము వచ్చునట్లు) నేను చేసెదను.**

**హగ్గయి. 2:6. సైన్యములకు అధిపతి యగు యెహోవా సెలవిచ్చునది ఏమనగా ఇక కొంత కాలము ఇంకొక మారు**

**1.ఆకాశమును(తుఫాను),**

**2.భూమిని(భూకంపము),**

**3 సముద్రమును(సునామీ)**

**4. నేలను.(భూకంపంము) నేను కంపింప జేతును.**

దీని అర్థం ఏమిటి? ఆలోచించండి???దేవునికి శతృవుగా మారిన మానవుడి మీద దేవుడు యుద్ధం చేయడానికి ఏర్పాటు చేసిన సైన్యముగా కనిపించుట లేదా?దేవునికి లోబడని వారిమీద ప్రకృతి పగ తీర్చుకోవడానికి ఇష్ట పడుతుంది. అదే సమయంలో దేవుని ప్రేమించు వారిని పలుక రించడానికి ప్రయత్నం చేస్తుంది.

**(రోమా 8:19 ఏలయనగా దేవుని పిల్లల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల *ఆశతో తేరి చూసుచున్నది.)***

**కీర్తన 104:4. వాయువులను తనకు దూతలుగాను, అగ్నిజ్వాలలను తనకు పరిచారకులుగాను ఆయన చేసికొని యున్నాడు.**

**కీర్తన. 148: 8. అగ్ని వడగండ్లారా....... హిమము, ఆవిరి, ఆయన ఆజ్ఞను నెరవేర్చు తుఫాను......???**

తుఫాను అనునది దేవుని పక్షమున యుద్ధము చేయు యుద్ధ వీరుడు అని మనం అర్థం చేసుకోవాలి.

**ద్వితీయోప. 28:22. యెహోవా క్షయ రోగము చేతను, జ్వరము చేతను, మంట చేతను, మహా తాపముచేతను, ఖడ్గము చేతను, కంకి కాటుక చేతను, బూజు చేతను, నిన్ను కొట్టును. నీవు నశించు వరకు అవి నిన్ను తరుమును.**

**ద్వితీయో. 28:24.యెహోవా నీదేశపు వర్షమును, దూళిగాను, బుగ్గి గాను చేయును.నీవు నశించు వరకు అది ఆకాశమునుండి వచ్చును**

## తుఫాను రావడానికి కారణము ఏమిటి?

సాధారణముగా అల్ప పీడనం ముదిరి వాయుగుండముగా మారుతుంది. వాయు గుండం తుఫానుగా మారుతుంది. తుఫాను మామూలు వర్షం యొక్క ఉగ్ర రూపం అని బైబిల్ తెలియజేస్తుంది. తుఫాను యొక్క జన్మ స్థానం ఏమిటని బైబిల్ ని అడిగితే వాతా వరణ శాఖ చెప్పలేని చేదునిజాలను తెలియజేస్తుంది. కానీ ఈలోకం దీనిని నమ్మక పోవడం బాధాకరము.బైబిల్ ని మత గ్రంథముగానే కొట్టి పారేస్తున్నారుగానీ ఈ గ్రంథములో ఉన్న అద్భుతమైన సత్యాలను అంగీకరించడానికి మానవులకు మనసు లేకపోవడం విచారకరము. బైబిల్ చెప్పలేని విషయాలు ఈ లోకంలో ఏమీ

లేవు. బైబిల్ లేకపోతే జర్మనీలో పుట్టిన కారల్ మార్క్సుకు సామ్యవాద సిద్ధాంతం ఎక్కడనుండి వచ్చేది.??బైబిల్ లేక పోతే థామస్ అల్వా ఎడిసన్ కు లోకాన్ని వెలుగుతో నింపాలనే ఆలోచన ఎవరు ఇచ్చేవారు?..డామ్‌లు ఎలా కట్టేవారు, మల్టీ గేలక్సీ గ్రానైట్స్, భూమిలో దాగియున్న బంగారపు గనులు మానవుడికి ఎలా తెలిసేవి.???? బైబిల్ లేకపోతే శాస్త్రం ఎక్కడ ఉండేదో????దేవుడు లేని వాటిని ఉన్న వాటిగా పిలిచే వాడు బైబిల్ చెప్పక పోతే టెక్నాలజీ ఎక్కడదీ??? అందుకే మేధావులు కొంచెం ఆలోచించి బైబిల్ ఏమి బోధిస్తుందో కొంచెం మనసు పెడితే మానవుని మేదస్సుకు అర్థం కాని అనేకమైన అద్భుతమైన రహస్యాలు వెలుగులోనికి వస్తాయి.

## తుఫాను దేవుని చేతిలో ఆయుధము

**కీర్తన. 107:25. దేవుడు సెలవియ్యగా తుఫాను పుట్టెను. అది దాని తరంగములను పైకెత్తెను.**

**29వ. ఆయన తుఫానును ఆపి వేయగా దాని తరంగములు అణగిపోయెను.**

**మత్తయి. 8:26. అందుకు యేసు అల్ప విశ్వాసులారా ఎందుకు భయపడుతున్నారని వారితో చెప్పి లేచి, గాలిని, సముద్రమును, గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.**

**27వ. ఆమనుష్యులు ఆశ్చర్యపడి........ఈయన ఎట్టివాడో, ఈయనకు గాలియు,సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి.**

**యోనా 1:4. అయితే యెహోవా సముద్రము మీద పెద్ద గాలి పుట్టింపగా. సముద్రమందు గొప్ప తుఫాను రేగి ఓడ బద్దలైపోవు గతి వచ్చెను.**

<u>తుఫాను దేవుని ఆజ్ఞను ఎలా నెరవేరుస్తుంది?</u>

**యోబు. 37:6. నీవు భూమి మీద పడుమని**

**1. హిమము(మంచు వాన)తోను,**

**2.వర్షము (గాలివాన) తోను,**

**3.మహా వర్షము(తుఫాను)తోను,** ఆయన ఆజ్ఞ ఇచ్చుచున్నాడు.

**యోబు. 36:8. మేఘములు వాటిని (నీటిని) కుమ్మరించును. మనుష్యుల మీదకు అవి సమృద్ధిగా దిగును.**

**యోబు. 37: 9. మరుగు స్థానములోనుండి తుఫాను వచ్చును ఉత్తర దిక్కునుండి చలి వచ్చును.దేవుని ఊపిరి వలన మంచు పుట్టును. పై భాగమంతయు గట్టి పడును(వడగండ్లుగా మారును) మరియు ఆయన దట్ట మైన మేఘమును జలముతో నింపును. తన మెరుపుగల మేఘమును వ్యాపింప జేయును. అవి ఆయన వలన నడిపింప బడినవవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘములును, సంచారము చేయును. ఆయన వాటికి ఆజ్ఞాపించినది యావత్తును అవి నెరవేర్చును. శిక్షకొరకే గానీ,తన భూలోకము కొరకే గానీ, కృప చేయుటకే గాని ఆయన ఆజ్ఞాపించిన దానిని అవి నెరవేర్చును.**

## గాలి– తుఫాను ఉనికి

ఈనాడు శాస్త్ర వేత్తలు గాలి ఎలా పుడుతుంది? ఎక్కడ పుడుతుంది? ఎలా గాలిని, దాని ప్రభావమును ఆప గలము లని నిరంతరము ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ప్రకృతి ప్రళయంలో గాలి ప్రధాన పాత్రను వహిస్తుంది. గాలికి కూడా ఒక ఇష్టం ఉన్నట్టు బైబిల్ బోదిస్తుంది.

**యోహాను 3:8గాలి తనకిష్టమైన చోటను అది విసురును. నీవు దాని శబ్ధమును విందువే గాని అది ఎక్కడనుండి వచ్చునో , ఎక్కడికి పోవునో నీకు తెలియదు.**

గాలి ఎలా తిరుగుతుందో తెలుసుకోవడానికి మానవుడు చేస్తున్న ప్రయత్నం వ్యర్థమేనని బైబిల్ చెపుతుంది.

**ప్రసంగి 11:5. గాలి ఏ త్రోవను వచ్చునో నీవెరుగవు.**

## గాలి ఉనికి

**యిర్మీయా 10:13. తన ధనాగారములోనుండి దేవుడు గాలిని రావించును.**

**యోబు 37:9. మరుగు స్థానములోనుండి (గాలి ఉధృతమై, వాన భీకర రూపమును ధరించి )తుఫాను వచ్చును. ఉత్తర దిక్కునుండి చలిగాలి వచ్చును. దేవుని ఊపిరి వలన మంచు పుట్టును.**

**యోబు. 36:31. వీటి వలన ఆయన తీర్పు తీర్చును.**

ఎవరైనా ఒక వ్యక్తి తెలియని ఒక ఊరికి వెళ్లినపుడు తాను వెళ్లవలసిన ఇంటి అడ్రసును కనుక్కోవడానికి అటూ ఇటూ తిరుగుతూ అడ్రసు గురించి కనబడిన వారిని అడుగు తుంటాడు, కొన్ని సార్లు ఒక వీధి నుండి మరోక వీధికి, ఒక పేట నుండి మరోక పేటకు తిరిగి చివరకు అడ్రసు కనుక్కుంటాడు. అలాగే దేవుని యుద్ధాయుధములు అయిన గాలి, తుఫాను, వడగండ్లు, మేఘములు దేవుని ఆజ్ఞను అనుసరించి భూమి మీద నరులను శిక్షించుటకు అడ్రసు కనుక్కోవడానికి దేవుడు చెప్పిన అడ్రసు కనుక్కొని అడ్రసు దొరికిన తర్వాత ఆప్రదేశాన్ని గాలి, వాన, తుఫానుతో నాశనం చేయడానికి అవి వెతుకుతూ ఉంటాయని బైబిల్‌లో వ్రాయబడియున్నది.

**యోబు. 37:12. అవి ఆయన వలన నడిపించ బడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘమును సంచారము చేయును.**

వాతా వరణ శాఖ వారు చేయు ప్రకటన గమనించినట్లయితే రెడియోలలోను, టి.విలలోను ఈ తుఫానుల గురించి ఎనౌన్స్‌మెంట్స్ ఇలా చెయ్యడం మనం వింటు

ఉంటాం. **ఆ ప్రకటన ఇలా ఉంటుంది.**

బంగాళా ఖాతంలో 200 కి. మీ. లోపల ఉపరితల ద్రోణి ఏర్పడినది. అది 24 గంటలలో వాయు గుండంగా మారి 24 గంటలలో చెన్నై వద్ద తీరం దాటవచ్చు అని ఒకరోజు ప్రకటన చేస్తారు. రెండవ రోజు బంగాళా ఖాతంలో పడిన వాయుగుండం మరింత బలపడి తుఫానుగా మారి చెన్నై నుండి మచిలీ పట్నం వైపు ప్రయాణం చేస్తుంది. 48 గంటలలో నిజాం పట్నం వద్ద తీరం దాట వచ్చు అని చెపుతారు. మూడవ రోజు మచిలీ పట్నం వైపు ప్రయాణిస్తున్న తుఫాను తిరిగి చెన్నై వైపు గంటకు 120 కి. మీ. వేగంతో ప్రయాణిస్తుంది అని అది నాగ పట్నం వద్ద తీరం దాటవచ్చని ప్రకటిస్తారు. నాలుగవ రోజు చెన్నై నుండి విశాఖ పట్నం వైపు తుఫాను ప్రయాణిస్తుందని చెపుతారు. అసలు అల్ప పీడనం ఏమిటి?వాయు గుండం ఏమిటి? తుఫానుగా మారడం ఏమిటి ? దీనిని అంతు తేల్చాలని మేధావులయిన శాస్త్రవేత్తలు వాటి రహస్యాలను ఛేదించాలని ప్రయత్నిస్తున్నారు. వారి పరిశోధనకు ఈ విషయాలు అందడం లేదు. ఎందుకంటే తుఫాను దేవుని ఆజ్ఞను నెరవేరుస్తుంది. (కీర్తన 148:8) దేవుడు ఏ ప్రదేశాన్ని నాశనం చేయమని వాటికి ఆజ్ఞాపిస్తాడో ఆ ప్రదేశాల అడ్రసును కనుక్కోవడానికి అల్పపీడనం అటూ ఇటూ ప్రయణిస్తుంది.

**యోబు. 37:12. అవి ఆయన వలన నడిపించ బడినవై నరులకు నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘమును (దేవుడు ఆజ్ఞాపించిన ప్రదేశాన్ని కనుక్కొని నాశనం చేయడానికి) సంచారము చేయును.**

మానవుడు దేవుని మాట వినడు గాని మానవుని కోసం సృష్టించిన సమస్తము దేవుని మాటను ఖచ్చితంగా పాటిస్తాయి. దాదాపు 1500 కోట్ల సంవత్సరాల నుండి దేవుని ఆజ్ఞను భూమి అనుసరిస్తుంది. తన చుట్టు తాను 24గంటలకు తిరుగుతూ, సూర్యుని చుట్టూ 365 రోజులకు తిరగడం పూర్తి చేస్తుంది. సూర్యుడు పగలు వెలుగు నిస్తున్నాడు, చంద్రుడు రాత్రి వెలుగు నిస్తున్నాడు. (ఆది. 1:14-18)

మానవుడు దేవుని స్వరూపం అయినప్పటికీ దేవుని దిక్కరించడం విచార కరము. దేవుని ఆరాధించ వలసిన నరుడు దేవునికి శత్రువుగా మారితే దేవుడు కఠినముగా యాక్షన్ తీసుకుంటాడని మానవుడిని ప్రకృతికి అప్పగిస్తాడని పరిశు ద్ధ గ్రంథము తెలియ జేస్తుంది.

**సంఖ్యాకాండము. 16.1..........దాతాను అభిరాములును పేలేతు కుమారుడయిన ఓనును యోచించుకొని**

**ఇశ్రాయేలీయులలో పేరు**

**పొందిన సభికులును, సమాజ ప్రధానులును అయిన రెండువందల యాబది మందితో మోషేకి ఎదురుగా లేచి , మోషే అహరోనులకు విరోధముగా పోగుపడి, మీతో మాకిక పనిలేదు, ఈ సర్వ సమాజంలోని ప్రతి వాడును పరిశు ద్ధుడే  యెహోవా వారి మధ్యనున్నాడు యెహోవా సంఘము మీద మిమ్మును మీరేల హెచ్చించుకొనుచున్నారు అనగా.........................**

దేవుని అధికారమును ధిక్కరించిన కోరహు ను, దాతాను , అభిరాములను శిక్షించడానికి దేవుడు భూమికి ఆజ్ఞాపించాడు. దేవుని అధికారమును మానవుడు తృణీకరించి హృదయ గర్వముతో విఱ్ఱవీగుతూ ఉన్నవారిని శిక్షించడానికి దేవుడు ఆలస్యం చేయడు. దేవుని తీర్పును గమనించండి.

**సంఖ్యా 16: 32. భూమి తన నోరు తెరిచి రిని వారి కుటుంబములను కోరహు సంభందులందరిని వారి సమస్త సంపాద్యమును  మ్రింగివేసెను. వారును, వారి సంభందులందరును ప్రాణముతో పాతాళములో కూలిరి. భూమి వారిని మ్రింగి వేసెను, వారు సమాజములో ఉండకుండా నశించిరి.**

## <u>సునామీ అంటే ఏమిటి? ఎలా వస్తుంది?</u>

సముద్ర గర్భములో భారీ ఎత్తున అల్లకల్లోలం జరిగినపుడు వరుసగా వచ్చే అలలనే సునామీ అంటారు. ఈ అల్ల కల్లోలానికి సాధారణముగా భూకంపాలు కారణం అవుతుంటాయి. కానీ కొన్ని సంధర్బాలలో అగ్ని పర్వతాలు బ్రద్దలు కావడం, గ్రహ శకలాలు భూమిని ఢీకొనడం, ప్రేలుళ్ళు సంభవించడం, కొండ చరియలు పడిపోవడం వంటివికూడా సముద్రాన్ని అతలాకుతలం చేసి సునామీని సృష్టించే ప్రమాదము ఉన్నది.

1.భూకంపం తర్వాత భారీ జలరాశి పైకి ఎగదోసుకొని వస్తుంది. ఇదే సునామీఅలగా మారుతుంది.

2. సునామీ అలలు గంటకు 500 మైళ్ల వేగంతో ముందుకు దూసుకు వస్తుంటాయి.

3.సునామీ అలలు తీరం నుంచి దాదాపు 5 కి. మీ. వరకు చొచ్చుకుని పోతాయి. అంత మేరకు ఉన్న సమస్తం తుడిచిపెట్టుకు పోతుంది.

4. తీరం చేరేకొద్ది భూమి ఉపరితలం ఎత్తు పెరుగుతుంది కాబట్టి సునామీ అలల వేగం తగ్గు ముఖం పడుతుంది. ఈసమయంలో గంటకు 45 మైళ్ల వేగంతో అలలు ప్రయాణిస్తాయి. అయితే అలల ఎత్తుక్రమేణాపెరుగుతుంది.

సునామీ అలలు ప్రళయాన్ని సృష్టించడానికి ఇదే కారణం.అంత ఎత్తులో ఉండే అలల ధాటికి దారిలో ఉన్న భవంతులు, మనుష్యులు, సమస్తం జలసమాధి కావలసినదే.

ఫసిఫిక్ మహా సముద్రములో ఇండోనేషియా నుండి చిలీ వరకు వ్యాపించియున్న 40,000 కి.మీ.వకు వ్యాపించి యున్న ప్రాంతాన్ని రింగ్ ఆఫ్ ఫైర్ అంటారు. ఈ రింగ్‌ఫైర్ భూకంపాలకు, అగ్ని పర్వతాల ప్రేలుళ్లకు పుట్టినిల్లు వంటిది. ప్రతి రోజు ఈ ప్రాంతంలో సముద్రము తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతుంది. సముద్ర ఉపరి తలానికి పైనున్న అగ్ని పర్వతాలలో సగానికి పైగా రింగ్ ఆఫ్ ఫైర్ పరిధిలోనే ఉన్నాయి. టెక్టానిక్ ప్లేట్లు(భూమి పలకలు) ఒకదానితో మరోకటి ఢీకొన్నపుడు క్రిందికి క్రుంగి పోయే  ఫలకంలో కొంత భాగం కరిగి పోతుంది. ఈ ద్రవ పదార్థాన్ని మాగ్మా అంటారు. ఇది భూమి ఉపరి తలం పైకి ఎగచిమ్ముకొని వచ్చి అగ్ని పర్వతాలుగా మారతాయి. రింగ్ ఆఫ్ ఫైర్ పరిధిలోని అగ్ని పర్వతాలు ఈ విధముగా ఏర్పడినవే.2004 డిశంబర్ 26 సుమత్రా దీవులలో సునామీ వచ్చి వేల మంది చనిపోయేవరకు ఈ పేరు ప్రపంచానికి తెలియదు. కానీ నిజానికి సునామి అనునది ఇంతకు ముందే లోకానికి అనుభవములోనికి వచ్చింది.1183. ఆగష్టు 15 న సుమత్రా దీవులలో అగ్ని పర్వతం బ్రద్దలై పెద్ద భూకంపం కలిగి సుమత్రా ద్వీపం కదిలించ బడినది. సముద్రములో 30 అడుగుల ఎత్తున అలలు లేశాయి. ఇది

మొదటి సునామీ.

2004 డిశంబర్ 26 అర్ధరాత్రి 12:58నిమిషాల, 53 సెకనులకు ఇండోనేషియాలోని సుమత్రా దీవుల కేంద్రంగా సముద్ర గర్భములో వచ్చిన సునామీ ప్రపంచాన్ని అతలా కుతలం చేసింది. ఈసునామీ దాటికి 14 దేశాలు చివురుటాకుల్లా వణికి పోయాయి. దాదాపు 30 మీటర్ల(98 అడుగులు) ఎత్తున ఎగిసి పడిన సముద్రపు అలల తాకిడికి తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయి. దాదాపు 8.3నుండి 10 నిమిషాల పాటు కొనసాగిన ఈ ప్రకంపనాలు రిక్టరు స్కేలుపై 9.1నుండి 9.3గా నమోదయ్యాయి. ఈ సునామి దాటికి రూపురేఖలు కోల్పోయిన దీవులతో పాటు కొన్న దేశాలు కూడా ఉండడం గమనార్హం. ప్రధానంగా భూకంప కేంద్ర స్థానమయిన ఇండోనేషియా తీవ్రంగా దెబ్బ తినగా, భారత్, థాయ్ లాండ్ , మాల్దీవులు, ఆఫ్రికాతూర్పుతీరంలోని సోమాలియాతో సహా 14 దేశాలలో అనూహ్య ఆస్థి ప్రాణ నష్టం సంభవించింది. సునామి దెబ్బకు 14 దేశాలలో దాదాపు 2,20,000 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. (సాక్షి. గురువారం. 12వ తేదీ 2012)

యెషయ. 13:13 సైన్యములకు అధిపతి యగు యెహోవా ఉగ్రతను, ఆయన కోపాగ్ని దినమునకును,దేశము వణుకునట్లును, భూమిని తన స్థానము తప్పునట్లు నేను చేసెదను.

## <u>యుద్ధమునకు సిద్ధపాటు.</u>

వర్షం కురవాలంటే నీరు కావాలి. ఆకాశములో నుండి టార్గెట్ ప్రదేశానికి  నీటిని తీసుకు రావడానికి వాహకాలు కావాలి. మేఘములను ఈ వాహకాలుగా దేవుడు ఏర్పాటు చేస్తాడు.

**యోబు. 37: 11. మరియు ఆయన దట్టమైన మేఘమును జలముతో నింపును.  తన మెరుపు గల మేఘమును వ్యాపింపజేయును. అవి ఆయన వలన నడిపింప బడినవై నరులకు  నివాసయోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘమును సంచారము చేయును. ఆయన వాటికి ఆజ్ఞాపించినది యావత్తు అవినెరవేర్చును.**

**యిర్మీయా . 10: 13 ఆయన ఆజ్ఞ ఇయ్యగా జల రాశులు ఆకాశ మండలములో పుట్టును.**

**యోబు. 36:27, 28. ఆయన ఉదక బిందువులను పైనుండి కురిపించును. మంచుతో కూడిన వర్షం వలే అవి పడును. మేఘములు వాటిని కుమ్మరించును. మనుష్యుల మీదకు అవి సమృద్ధిగా దిగును.**

**సామెతలు 3:20. ఆయన తెలివి వలన ఆగాధ జలములు ప్రవహించుచున్నవి. మేఘములనుండి మంచు బిందువులు కురియుచున్నవి.**

**కీర్తన. 147:8. ఆయన ఆకాశమును మేఘములతో కప్పువాడు. భూమికొరకు వర్షమును సిద్ధ పరుచు వాడు.**

యుద్ద సమయంలో మేఘములను ఆయన దట్టముగా జలములతో నింపువాడు. ఆ మేఘానికి  మెరుపుగల మేఘమును జత చేస్తాడు. వాటికి గాలితోడు చేస్తాడు. మేఘము, మెరుపు మేఘము, గాలి తోడై దేవుడు ఏ ప్రాంతమును నాశనం చేయమన్నాడో ఆ ప్రాంతం కోసం అటూ ఇటూ తిరుగుతూ ఉంటాయి

## <u>భూకంపాలు ఎందుకు వస్తాయి. శాస్త్రీయ అధ్యయనం</u>

<u>పర్వత శిఖరాలు కూలిపోయినపుడు.</u> 1911 వ సంవత్సరంలో ఫిబ్రవరి 13న తుర్కిస్థాన్ లో పాలీశార్ శిఖరం నుండి 5 లక్షల మిలియన్ టన్నుల బరువున్న బాగం కూలి పెద్ద భూకంపం సృష్టించింది.

<u>అగ్ని పర్వతాలు బ్రద్దలు కావడం వలన.</u>1183. ఆగష్టు 15 న సుమత్రా దీవులలో అగ్ని పర్వతం బ్రద్దలై పెద్ద భూకంపం కలిగి సుమత్రా ద్వీపం కదిలించ బడినది. సముద్రములో 30 అడుగుల ఎత్తున అలలు లేశాయి. ఇది మొదటి సునామీ. దీని వలన 40,000 మంది చనిపోయారు. క్రీ.శ. 79  సం.లో ఇటలీలో మౌంట్ వెసూవియస్ అగ్ని పర్వతం బ్రద్దలైనపుడు రెండు రోమను పట్టణములు నాశనం అయ్యాయి.

<u>నదుల మీద ఆనకట్టల వలన.</u> 1967 డిశంబరు 11న మహారాష్ట్రలో భూకంపం.(ఈనాడు. 23.11.1980) 1962 లో అమెరికాలోబౌల్డరు రిజర్వాయరు నింపబడినపుడు మూడున్నర సంవత్సరముల కాలంలో భూమి 700 సార్లు కంపించింది. నాగార్జున సాగర్ డ్యామ్ దగ్గర 1979, అక్టోబర్ 10 సాయంత్రం 5 గంటల 18 నిమిషాలకు భూకంపం కలిగింది.

భూమి టెక్టానిక్ ప్లేట్ల మీద నిర్మాణము చేయబడినది. భూమి అడుగున ఉన్న ఈ పెక్టానిక్ ప్లేట్లు నిరంతరం కదులుతూ ఉంటాయి. ఈ ప్లేట్లు ఒకదానితో ఒకటి ఢీకొంటే భూమి మీద కొంత అలజడి జరుగుతుంది. దీనిని భూకంపం అంటాము. కొన్ని భూకంపాలు వచ్చినట్టే మనకు తెలియదు. రిక్టరు స్కేలుపై దాదాపు 5గా నమోదయితే భూకంపం మనకు అర్థం అవుతుంది. 2004.డిశంబర్ 26న సముద్రములో వచ్చిన భూకంపం రిక్టర్ స్కేలుపై9.3 గా నమోదయింది. ఇది సముద్ర మట్టానికి 30 కి. మీ. లోతులో సంభవించింది.సముద్ర కెరటాలు 30 మీ. ఎత్తుకు లేశాయి. అంటే చాలా ప్రమాదం అన్న మాట. ఇది మాటలకు అందని మహా ఉపద్రవం. భూగోళం అంతా 1 నిమిషము కంపించింది. 2011 మార్చి 11న జపాన్ లోతూర్పు తీరంలో తీవ్ర భూకంపం వచ్చింది రిక్టర్ స్కేలుపై 9గా నమోదయ్యింది. 2004లో వచ్చిన సునామీ తర్వాత వచ్చిన సునామీ భూకంపం ఇదే. మళ్లీ ఏప్రిల్ 12.2012న సుమత్రా దీవులలో భూకంపం కలిగింది. 28 దేశాలు ప్రమాధానికి చేరువగా వెళ్లాయి.

## <u>ఇదంతా ఎందుకు జరుగుతుంది? దీనిని మానవుడు ఆప లేడా?</u>

మానవుని అపరాధం వలననే ఇదంతా జరుగుతుంది. మానవుడు మార్పు పొందితే ఈ ఘోర విపత్తులను ఆప వచ్చు. దేవుని మాట విని భూమిమీద విపత్తులను ఆపి వేసిన సంధర్భాలు బైబిల్ లో చాలా ఉన్నాయి. దేవుడు పాపమును భరించడు. నరుడు పాపానికి దాసుడై దేవునికి శత్రువుగా మారాడు. (యాకోబు. 4:4, రోమా 8:6,7)పాపముతో బ్రతుకుతున్న వారిని దేవుడు విడిచిపెట్టినట్టు ఒక్క ఆధారం కూడా లేదు. నరుడు దేవుని సంకల్పాని తృణీకరించడం దేవునికి చాలా బాధ కలిగింది.

## <u>భూకంపములపై బైబిల్ సమాధానము.</u>

**యెషయ. 2:19-21యెహోవా భూమిని గజగజ వణికింపజేసినపుడు ఆయన భీకర సన్నిధి నుండి మనుష్యులు కొండ గుహలలో దాగుదురు.**

**యెషయ 46:8. భూమి మీద నాశనము చేయు వాడు ఆయనే.**

**యెషయ. 13:13 ఆకాశము వణుకునట్టును భూమి తన స్థానమును తప్పునట్లును చేయువాడు ఆయనే.**

భూకంపములు తుఫానులు,సునామీల ద్వారా ప్రజలను నాశనం చేయాలనేది దేవుని ఆలోచన కాదు. (కీర్తనలు.24:1,కీర్తన 104:5,136:6,యెషయ 42:5., అపో.కా. 17:25)నరుల విషయంలో ఒక ఏర్పాటు కలిగిన దేవుడు నరులను ఎందుకు లయం చేస్తున్నాడు? దీనికి కారణం నరుడు సృష్టికర్తయైన దేవుని పై చేస్తున్న తిరుగుబాటు అని బైబిల్ చెపుతుంది. దేవుని మీద మానవుడు చేస్తున్న తిరుగు బాటు వలన దేవుడు తనలో నొచ్చుకొని మానవుని సృష్టించినందుకు ఆయన సంతాపపడ్డాడు.(ఆది. 6:5,జకర్యా7:12,కీర్తన 101:5, 79:32 ను పరిశీలించండి)

భూకంపములు తుఫానులు,సునామీల ద్వారా ప్రజలను నాశనం చేయాలనేది దేవుని ఆలోచన కాదు. (కీర్తనలు.24:1,కీర్తన 104:5,136:6,యెషయ 42:5., అపో.కా. 17:25)నరుల విషయంలో ఒక ఏర్పాటు కలిగిన దేవుడు నరులను ఎందుకు లయం చేస్తున్నాడు? దీనికి కారణం నరుడు సృష్టికర్తయైన దేవుని పై చేస్తున్న తిరుగుబాటు అని బైబిల్ చెపుతుంది. దేవుని మీద మానవుడు చేస్తున్న తిరుగు బాటు వలన దేవుడు తనలో నొచ్చుకొని మానవుని సృష్టించినందుకు ఆయన సంతాపపడ్డాడు.(ఆది. 6:5,జకర్యా7:12,కీర్తన 101:5, 79:32 ను పరిశీలించండి)

## దేవుని ఉగ్రతను చల్లార్చవచ్చు

**సంఖ్యా కాండము. 16:46. అప్పుడు మోషే నీవు దూపార్తిని తీసుకొని బలిపీఠపు నిప్పులతో నింపి దూపము వేసి వేగముగాసమాజము వద్దకు వెళ్లి వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుము.కోపము యెహోవా సన్నిదినుండి బయలు దేరెను.తెగులు మొదలు పెట్టెనని అహరోనుతో చెప్పగా........**

**2 దిన . 32:26.హిజ్కియా హృదయ గర్వము విడిచి తానును, యెరుషలేము కాపురస్తులును తమను తాము తగ్గించుకొనిరి గనుక హిజ్కియా దినములలో యెహోవా కోపము జనుల మీదికి రాలేదు.**

**కీర్తన. 106:23 . అప్పుడు ఆయన నేను వారిని నశింపు చేయకుండునట్లు ఆయన కోపము చల్లార్చుటకై ఆయన ఏర్పరుచుకున్న మోషే ఆయన సన్నిధిని నిలిచి అడ్డుపడెను.**

**<u>పరిష్కారము:-</u> రోమా 5:9. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతి మంతులుగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింప బడుదుము. దేవుని ఆశ:-కీర్తన 101:6. నాయొద్ద నివశించునట్లు దేశములో నమ్మకస్తులైన వారిని నేను కనిపెట్టుచున్నాను.**

### ముగింపు

దేవుని ఉగ్రతను చల్లార్చ గలిగితే తిరగ బడుతున్న ప్రకృతిని ఆయన మానవాళికి మేలు చేయుటకు శాసించ గలడు.

**కీర్తన 107:25. ఆయన సెలవియ్యగా తుఫాను పుట్టెను,**

**29వ, ఆయన తుఫానును ఆపివేయగా దాని తరంగములు అణగిపోయెను.**

**మత్తయి 8:26. అందుకు ఆయన అల్ప విశ్వాసులారా ఎందుకు భయపడుచున్నారు? అని వారితో చెప్పి లేచి గాలిని , సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను.**

దేవునితో సహవాసంతో భూమి మీద సమాధానము కలుగును గాక.

# దెయ్యం విశ్వరూపం

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

**కాష్మోరా ౹౹బేతాళుడు ౹౹రక్త పిశాచాలు ౹౹డాకులాలు నిజంగా ఉన్నాయా?**

సమాజంలో చిన్నపిల్లల దగ్గర నుండి పెద్ద వారి వరకు భయపడేది దెయ్యానికేనని చెప్పవచ్చు. ఎవరైనా దెయ్యాన్ని చూశారా అని అడిగితే చూడలేదుగాని దెయ్యాలను గురించి విన్నాము అంటారు. భయము అనేది మానసిక బలహీనత. దీనిని ఆధారం చేసుకొని సమాజంలో అనేక సంధర్భాలలో కొంతమంది వారి పనులను జరిగించుకోవటం కోసం దెయ్యాం పేరుని వాడుకోవటం చూస్తూ ఉంటాము.

చిన్నపిల్లలు మనం చెప్పిన మాట వినకపోతే వారిని దెయ్యం పేరు చెప్పి మన మాట వినేట్టు లొంగదీసుకుంటాము. చీకటిలో వెళుతున్నప్పుడు అక్కడ దెయ్యం ఉంది, బూచి ఉంది, పిశాచి ఉంది అని భయపెడతారు కొందరు. దేవుని భయం పెట్టి పిల్లలను పెంచాల్సిన తల్లిదండ్రులు దెయ్యం పేరుతో వారి బిడ్డల్ని బెదిరించడం చాలా బాధాకరమైన విషయం.

ఈ ఆధునిక యుగంలో మానవుడు శాస్త్రీయంగా ఎంతో ఎదిగిపోయాడు. ఎంతో అభివృద్ధి సాధించాడు. ఈ కంప్యూటర్ యుగంలో మానవ మేధస్సు క్రొత్తపుంతలు త్రొక్కుతూ లోకంలో వీరవిహారం చేస్తున్నదంటే అతిశయోక్తి కాదేమో. ఎంత వైజ్ఞానికంగా ఎదిగినా, మేధస్సుకి ఎంత పదును పెట్టినా తాను పరిశీలించి, పరిశోధించి వ్రాసే గ్రంధాలలో మంచికన్నా చెడు ఎక్కువగా కన్పిస్తుంది. బేతాళకథలు, దెయ్యాల కథలవంటివి వ్రాస్తూ, సినిమాలు తీస్తూ జ్ఞానవంతుడైన మానవుడు అజ్ఞానపు అంచులలోనికి జారిపోతున్నాడు. ఈ రక్తపిశాచాలకథల వలన మనిషి తప్పు మార్గంలో నడుస్తున్నాడేగాని అది ఎంతవరకు నిజమో ఆలోచించడం లేదు.

దెయ్యాల ఆకారం "తెల్లగా జుట్టు విరబోసుకొని ఉంటుందని, కళ్ళల్లో రక్త జారలు, నోట్లో పెద్ద కోరలు, చింపిరిజుట్టు, భయంకరమైన వికృతరూపం, కాళ్ళు వెనక్కి తిరిగి ఉంటాయి, నెత్తిన కొమ్ములు ఉంటాయి" అని రకరకాలుగా దెయ్యాల బొమ్మలుగీచి, భయపోపెడుతున్నారు, నమ్మిస్తున్నారు. డ్రాకులా సినిమాలను చూపించి దెయ్యాల రూపాలు ఇలా ఉంటాయని భ్రమపెడుతున్నారు. ఇది హాలివుడ్ స్టూడియో నుండి తీస్తున్న దెయ్యాల కథల సినిమాల వ్యవహారం. ఇది నిజం అనుకొని అమాయకులైన ప్రజలు ఏవేవో ఊహించుకుంటూ, దెయ్యాలు కనబడ్డాయని, మీదపడి తొక్కాయి అని, అపోహలతో జీవితాలను పాడుచేసుకుంటున్న సందర్భాలు సమాజంలో కోకొల్లలు.

యండమూరి వీరేంద్రనాథ్ నవలలో కాష్మోరా, చందు శ్యాంబాబు 'ది మాన్‌స్టర్' నవలలో రక్తపిశాసి వంటి పాత్రలు సమాజంలో మూఢనమ్మకాలను బలోపేతం చేశాయని చెప్పవచ్చు. దానికి తోడు హాలీవుడ్ చిత్రసీమలో నిర్మాణమైన "జుఎ౫ూ ణజూణ" వంటి హారర్ చిత్రాలు వ్యాపారాన్ని పెంచాయేగానీ సమాజానికి సందేశం ఇవ్వలేకపోయాయి. పైగా దెయ్యాలంటే వికృతరూపం కలిగి మనుషులను ఆవహిస్తాయని, వేదిస్తాయని, స్మశానాలలో అర్థరాత్రి సంచరిస్తాయనే అభిప్రాయాన్ని ప్రజలలో ఇవన్నీ నెలకొల్పాయి.

కాష్మోరా అనే శక్తి ఉన్నదని, అది నిద్రలేస్తే ప్రపంచం నాశనమవుతుందని, క్షుద్రశక్తులకు కాష్మోరా Head of the Departmen అని, యండమూరి వీరేంద్రనాథ్ వ్రాసిన నవల "తులసి దళం"లో వివరించారు. ఈ నవల వచ్చేవరకు ఆధునిక ప్రపంచానికి కాష్మోరా అనే పేరే తెలియదు. చేతబడులు చేసేవారు కాష్మోరాని ఉపాసన చేస్తారని ఈ నవల చదివినవారు అభిప్రాయానికి వస్తారు. కొన్ని గ్రంధాలలో బేతాళుడిని గురించిన వర్ణన ఉన్నది, స్మశానం బేతాళు

డి స్థావరం అని దెయ్యాలకు, పిశాచాలకు అధిపతి బేతాళుడని అంటుంటారు. కొన్ని ఇంగ్లీషు సినిమాలు డ్రాకులా కేరక్టర్‌ని లోకానికి పరిచయం చేశాయి. డ్రాకులా పురాతన కాలంలో కోరికలు తీరక చనిపోయిన రాజులు డ్రాకులా (రక్త పిశాచాలు)గా మారతారు. వారికి ఆహారం రక్తమే. అవసరమైతే మానవరూపంలో మనుషుల మధ్య సంచరించి మనుషులను ఆకర్షించి వారి రక్తాన్ని త్రాగుతారు. ఇటువంటి అపోహలు »»THE DRACULAµµ అనే హాలీవుడ్ చలనచిత్రం బాగా కలుగజేసింది. చేతబడుల గురించి కాష్మోరాల గురించి, డ్రాకులాల గురించి నవలలలో, సినిమాలలో తప్ప ఇతర మతగ్రంథాలలో కన్పించకపోవడం ఆలోచించవలసిన విషయం. దెయ్యం రూపమేమిటి? చింపిరి జుట్టు, గారపట్టిన పళ్ళు, పెద్ద పెద్ద కళ్ళు, చేతులకు పొడుగాటి గోళ్ళు,మోకాళ్ళు వెనక్కి తిరిగియుండడం. ఇవన్నీ రచయితలు కల్పించి వ్రాసిన ఊహా రచనలు. దెయ్యం రూపం బైబిల్‌లో వ్రాయబడియున్నది.

## దెయ్యం స్వరూపం - ప్రారంభంలో

దెయ్యంను గ్రీకు భాషలో డయాబోలోస్ అంటారు. దెయ్యం అసలుపేరు కాష్మోరా కాదు, బేతాళుడు కాదు, డ్రాకులా అస్సలే కాదు. వాడిపేరు లూసీఫర్. కోట్ల సంవత్సరాల క్రితం దేవుని సన్నిధిలో దేవుడిని స్తుతించటానికి దేవుడే సృష్టించిన అందమైన కెరూబు అనగా దేవదూత.

**యెహెజ్కేలు 28: 12-19. పూర్ణజ్ఞానమును, సంపూర్ణ సౌందర్యమును గల కట్టడమునకు మాదిరివి. దేవుని తోటయగు ఏదేనులో నీవుంటివి. మాణిక్యము, గోమేధికము, సూర్యకాంతమణి, రక్తవర్ణపు రాయి, సులిమాని రాయి, మరకతము, నీలము, పద్మరాగము, మాణిక్యము అను అమూల్య రత్నములతోను బంగారముతోను నీవు అలంకరింపబడియున్నావు. నీవు నియమింపబడిన దినమున పిల్లనగ్రోవులు వాయించువారును నీకు సిద్ధమైరి. అభిషేకమునొందిన కెరూబువై యొక ఆశ్రయముగా నీవుంటివి. అందుకే నేను నిన్ను నియమించితిని. దేవునికి ప్రతిష్ఠింపబడిన పర్వతము మీద నీవుంటివి. కాలుచున్న రాళ్ళ మధ్యను నీవు సంచరించుచుంటివి. నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడు వరకు ప్రవర్తన విషయములో నీవు యథార్థవంతుడివుగా ఉంటివి. అయితే నీకు కలిగిన విస్తారమైన రక్తముచేత లోలోపల నీవు అన్యాయము పెంచుకొని పాపము చేయుచు వచ్చితివి. గనుక దేవుని పర్వతము మీద నీవుండకుండ నేను నిన్ను అపవిత్రపరచితిని. ఆశ్రయముగా ఉన్న కెరూబూ, కాలుచున్న రాళ్లమధ్యను నీవికను సంచరింపవు, నిన్ను నాశనము చేసితిని. నీ సౌందర్యము చూచుకొని నీవు గర్వించినవాడవై, నీ తేజస్సు చూచుకొని నీ జ్ఞానమును చెరుపుకొంటివి, కావున నేను నిన్ను నేలను పడవేసెదను. రాజులు చూచుచుండగా నిన్ను హేళనకప్పగించెదను. నీవు అన్యాయముగా వర్తకము జరిగించి కలుగజేసికొనిన విస్తార దోషములచేత నీవు నీ పరిశుద్ధ స్థలములను చెరుపుకొంటివి గనుక నీలోనుండి నేను అగ్ని పుట్టించెదను. అది నిన్ను కాల్చివేయును, జనులందరు చూచుచుండగా దేశము మీద నిన్ను బూడిదగా చేసెదను. జనులలో నిన్ను ఎరిగిన వారందరును నిన్ను గూర్చి ఆశ్చర్యపడుదురు. నీవు బొత్తిగా నాశనమై భీతికి కారణముగా ఉందువు.**

**యెషయా. 14:12-16. తేజోనక్షత్రమా (ఆంగ్లంలో LUCIPHER) వేకువచుక్కా, నీవెట్లు ఆకాశము నుండి పడితివి? జనములను పడగొట్టిన నీవు నేలమట్టము వరకు ఎట్లు నరకబడితివి? నేను ఆకాశమున కెక్కి పోయెదను. దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తరదిక్కున నున్న సభా పర్వతము మీద కూర్చుందును. మేఘమండలము మీదికెక్కుదును. మహోన్నతునితో నన్ను సమానునిగా చేసి కొందును అని నీవు మనస్సులో అనుకొంటివిగదా నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే. . . . . . . .**

దెయ్యం దేవుని సన్నిధిలో ఉన్న ఒక అందమైన దేవదూత. దేవుని సన్నిధి నుండి భూమి మీదకు త్రోసివేయబడ్డాడు. తన అనుచరులైన కోట్లాది దేవదూతలు కూడా దెయ్యంతో త్రోసివేయబడ్డారు. వారు భూమి మీదనే పడ్డారు.

**ప్రకటన 12:7-9. అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మీఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధం చేయవలెనని యుండగా, ఆ ఘట సర్పమును దాని దూతలును యుద్ధము చేసిరిగాని గెలువలేకపోయిరి. గనుక**

**పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు, సాతాననియు పేరుగల అది సర్పమైన ఆ మహాఘటసర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడా పడద్రోయబడిరి.**

దెయ్యం పడద్రోయబడటానికి అనేక కారణాలు బైబిల్‌లో వ్రాయబడి యున్నాయి. దేవుడు అవిధేయతను, గర్వమును, తిరుగుబాటును భరించడు. దేవుడు భూమ్యాకాశములను సృష్టించినపుడు భూమి మీద సర్వాధికారమును, దేవుని రాజ్యంను మనుషులకు లోబరిచాడు. ఎందుకంటే దేవుడు తన పోలిక చొప్పున సృష్టించుకున్న తన బిడ్డలంటే ఎంతో ప్రేమగలవాడు. అపవాది ఆ ప్రేమ, అధికారం తమకు దక్కలేదని ప్రారంభంలో తిరుగుబాటు చేయటానికి ఆలోచన చేశాడు.

**హెబ్రీ 2:5. మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచలేదు.**

**హెబ్రీ 2:8. ఆయన సమస్తమును (మానవులైన) వారికి లోపరచినపుడు వానికి (నరులకు) లోపరచకుండా దేనిని విడిచిపెట్టలేదు.**

**ప్రకృతి మీద దేవుడు అధికారం నరులకు ఇచ్చాడు. భూమి మీద పక్షులను, జంతువులను రారాజుగా పాలించే అధికారం నరుడికి దేవుని వలన ఇవ్వబడినది. అంతేకాకుండా దేవదూతలకు అధికారాలు తగ్గించబడ్డాయి.**

**హెబ్రి 1:14. వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవు వారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?**

అధికారం చేయవలసిన దేవదూతలు నరులకు సేవచేయటానికే పరిమితం కావడం, నరులచేత తీర్పుతీర్చబడటం అపవాదికి గొడ్డలిపెట్టుగా మారింది. నరులకు సేవచేయడం అవమానంగా భావించాడు. దూతలను కూడగట్టుకొని తిరుగుబాటు చేయటానికి అంకురార్పణ జరిగించాడు. ఆ తర్వాత దేవునితో సమానంగా తనను ఎంచుకున్నాడు. భూమిమీద దేవుని అధికారం నెరవేరనీయకుండా చేయాలని, తానే పూజింపబడాలనే వాడి కోరిక యేసుతో చెపుతున్నాడు. సృష్టికర్తనే తనకు సాష్టాంగ పడమని హెచ్చరిస్తున్నాడు (మత్తయి 4 అధ్యాయం).

## <u>సాతాను ముద్ర</u>

**ప్రకటన 13:11-17. మరియు భూమిలో నుండి మరియొక క్రూరమృగము పైకి వచ్చుట చూచితిని. గొఱ్ఱె పిల్ల కొమ్మువంటి రెండు కొమ్ములు దానికుండెను. అది ఘటసర్పమువలె మాటలాడుచుండెను. అది ఆ మొదటి క్రూరమృగమునకున్న అధికారపు చేష్టలన్నియు దాని యెదుట చేయుచున్నది. మరియు చావుదెబ్బ తగిలి బాగుపడియున్న ఆ మొదటి మృగమునకు భూమియు దానిలో నివసించువారును నమస్కారము చేయునట్లు అది బలవంతము చేయుచున్నది. అది ఆకాశము నుండి భూమికి మనుష్యుల యెదుట అగ్ని దిగివచ్చునట్టుగా గొప్ప సూచనలు చేయుచున్నది. కత్తి దెబ్బ తినియు బ్రదికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచూ ఆ మృగము ఎదుట చేయుటకు సూచనల వలన భూనివాసులను మోసపుచ్చుచున్నది. మరియు ఆ మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయనివారిని హతము చేయునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను. కాగా కొద్దివారుగాని, ధనికులుగాని, దరిద్రులుగాని, స్వతంత్రులుగాని, దాసులుగాని అందరును తమ నొసటియందైనను ముద్రవేయించుకొనునట్లును, ఆ ముద్ర అనగా ఆ మృగము పేరైనను దాని పేరిట సంఖ్యయైనను గలవాడు తప్ప క్రయవిక్రయములు చేయుటకు మరియెవనికిని అధికారము లేకుండునట్లును అది వారిని బలవంతం చేయుచున్నది.**

పై వచనాన్ని ఆలోచన చేస్తే దెయ్యాన్ని వెంబడించుచున్న అసంఖ్యాక ప్రజానికానికి తనకు భక్తులుగా మలచుకొని వారి పూజలను అందుకుంటూ వారి మధ్య గారఢీలను చేస్తూ ఎంత మోసగించుచున్నదో అర్థం చేసుకోవచ్చు. ఏ సమయంలోనైనా తన మోసంతో బ్రతుకుతూవున్న మానవులు వెనుతిరిగి తమ పరలోకపు తండ్రి దగ్గరికి మరలిపోయేవాడు

అని తలచి ముందు జాగ్రత్తగా తన ప్రతిరూపాన్ని మనుష్యుల ముందు వుంచి వారు తప్పిపోకుండా అనేక జాగ్రత్తలు తీసుకుంటూ వున్నది దెయ్యం. భూనివాసుల ముందు తన రూపాన్ని ఎలా వుంచింది అని ఆలోచిస్తే కాని అసలు రహస్యం అర్థం కాదు. వేదాన్ని పరిశీలిస్తే

**రోమా 1: 19-23. ఎందుకనగా దేవుని గూర్చి తెలియశక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది; దేవుడు అది వారికి విశదపరచెను. ఆయన అదృశ్యలక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు, దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులైయున్నారు. మరియు వారుదేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు. కృతజ్ఞతాస్తుతులు చెల్లింపను లేదు. గాని తమ వాదలయందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అధికారమయమాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి. వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు, పక్షుల యొక్కయు, చతుష్పాద జంతువుల యొక్కయు, పురుగుల యొక్కయు ప్రతిమా స్వరూపముగా మార్చిరి.**

దేవుడు సృష్టించిన ప్రకృతిని ప్రతినిత్యము అనుభవిస్తూ ఆయనకు పుట్టిన ప్రజలంతా దెయ్యానికి పుట్టినట్లు దానినే నమ్మికొని దాని ప్రతి స్వరూపమైవున్న కరెన్సీ నోటును ప్రతిమగా చేసుకొని దానిపై మనుష్యులు, పక్షులు, జంతువుల బొమ్మలను చిత్రీకరించి అదే తమ ఆరాధ్యదైవమని అది లేకుంటే లోకమందు తమకు జీవితమే లేదు అని ప్రపంచ ప్రజలంతా ఈ కరెన్సీ నోటు ముందు సాష్టాంగపడి జన్మనిచ్చిన తండ్రియైన దేవుడ్నే మర్చిపోతూ వున్నారంటే దెయ్యం నరులను ఎంత నేర్పరితనంతో మోసగిస్తూవున్నాడో ఆలోచిస్తే గాని అర్థం కాదు. ధనాన్ని సంపాదించాలి అనే తాపత్రయంలో ప్రజలు పిచ్చివాళ్ళుగా మారిపోతున్నారు, మోసపోతున్నారు. భూమి నివాసులను మోసపరచిన ఆ మృగము యొక్క ప్రతిరూపము ఇదే. అందుకే డబ్బు ముందు, కొద్దివారు, గొప్పవారు, ధనికులు, దరిద్రులు, స్వతంత్రులు, దీనిముందు సాష్టాంగపడి దాసోహం చేస్తున్నారు.

ప్రతి మనిషి నుసటిమీద, కుడిచేతిమీద దీని ముద్రలే, అనగా మనిషి తలలో ధనాన్ని సంపాదించాలని ఆలోచనలతో, కార్యరూపమిచ్చుటకై తమ చేతులతో ముందుకి సాగిపోతున్నాడు. ఆలోచనలోను, చేతలలోనూ నిత్యము ఉన్నది. ఉండబోవునది ధనమే. ఇక్కడ గమనించాల్సిన ఒక రహస్యం ఒకటి ఉన్నది. "ప్రతిమకి (డబ్బుకు) నమస్కారం చేయనివారిని హతము చేయునట్లు" అని వ్రాయబడి యున్నది. ధనానికి బానిసకావడం వలన ఈ లోకసుఖాల విషయాలలో వర్ధిల్లుతారు. ధనానికి దాసోహంకానివారు ఆర్థిక క్షీణతకు గురై అప్పులపాలై చనిపోవడం మనకు తెలిసిన విషయమే. ధనానికి (ప్రతిమకు) నమస్కారం చేయకపోతే, అనగా దాసోహం కాకపోతే శారీరకంగా నష్టాలు, మరణాలు సంభవిస్తాయి. ఆ ప్రతిమకు (డబ్బుకు) నమస్కారం చేస్తే ఆత్మసంబంధమైన నష్టాలు ఎదుర్కోవాలి.

**1తిమో 6:9, 10. ధనవంతులగుటకు ఆపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తములును హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను, నాశనములోను ముంచివేయును. ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలిగిపోయి నా నా బాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి.**

దేవుని వాక్యం హెచ్చరిస్తున్నా, ఎన్ని ఉదాహరణలతో దేవుడు వీటిని విశదీకరించినా పైకి దేవుని పిల్లలమని చలామణి అవుతూ దేవునికంటే ఎక్కువగా ఈ ప్రతిమకు (డబ్బుకు) నమస్కారం చేసినవారే, దాసోహం అయినవారే సమాజంలో కన్పిస్తారు. ఈ లోకంలో ఎంత ఆస్థి ఉన్నా ఇంకా ఎంతో సంపాదించాలని పరిగెత్తే వారే, నిలబడి ఆలోచించేవారు లేరు. దీనికి మందులేదు. లోకాన్ని తల్లడిల్లజేస్తున్న ఎయిడ్స్ కంటే భయంకరమైన వ్యాధి ధనాశ. అమెరికా డాలర్ అయినా, ఇంగ్లండ్ పౌండ్, రష్యా రూబల్గానీ, కువైట్ దినార్ గానీ, ఇండియా రూపాయిగానీ, ఏ దేశపు నోటైనా చూసే వాటికి కావలసినది కాగితం, రకరకాల రంగులు. ఇవి ఎక్కడనుండి వచ్చాయి. మహాదేవుడు సృష్టికర్త సృష్టించిన భూమి నుండేకదా. వాటి మీదున్న బొమ్మలు, పక్షులు, జంతువులు, పురుగుల ప్రతిమా స్వరూపాలు

ఇవన్నీ ప్రకటన గ్రంథంలో వ్రాయబడిన ప్రతిమ యొక్క స్వరూపాలు. నోటు పుట్టక మునుపే రూపాయి నోటు జాతకాన్ని ముందుగానే బైబిల్ చెప్పింది. దేవుడు సృష్టించిన ప్రకృతిని తేరగా అనుభవిస్తూ దేవుని హస్తాలలో సృష్టించిన ప్రకృతిలో సంపదను మనిషి తన కొరకు రంగు కాగితాలుగా తయారుచేసుకొని దానికి సాష్టాంగపడుతున్నాడు.

**రోమా 1:25. అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి.**

ప్రపంచ ప్రజల సౌకర్యాల కోసం, అవసరాల కోసం మానవులు తమకోసం తామే తయారు చేసుకున్న ఈ రంగుల కాగితం సృష్టిని శాసిస్తుంది. దేవుని స్వరూపాలైన మానవులకు నేనే దిక్కు అన్నంత ఎత్తుకు ఎదిగిపోయింది.

సమస్త విశ్వాన్ని మాయచేసి మట్టుపెట్టే ఎత్తుగడతో దెయ్యం సృష్టించిన ఎత్తుగడే ధనం. ధనమోసంలో పడిన మానవుడు మరణానికైనా సిద్ధపడతాడు గానీ ఆ మత్తు నుంచి ఎట్టి పరిస్థితిలో బయటపడలేని లోతైన ఊబిలోనికి దిగజారిపోయాడు. దేవుని స్వరూపం ఉండవలసి స్థానంలో ధనమే దేవుని స్థానాన్ని ఆక్రమించి శాశ్వతంగా మానవుడు కోలుకోలేని బందకాలలోనికి నెట్టివేసింది ధనం. దేవునితో సమానంగా ధనం ఎదిగి ప్రజలను చేస్తూ ఉన్న మోసాన్ని గమనించిన యేసుక్రీస్తు ధనమోసం నుండి నరులను విడిపించాలని ప్రయత్నించాడు.

**మత్తయి. 6:24. ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండనేరడు. అతడు ఒకని ద్వేషించి, యొకని ప్రేమించును. లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును; మీరు దేవునికిని సిరికిని దాసులుగా ఉండనేరరు.**

**యాకోబు 5:1-3. ఇదిగో ధనవంతులారా, మీ మీదికి వచ్చెడి ఉపద్రవములను గూర్చి ప్రలాపించి యేడువుడి. మీ ధనము చెడిపోయెను. మీ వస్త్రములు చిమ్మటలు కొట్టినవాయెను. మీ బంగారమును మీ వెండియు తుప్పుపట్టినవి. వాటి తుప్పు మీ మీద సాక్ష్యముగా వుండి అగ్నివలె మీ శరీరములను తినివేయును. అంత్యదినముల యందు ధనము కూర్చుకొంటిరి.**

**లూకా 12:19. నా ప్రాణముతో నీ ప్రాణము అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్థి నీకు సమకూర్చబడియున్నది; సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననుకొనెను.ప్రపంచం దెయ్యం గుప్పిటలో నలిగిపోతుంది. దెయ్యం స్వరూపమైన ధనమే భూమిమీద రాజ్యమేలుతుంది.**

**2 కొరింధి. 4:4. దేవుని స్వరూపియైయున్న క్రీస్తుమహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండ నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.**

జన్మనిచ్చిన తండ్రిని చాలా సులువగా మర్చిపోయి, తమను మోసగిస్తూ ఉన్న దెయ్యంతో నేస్తంకట్టి, దానిపైనే మమతానురాగాలను పెంచుకున్నారీ మనుషులు. అందుకే దెయ్యం మోసం నుండి తన పిల్లలను రక్షించుకోవాలని ఈ మాటలు వ్రాయించాడు.

**లూకా 12:15. మరియు ఆయన వారితో మీరు ఏవిధమైన లోభమునకు స్థానమియ్యక జాగ్రత్తపడుడి. ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను.**

**సామెతలు 23:4, 5 ఐశ్వర్యము పొంద ప్రయాసపడకుము. నీకు అట్టి అభిప్రాయము కలిగినను దాని విడిచిపెట్టుము. నీవు దాని మీద దృష్టి నిలిపిన తోడనే అదిలేకపోవును. నిశ్చయముగా అదిరెక్కలు ధరించి యెగిరిపోవును. పక్షిరాజు ఆకాశమునకు ఎగిరిపోవునట్లు అది ఎగిరిపోవును.**

**కీర్తన 39:6. మనుష్యులు వట్టి నీడవంటివారై తిరుగులాడుదురు. వారు తొందరపడుట గాలికే గదా! వారు ధనము కూర్చుకొందురు గాని అది ఎవనికి చేజిక్కునో వారికి తెలియదు.**

**ప్రసంగి 5:12, 14. కష్టజీవులు కొద్దిగా తినినను ఎక్కువగా తినినను సుఖనిద్రనొందుదురు. అయితే ఐశ్వర్యవంతులకు తమ ధనసమృద్ధి చేత నిద్రపట్టదు. అయితే ఆ ఆస్థి దురదృష్టమువలన నశించిపోవును. అతడు పుత్రులుగలవాడైనను**

**అతని చేతిలో ఏమియు లేకపోవును.**

**సామెతలు 28:20, 22. నమ్మకమైన వానికి దీవెనలు మెండుగా కలుగును.**

**ధనవంతుడగుటకు ఆతురపడువాడు శిక్షనొందకపోడు.చెడు దృష్టిగలవాడు**

**ఆస్తి సంపాదింప ఆతురపడును.తనకు దరిద్రత వచ్చునని వానికి తెలియదు.**

పై వచననాలను బట్టి దెయ్యం తన రూపాన్ని కనిపెట్టనీయకుండా తన రూపం భయంకరమైన ఆకృతి, కోరలతో, పాదాలు వెనుతిరిగి, స్మశానాలలో సంచరిస్తూ ఉంటుందని, పాడుబడిన బంగ్లాలలో ఉంటుందని భ్రమపెట్టి తప్పుత్రోవ పట్టించిందిగాని, నిజానికి ఆ దెయ్యం మనుషుల మధ్య కాపురముంటూ మనుషుల మనసులకు పట్టి, ప్రపంచంలో మారణకాండను సృష్టిస్తున్న పచ్చినిజాన్ని ప్రజలకు అర్థం కానీయకుండా మాయచేస్తుంది.

## <u>దెయ్యానికి లాభం ఏది?</u>

శరీరాలకు పట్టి, పీడించి, ఏడ్పించడం, చీకటిలో జడిపించడం లాభమా? లేదా కనిపించకుండా మనుషుల ఆలోచనలను పట్టి సమాజంలో మనుషుల బలహీనతలను ఆధారం చేసుకొని మనిషి ద్వారానే మారణకాండను ప్రోత్సహించడం వలన లాభమా? ఆలోచించండి. దెయ్యం శరీరంలో కనిపించకపోయినా, సమాజంలో ఘోరాలు చేయించేది దెయ్యమే. దేవుడు తనపిల్లల్ని దెయ్యం మాయలోపడి నాశనం కాకూడదని రక్షించుకోవడానికి ప్రభోదాలు చేస్తుంటే, సాతాను తనదైన మోసంతో, మాయోపాయములతో దేవుని స్వరూపాలైన మానవులను అంతమొందించి దేవునికి దు:ఖాన్ని కలుగజేయాలని చూస్తుంది.

దెయ్యం యొక్క విశ్వరూపాన్ని మానవులు తెలుసుకునేదెప్పుడో? దేవుని పోలికయైన మానవుడు దేవుని స్వరూపంలోనికి మార్చబడాలి. ఇది దేవుని కోరిక.

# యెహెూవా సాక్షులా? యేసుక్రీస్తు సాక్షులా?

## యెహోవా సాక్షుల గలిబిలికి బైబిల్ సమాధానం

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

బైబిల్‌లో Negative, Positive Words ఉన్నాయి. అలాగని దేవుని వాక్యంను అపార్ధం చేసుకోకూడదు. సందర్భాన్ని అర్ధము చేసుకోవాలి సందర్భాన్ని అనుసరించి బైబిల్‌లోనే సమాధానం వెదకాలి. అంతేగాని స్వంతంగా స్టేట్‌మెంట్స్ ఇవ్వకూడదు. బైబిల్ సమర్ధించని విషయం ఎంత గొప్ప వ్యక్తి చెప్పినా అది అబద్ధమే. బెరయ సంఘస్తులుగా క్రైస్తవులు లేఖనాలను పరిశీలనించనంతకాలం దేవుని ప్రజలను తప్పుత్రోవ పట్టించటానికి అబద్ధ బోధకులు వస్తూనే ఉంటారు.

I యెహాను 4:1 **ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవోకావో పరీక్షించుడి.**

II యెహాను **7,8 యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు అనేకులు లోకములో బయలుదేరి యున్నారు. అట్టివాడే వంచకుడును క్రీస్తు విరోధియైయున్నాడు. మేము మీ మధ్యను నెరవేర్చిన ....... జాగ్రత్తగా చూచుకొనుడి. (10వ) ఎవడైనను ఈబోధను తేక మీ యొద్దకు వచ్చినయెడల వానిని మీయింట చేర్చుకొనవద్దు, శుభమని వానితో చెప్పనువద్దు.**

**యెహాను 8:24 నేను ఆయనను అని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను.**

**NEGATIVE & POSITIVE WORDS**

సందర్భాన్ని అనుసరించి సమాధానం అర్ధంచేసుకోవాలి. బైబిల్‌కి బైబిల్ మాత్రమే సమాధానం కావాలి.

**Negative:**మత్తయి 10:5-8 యేసు ఆ పండ్రెండుమందిని పంపుచు, వారిని చూచి వారి కాజ్ఞాపించినదేమనగా - మీరు అన్యజనుల దారిలోనికి వెళ్లకుడి సమరయుల యే పట్టణములోనైనను ప్రవేశింపకుడిగాని, ఇశ్రాయేలు వంశములోని నశించిన గొఱ్ఱెల యొద్దకేవెళ్లుడి. వెళ్లుచుపరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి. రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్ళగొట్టుడి. ఉచితముగా పొందితిరి, ఉచితిముగా ఇయ్యుడి.

Positive : **మత్తయి 28:19కాబట్టి మీరు వెళ్లి సమస్తజనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు.**

**పై వచనంలో సందర్భం వేరు. మొదట చెప్పిన మాటకంటే రెండవసారి చెప్పినమాట సరియైనదని అర్థం చేసుకోవాలి.**

Negative : **అపొ॥కార్య 2:38ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మం పొందుడి.**

Positive: **మత్తయి 28:19తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామంలోనికి బాప్తీస్మం ఇయ్యుడి.**

యేసుక్రీస్తు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములోనికి బాప్తీస్మం ఇవ్వమని ఆజ్ఞాపిస్తే పేతురు యేసుక్రీస్తు నామములో బాప్తీస్మం అని బోదిస్తున్నాడని నేటి బోధకులు యేసుక్రీస్తు నామంలోనే బాప్తీస్మం ఇస్తున్నారు. యేసుక్రీస్తు ఆజ్ఞను పేతురు తిరస్కరించాడా ? తిరస్కరించగలడా ?

**1 యెహాను 3:4 ఆజ్ఞాతిక్రమమే పాపము :**

యేసుక్రీస్తు నామమున పేతురు బాప్తీస్మం ఇచ్చి ఉంటే పాపం చేసినట్టే లెక్క. పేతురు పాపం చేయగలడా? యేసుక్రీస్తు

నామమున యూదా జనుల మధ్య ప్రత్యేకంగా బోదిస్తున్నాడే గాని, యేసుక్రీస్తు నామమున బాప్తీస్మం ఇవ్వలేదు. ఎందుకంటే యూదులకు తండ్రియైన దేవుడు తెలుసు, పరిశుద్ధాత్మ తెలుసు. యేసుని ఒప్పుకోవడం లేదు.

**అపొ॥కా॥ 3:15 మీరు జీవాధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలోనుండి లేపెను. అందుకు మేము సాక్షులము.**

యూదులకు యేసుక్రీస్తు ప్రకటిస్తున్న శిష్యులమీద పగ ఉన్నది. వాళ్ళను చంపటానికి కూడా వెనుకంజవేయలేదు.

**అపొ॥కా॥ 14:1-3 ఈ కొనియలో జరిగినదేమనగా, వారు కూడి యూదుల సమాజ మందిరములో ప్రవేశించి, తేటగా బోధించినందున అనేకులు, యూదులును, గ్రీసుదేశస్థులును విశ్వసించిరి. అయితే అవిధేయులైన యూదులు అన్యజనులను పురికొలిపి వారి మనస్సులలో సహోదరుల మీదపగ పుట్టించిరి. కాబట్టి వారు ప్రభువును, ఆనుకొని ధైర్యముగా మాటలాడుచు అక్కడ బహు కాలము గడిపిరి. ప్రభువు వారిచేత సూచక క్రియలను, అద్భుతములను చేయించి, తన కృపావాక్యమునకు సాక్ష్య మెప్పించు చుండెను.**

**అపో. కా. 14:19. అంతియొకయు నుండియు, ఈ కొనినుండియు యూదులు వచ్చి జన సమూహములను తమ పక్షముగా చేసుకొని, పౌలు మీద రాళ్లు రువ్వి అతడు చనిపోయెనని అనుకొని పట్టణము వెలుపలికి అతనిని ఈడ్చిరి.**

**అపొ॥కా॥ 13:49-50 ప్రభువు వాక్యము ఆ ప్రదేశమందంతట వ్యాపించెను. గాని యూదులు భక్తి మర్యాదలు గల స్త్రీలను, ఆపట్టణపు ప్రముఖులను రేపి పౌలునకు బర్నబాకును హింసకలుగజేసి, వారిని తమ ప్రాంతముల నుండి వెళ్ళగొట్టిరి.**

యేసుక్రీస్తు నామమును మూర్ఖులైన యూదుల మధ్యలో ప్రకటించటానికే "యేసుక్రీస్తు నామమున బాప్తీస్మం పొందుడి" అని బోదించారు గాని, యేసుక్రీస్తు ఇచ్చిన ఆజ్ఞను (మత్తయి 28:19) తిరస్కరించి పాపం చేయటానికి కాదు. అలాగే మీరు నాకు సాక్షులు అని యెహోవా అన్నాడని యెహోవా సాక్షులే నిజమైన దేవుని జనాంగం అనుకుంటే పొరపాటే యేసుక్రీస్తు కూడా మీరు నాకు సాక్షులుగా ఉండండి అని ఆజ్ఞాపించాడు. మరి యేసుక్రీస్తు చెప్పిన దానిని త్రోసివేయాలా ? క్రైస్తవులు యెహోవాకు సాక్షులా ? యేసుక్రీస్తుకి సాక్షులా ? ఆలోచించండి.

**యిర్మియా:.31:34. వారు మరిఎన్నడును యెహొూవాను గూర్చి బోధనొందుదుము అని తన పొరుగువారికి గానీ, తన సహొూదరులకు గానీ ఉపదేశం చేయరు.**

పై వచనంయొక్క అర్థం ఏమిటో యెహొూవా సాక్షులు చెప్పాలి.

<u>**నేను ఆయనను :**</u>

**యెషయ 43:10 మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయనని గ్రహించునట్లు మీరును, నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును నాకు సాక్షులు, నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు. నా తరువాత ఏ దేవుడును నుండడు.**

**యెహాను 8:24 కాగా మీ పాపములోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయనని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని వారితో చెప్పెను.**

పై వచనాల అర్థం ఏమిటో యేసువేరు, యెహోవా వేరు అని బోధించే వారే చెప్పాలి.

## <u>దేవుడు ఎవరు ?</u>

బైబిల్ గ్రంథము సృష్టికర్త యొక్క ఉనికి లక్షణాలను చాలా స్పష్టంగా తెలియజేస్తుంది. క్రైస్తవ్యం ఏక దేవతారాధనను సమర్థిస్తుంది. బైబిల్‌లో "ఒకే దేవుడు" అనేమాట ప్రాముఖ్యతను వహించింది.

**ఎఫెసి 4-6 అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు.**

**యెషయ 43:10-12 మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయనని గ్రహించునట్లు మీరును నేను ఏర్పరచుకొనిన నా**

**సేవకుడును నాకు సాక్షులు. నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు. నా తరువాత ఏదేవుడు నుండడు. నేను నేనే యెహోవాను, నేను తప్ప వేరొక రక్షకుడు లేడు. ప్రకటించిన వాడను నేనే, రక్షించిన వాడను నేనే దాని గ్రహింపజేసినవాడను నేనే. యే అన్యదేవతయు మీలో నుండియుండలేదు.**

**యెషయ 41:4 ఎవడు దీని నాలోచించి జరిగించెను. ఆది నుండి మానవ వంశములను పిలిచినవాడనైన యెహోవానగునేనే. నేను మొదటివాడను, కడవరివారితోను ఉండువాడను.**

**యెషయ 45:21 మీ ప్రమాణ వాక్యములు నా సన్నిధిని తెలియజేయుడి. జనులు కూడుకొని ఆలోచన చేసికొందురుగాక. పూర్వకాలము మొదలుకొని ఆ కార్యమును తెలియజేసిన వాడెవడు ? చాలా కాలము క్రిందట దాని ప్రటికంచినవాడెవడు ? యెహోవానగు నేనేగదా ? నేను తప్ప వేరొక దేవుడు లేడు. నేను నీతిపరుడనగు దేవుడును రక్షించువాడను నేను నేను తప్ప మరి ఏదేవుడును లేడు.**

**హోషేయ 13:4 మీరు ఐగుప్తు దేశము నుండి వచ్చినది మొదలుకొని యెహోవానగు నేనే మీ దేవుడను. నన్ను తప్ప నీవు ఏ దేవునిని ఎరుగవు. నేను తప్ప రక్షకుడును లేడు.**

దేవుడు ఒక్కడే అనడంలో ఇద్దరు దేవుళ్ళు లేరు అనే అర్థం స్పష్టమవుతున్నది. బైబిల్‌లో యెహోవా దేవుడు మరియు యేసుక్రీస్తు అనే మాటలను యెహోవా సాక్షులు వేరు చేసి బోధించడం గమనించదగిన విషయం. దానికి వీళ్ళు చెప్పే కారణాలు అనేకం. దేవుని వాక్యాన్ని, సందర్భాన్ని వీళ్ళు అర్థం చేసుకోరు – వీళ్ళు క్రైస్తవుల దగ్గరకే వస్తారు. లేని పోని అనుమానాలు పుట్టిస్తారు. యేసుక్రీస్తు వేరు, యెహోవా వేరు అని తప్పుడు బోధలు చేస్తుంటారు.

## <u>యెహోవా సాక్షుల బోధ</u>

### <u>తండ్రివేరు – కుమారుడు వేరు</u>

**మత్తయి 3:16,17 యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరవబడెను. దేవుని ఆత్మ పావురమువలె దిగి తన మీదకు వచ్చుట చూచెను. మరియు ఇదిగో – ఈయనే నాప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నానని యొకశబ్ధము ఆకాశము నుండి వచ్చెను.**

**యోహాను 6:38 నా ఇష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని.**

**యోహాను 14:8-11 అప్పుడు ఫిలిప్పు – ప్రభువా, తండ్రిని మాకు కనపరచుము మాకంతే చాలునని ఆయనతో చెప్పగా, యేసు ఫిలిప్పూ, నేనింత కాలము మీయొద్ద ఉండినను నీవునన్ను ఎరుగవా ? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచమని యేల చెప్పుచున్నావు. తండ్రియందు నేనును,నాయందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా ? నేను మీతో చెప్పుచున్న మాటలు నాయంతట నేను చెప్పుటలేదు. తండ్రి నాయందు నివసించుచు తనక్రియలు చేయుచున్నాడు. తండ్రియందు నేనును నాయందు తండ్రియు ఉన్నామని నమ్ముడి. లేదా ఈక్రియల నిమిత్తమైనను నన్ను నమ్ముడి.**

పై వచనాలను బట్టి తండ్రి వేరు, కుమారుడు వేరు అని, క్రీస్తు సంఘంవారు యెహోవా సాక్షులు బోధిస్తారు. యేసుక్రీస్తు మాట్లాడిన మాటలు యొక్క అంతరార్థం మానవాళికి తండ్రి అర్థం కావాలని, సహవాసంను అలవాటు చేయాలని లేఖనాలను గమనిస్తే ఈ విషయాలను గ్రహించగలము.

## <u>యెహోవా ఎవరు ? యేసు ఎవరు ?</u>

ఇద్దరూ ఒక్కరే అని బైబిల్ చెపుతుంది. పాతనిబంధన కాలంలో **యెహో**వా అని పిలువబడిన దేవుడు క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తుగా శరీరధారిగా ఈలోకంలో అడుగుపెట్టాడు. ఏ విషయమైనా బైబిల్‌కి బైబిల్ మాత్రమే

సమాధానం చెప్పాలి. ఎంత గొప్ప వ్యక్తి అయినా ఒక తప్పుడు సిద్ధాంతాన్ని బోధిస్తుంటే నమ్మటానికి వీలు లేదు. తండ్రి, కుమారుడు అనే మాటలు దైవ సంకల్పం మానవులకు అర్థం కావాలని వ్రాయబడ్డాయి. గమనించండి.

ఎఫెసి **4:6** దేవుడు ఒక్కడే

**<u>మహాదేవుడు ఎవరు ?</u>**

<u>పాత నిబంధన ప్రకారము యెహోవా</u>

**కీర్తన 95:3 యెహోవా మహాదేవుడు దేవతలందరికి పైన మహాత్మ్యముగల మహారాజు.**

<u>కొత్త నిబంధన ప్రకారం యేసుప్రభువు.</u>

**తీతు 2:13 అనగా మహాదేవుడును మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు, ఈలోకములో స్వస్థబుద్ధి తోను,నీతితోను, భక్తితోను బ్రదుకుచుండవలెనని మనకు బోధించుచున్నది.**

**<u>అల్ఫా, ఒమేగా / ఆదియు అంతము :</u>**

**పాతనిబంధన ప్రకారం యెహోవా.**

**యెషయ 44:6 ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా, వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మొదటి వాడను, కడపటివాడను నేను తప్ప ఏ దేవుడును లేదు.**

**<u>కొత్త నిబంధన ప్రకారం యేసుప్రభువు.</u>**

**ప్రకటన 1:8 అల్ఫాయు, ఓమెగయునేనే. వర్తమాన, భూత, భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.**

**ప్రకటన 1:17. నేను ఆయనను చూడగానే చచ్చిన వానివలె ఆయన పాదముల యొద్దపడితిని. ఆయన తనకుడిచేతిని నామీద ఉంచినాతో ఇట్లనెను. భయపడకుము.**

**ప్రకటన 21:6 మరియు ఆయన నాతో ఇట్లనెను. సమాప్తమైనవి. నేను అల్ఫాయు, ఓమెగయు అనగా ఆదియు, అంతమునైయున్నవాడను. దప్పిక గొను వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును.**

**<u>రక్షకుడు</u>**

<u>పాతనిబంధన ప్రకారం యెహోవా.</u>

**యెషయా 43:11 నేను నేనే యెహోవాను, నేను తప్ప వేరొక రక్షకుడును లేదు.**

<u>కొత్త నిబంధన ప్రకారం యేసుప్రభువు.</u>

**మత్తయి 1:21 ఆమెయొక కుమారుని కనును. తన ప్రజలను వారిపాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను.**

**లూకా 19:10 నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.**

**యెషయ 41:4 – ఎవడు దీనినాలోచించి జరిగించెను ? ఆది నుండి మానవ వంశములను పిలిచిన వాడనైన యెహోవానగు నేనే. నేను మొదటివాడను కడవరి వారితోను ఉండువాడను.**

**యెషయ 45:21 – మీ ప్రమాణ వాక్యములు నా సన్నిధిని తెలియజేయుడి జనులు కూడుకొని ఆలోచన చేసి కొందురుగాక పూర్వకాలము మొదలుకొని ఆకార్యమును తెలియజేసివాడెవడు? చాలా కాలము క్రిందట దాని ప్రకటించిన వాడెవడు? యెహోవా నగునేనేగదా ? నేను తప్ప వేరొక దేవుడు లేదు. నేను నీతి పరుడనగు దేవుడును, రక్షించువాడను నేనే, నేను తప్ప మరి ఏ దేవుడును లేదు.**

**శరీరధారిగా వచ్చింది :**

పాతనిబంధన ప్రకారం యెహోవా.

**యెషయా 40:3 ఆలకించుడి అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు. ఎట్లనగా అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి. ఎడారిలో మాదేవుని రాజ్యము సరాళము చేయుడి.**

**(10వ) ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా ప్రభువగు యెహోవా తానే శక్తి సంపన్నుడై వచ్చును. ఆయన ఇచ్చు బహుమానము ఆయన యొద్దనున్నది ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడుచుచున్నది.**

కొత్త నిబంధన ప్రకారం

**యోహాను 1:29, 30 మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల నా వెనుక ఒక మనుష్యుడు వచ్చుచున్నాడు. ఆయన నా కంటే ప్రముఖుడు గనుక నా కంటె ముందటివాడా యెనని నేనెవరిని గూర్చి చెప్పితినో ఆయనే ఈయన.**

**యోహాను 8:24..... నేను ఆయనను (యెహోవాను) అని గ్రహించనియెడల మీరు మీపాపములో యుండి చనిపోవుదురని వారితో చెప్పెను**

**(28వ వచనమును గమనించండి. ) పాత నిబంధనల గ్రంథంలో యెషయా 40:3లో రెండు ప్రవచనాలు ఉన్నాయి. ఒక బాప్తీస్మమిచ్చు యోహాను గురించి రెండవది యెహోవా దేవుడు శరీరధారిగా వస్తాడని.**

**యెషయ 40:10 ఇదిగో తన బాహువే తన పక్షమున ఏలుచుండగా ప్రభువగు యెహోవా తానే శక్తి సంపన్నుడై వచ్చును. ఆయన ఇచ్చు బహుమానము ఆయన యొద్దనున్నది. ఆయన చేయు ప్రతీకారము ఆయనకు ముందుగా నడుచుచున్నది.**

**మలాకి 3:1 ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నాదూతను పంపుచున్నాను. మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును. ఇదిగో ఆయన వచ్చుచున్నాడని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

**యెషయ 40:3 లో బాప్తీస్మమిచ్చు యోహాను యెహోవా మార్గము సిద్ధ పర్చటానికి రావాలని ప్రవచనం ఉన్నది. కానీ యోహాను 1:29 లో బాప్తీస్మమిచ్చు యోహాను తాను ఎవరి మార్గము సిద్ధపర్చటానికి వచ్చానని ప్రకటిస్తున్నాడో ఆయనే ఈయన అని యేసుక్రీస్తుని చూపిస్తున్నాడు. యెహోవా మార్గం సరాళం చేయవలసిన బా॥ యోహాను యేసుని చూపించి ఈయనే ఆయన అని సాక్షమిస్తున్నాడంటే యేసు ఎవరు ?**

యేసు యెహోవా దేవుడు కాకపోతే బాప్తీస్మమిచ్చు యోహాను అబద్ధం చెప్పైన

ఉండాలి, బైబిల్ తప్పుగా వ్రాసైనా ఉండాలి. తర్వాత బా॥ యోహాను యెహోవా మార్గం మరొకసారి సరాళం చేసినట్లు బైబిల్‌లో ఎక్కడా లేదు.

**కీర్తన 95:3 ప్రకారం మహాదేవుడు యెహోవా అయితే, యేసుక్రీస్తు కూడా మహాదేవుడు అని తీతు 2:13లో వ్రాయబడియున్నది. మరి ఎఫెసు 4:6లో దేవుడొక్కడే అని వ్రాయబడి ఉంటే ఇద్దరు మహాదేవుళ్ళు బైబిల్‌లో ఎక్కడ నుండి వచ్చారో యెహోవా సాక్షులు సమాధానం చెప్పాలి.**

**హోషేయ 13:4 యెషయ 41:4, 45:21 లో రక్షకుడు అంటే యెహోవా అని వ్రాయబడియున్నది. క్రొత్త నిబంధనలో రక్షకుడు అనగా యేసు (మత్తయి 1:21, లూకా 19:10 లలో) రక్షకుడు అని వ్రాయబడి యున్నది. ఒకే బైబిల్‌లో రెండు భిన్నాభిప్రాయాలు ఏమిటి ?**

ఇవి భిన్నాభిప్రాయాలు కాదు ప్రవచనాల నెరవేర్పు యెహోవా దేవుడే యేసుక్రీస్తుగా శరీరధారిగా వచ్చాడని లేఖనాలు తెలియజేస్తున్నాయి.

**పాతనిబంధన**

**యెషయ 43:13 ఈ దినము మొదలుకొని నేనే ఆయనను నా చేతిలోనుండి విడిపించవాడెవడును లేదు.**

**క్రొత్త నిబంధన :**

**యోహాను 8:24 కాగా మీ పాపములలోనే యుండి మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయనననిమీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనేయుండి చనిపోవుదురని వారితో చెప్పెను.**

యెహోవా సాక్షుల ప్రశ్నలకు సమాధానం :

యేసుక్రీస్తుని గురించి పాతనిబంధనలో వేల కొలది ప్రవచనాలు వ్రాయబడియున్నాయి. దేవుని కుమారుడిగా, మనుష్య కుమారునిగా

తండ్రిని వేరుగా ఎందుకు పిలిచాడు :

ఆయన శరీరంతో ఉన్నాడు అనే విషయాన్ని గమనించాలి. శరీరంలో ఉన్న మానవులను దేవుని వైపు త్రిప్పటానికి తండ్రితో సహవాసం నేర్పించటానికి ఇలా పిలిచాడు.

**యోహాను 11:42 నీవు ఎల్లప్పుడును నామనవి వినుచున్నావని నేనెరుగుదును గాని, నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న యీ జనసమూహము నమ్మునట్లు వారి నిమిత్తమై యీమాట చెప్పితిననెను.**

**యోహాను 3:16 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.**

బైబిల్‌లో సందర్భాన్ని అర్థం చేసుకొనకపోతే వాక్యాన్ని తప్పుగా అర్థంచేసుకోవటం జరుగుతుంది. ఆదికాండం నుండి మలాకీ గ్రంథం వరకు వ్రాయబడిన ప్రవచనాలు యేసుక్రీస్తులో నెరవేర్చాలి. నెరవేరకపోతే ఆయన లోకరక్షకుడు కానేరడు. ప్రవచనాలన్నీ ఆయనలో నెరవేరాయి కాబట్టి ఆయన నిజముగా లోకరక్షకుడే. దహించు అగ్నియయైన దేవుడు శరీరధారిగా ఈలోకంలో అడుగుపెడితే ఆయన శక్తికి భూమి భస్మమైపోయింది కాబట్టి తగ్గించుకొని శరీరధారిగా వచ్చాడు. ఆయన సర్వాధికారియైన దేవుడు లోకరక్షకుడు.

**మత్తయి 13:15ఈ ప్రజలు కన్నులారా చూచి, చెవులారావిని, హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందము లైనవి, వారు తమ కన్నులు మూసికొనియున్నారు. గనుక మీరు వినుట మట్టుకు విందురుగాని గ్రహింపనే గ్రహింపరు, చూచుట మట్టుకు చూతురుగాని యెంత మాత్రమును తెలిసికొనరు....**

ప్రవచనాలు నెరవేర్పు :

**మత్తయి 12:17-21 ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పినది నెరవేరునట్లు (ఆలాగు జరిగెను) అదేమనగా - ఇదిగో ఈయన నా సేవకుడు, ఈయనను నేను ఏర్పరచుకొంటిని, ఈయన నాప్రాణమున కిష్టుడైన నాప్రియుడు ఈయన మీద నా ఆత్మనుంచెదను. ఈయన అన్యజనులకు న్యాయవిధిని ప్రచురము చేయును. ఈయన జగడమాడడు, కేకలు వేయడు, వీధులలో ఈయన శబ్ద మెవనికిని వినబడదు విజయ మొందుటకు న్యాయవిధిని ప్రబలము చేయువరకు ఈయన నలిగిన రెల్లును విరువడు మకమకలాడుచున్న అవిసెనారను ఆర్పడు ఈయన నామమందు అన్యజనులు నిరీక్షించెదరు అనునదే.**

**యెషయ 42:1-3ఇదిగో నేను ఆదుకొను నాసేవకుడు నేను ఏర్పరచుకొనినవాడు నా ప్రాణమునకు ప్రియుడు అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను. అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును. అతడు కేకలు వేయడు, అరవడు. తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు నలిగిన రెల్లును అతడు విరువడు మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు. అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును.**

**యెషయ 11:1,2 యెష్షయి మొద్దునుండి చిగురుపుట్టును, వానివేరుల నుండి అంకురము ఎదిగి ఫలించును.**

## మనుష్య కుమారుడుగా ప్రవచనములు

ప్రవచనం :

1.యెషయ **7:14** కాబట్టి ప్రభువు తానేయొక సూచన మీకు చూపును ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.

నెరవేర్పు :

మత్తయి **1:22** ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు.

దానియేలు **7:13** రాత్రి కలిగిన దర్శనములను, నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను.

దేవుని కుమారుడిగా ప్రవచనం :

హోషేయ **11:1.** ఇశ్రాయేలు బాలుడైయుండగా నేను అతని యెడల ప్రేమగలిగి నా కుమారుని ఐగుప్తు దేశములో నుండి పలిచితిని.

నెరవేర్పు :

మత్తయి **2:14, 15 .** అప్పుడతడులేచి, రాత్రివేళ శిశువును తల్లిని తోడుకొని, ఐగుప్తునకు వెళ్ళి ఐగుప్తులో నుండి

నాకుమారుని పిలిచితిని అని ప్రవక్తద్వారా ప్రభువు సెలవిచ్చినమాట నెరవేర్చబడునట్లు హేరోదు మరణము వరకు అక్కడనుండెను.

ప్రవక్తగా ప్రవచనం :

ద్వితీయో **18:16.** ఈగొప్ప అగ్నినాకు ఇకను కనబడకుండునుగాక అని చెప్పితివి. ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవానీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీ కొరకు పుట్టించును. ఆయన మాట నీవు వినవలెను.

నెరవేర్పు :

అపొ॥కా॥ **3:22.** మోషే ఇట్లనెను. ప్రభువైన దేవుడు నావంటి యొక ప్రవక్తనుమీ సహోదరులలో నుండి మీకొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను.

అపొ॥కా॥ **7:37** నా వంటి యొక ప్రవక్తను దేవుడు మీ సహోదరులలో మీకు పుట్టించును. అని ఇశ్రాయేలీయులతో చెప్పిన మోషేయితడే.

## యాజకుడుగా ప్రవచనం :

ఆది **14:18.** మరియు షాలేము రాజైన మెల్కీసెదెకు రొట్టెను ద్రాక్షారసమును తీసుకొనినచ్చెను

నెరవేర్పు :

హెబ్రీ **5:6.** ఆ ప్రకారమే నీవు మెల్కీసెదెకు యొక్క క్రమము చొప్పున నిరంతరము యాజకుడవై యున్నావు. అనిమరియొకచోట చెప్పుచున్నాడు.

రాజుగా ప్రవచనం :

దానియేలు **7:13.** రాత్రి కలిగిన దర్శనములను, నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘాలరూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహా వృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను.

దానియేలు.**7:14.** ఆయన రాజ్యము ఎప్పుడు లయము కాదు.

నెరవేర్పు :

**యోహాను 18:37, 38. అందుకు పిలాతు నీవు రాజువా ? అని ఆయనను అడుగగా, యేసు నీవన్నట్టు నేను రాజు నే సత్యమును గూర్చి సాక్షమిచ్చుటకు నేను పుట్టితిని. ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని. సత్య సంభందియైన ప్రతివాడును నామాట వినుననెను. అందుకు పిలాతు – సత్యమనగా ఏమిటి ? అని ఆయనతో చెప్పెను.**

**యేసు బెత్లెహేములో జన్మించాలి ప్రవచనం :**

**మీకా 5:2 బెత్లెహేము ఎఫ్రాతా, యూదావారి కుటుంబములో నీవు స్వల్ప గ్రామమైనను నా కొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును. పురాతన కాలము మొదలుకొని శాశ్వత కాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను.**

నెరవేర్పు :

**మత్తయి 2:5 అందుకు వారు యూదయ బెత్లె హేములోనే, ఏలయనగా యూదయ దేశపు బెత్లెహేమా, నీవు యూదా ప్రధానులలో ఎంత మాత్రమును అల్పమైనదానవు కావు. ఇశ్రాయేలను నా ప్రజలను పరిపాలించు అధిపతి నీలో నుండి వచ్చును. అని ప్రవక్త ద్వారా వ్రాయబడియున్నదనిరి.**

మరణం గురించి ప్రవచనం :

**యెషయా 53:5 మనయతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగ గొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను. అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది.**

**నిర్గమ 12:46 మీరు ఒక్కయింటిలోనే దాని తినవలెను. దాని మాంసములో కొంచెమైనను ఇంటిలో నుండి బయటకు తీసికొనిపోకూడదు. దానిలో ఒక్క యెముకనైనను మీరు విరువ కూడదు.**

నెరవేర్పు :

**II కొరింథి 5:21 ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను.**

**యోహాను 19:36 అతని యెముకలలో ఒక్కటైనను విరువబడదు. అను లేఖనము నెరవేరునట్లు ఇవి జరిగెను.**

**I కొరింథి 5:7 క్రీస్తు అను పస్కా పశువు వధించబడెను.**

**పునరుత్థానం ప్రవచనం :**

**కీర్తన 16:10 ఎందుకనగా నీవు నా ఆత్మను పాతాళములో విడచి పెట్టవు – నీ పరిశుద్ధునికుళ్లు పట్టనియ్యవు.**

నెరవేర్పు :

**లూకా 24:46, క్రీస్తు శ్రమపడి మూడవ దినమున మృతులలో నుండి లేచుననియు**

**మత్తయి 22:29 అందుకు యేసు లేఖనములను గాని, దేవుని శక్తిని గాని ఎరుగక మీరు పొరబడుచున్నారు.**

పాత నిబంధనలో ప్రవచనాలు యేసుక్రీస్తులో నెరవేరకపోతే యేసుక్రీస్తు రక్షకుడు ఎలా కాగలడు. పాత నిబంధనలో దేవుని కుమారుడుగా, మనుష్య కుమారునిగా, ప్రవక్తగా, యాజకుడుగా, రాజుగా ప్రవచనాలు వ్రాయబడి యున్నాయి. క్రీస్తు అనే వ్యక్తి ఖచ్చితంగా ఓ.టి. (రా.ఒ.) లో ప్రవచనాలు తనలో నెరవేర్చుకోవాలి. అప్పుడే ఆయన సరైన రక్షకుడు. అందుకే ప్రవచనాలను నెరవేర్చు కోవటానికే ఇవన్నీ జరిగాయి గాని, యెహోవా వేరు కాదు, యేసుక్రీస్తు వేరుకాదు. ఇద్దరూ ఒక్కరే. ఇది బైబిల్ చెపుతూ ఉన్న సర్వసత్యము. దీనిని కాదనే హక్కు ఎవరికీ లేదు. బైబిల్ ప్రశ్నకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి.

## <u>దేవుని రాజ్యం - యెహోవా సాక్షుల కథనం</u>

ప్రకటన 21:3–5 అప్పుడు – ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది. ఆయన వారితో కాపురముండును. వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారి దేవుడైయుండి వారికితోడై యుండును. ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును. మరణము ఇక వుండదు. దు:ఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు.

మొదటి సంగతులు గతించి పోయెనని సింహాసనములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. అప్పుడు సింహాస నాసీనుడైయున్నవాడు. ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నాడని చెప్పెను; మరియు ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

ప్రకారం మరణం లేని రాజ్యాన్ని యెహోవా దేవుడు స్థాపిస్తాడని, ఈ శరీరంతోనే శాశ్వతంగా బ్రతుకుతామని బోధిస్తారు. కానీ బైబిల్ అలా చెప్పడం లేదు. గమనించండి.

**I కొరింథి 15:50 సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు. క్షయత, అక్షయత స్వతంత్రించుకొనదు.**

**(42వ) మృతుల పునరుత్థానమును ఆలాగే. శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును.**

**యోహాను 3:6శరీరమూలముగా జన్మించినది, శరీరమును ఆత్మమూలముగా, జన్మించినది ఆత్మీయునైయున్నది.**

దేవుని వాక్యం చెప్పని విషయాలను వీళ్ళు మార్చి బోధించడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. బైబిల్ సమాధానమే క్రైస్తవులకు శిరోధార్యం.

**1 యోహాను 4:1 ప్రియులారా, అనేకులైన, అబుద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

<u>దేవుని రాజ్యం ఎలా వస్తుంది ?</u>

**లూకా 17:20దేవుని రాజ్యము ఎప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయన నడిగినప్పుడు ఆయన దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు.**

**(21వ) ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము, మీ మధ్యన వున్నది గనుక ఇదిగో ఇక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను.**

<u>దేవుని రాజ్యం - లక్షణాలు :</u>

**1 కొరింథి 4:20దేవుని రాజ్యము మాటలో కాదు శక్తితోనేయున్నది.**

**రోమా 14:17దేవుని రాజ్యము, భోజనము, పానము కాదుగాని నీతియు, సమాధానమును పరిశుద్ధాత్మ యందలి ఆనందమునైయున్నది.**

**యోహాను 18:36 యేసు నారాజ్యము ఈలోక సంబంధమైనది కాదు, నా రాజ్యము లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురుగాని, నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదనెను.**

దేవుని రాజ్యం అనేమాట మత్తయి సువార్తలో 50 సార్లు క్రొత్త నిబంధన మొత్తం మీద 140 సార్లు కన్పిస్తుంది.

(మత్తయి 5:3-10, 6:10,33, 7:21, 13:11, 16:28, 21:43 యోహాను 3:3, 18:36, అపొ॥కా॥ 1:3,6, 14:22 రోమా 14:17 × కోరింథి 4:20, 6:9,10, 15:24, 40, గలతి 5:21, ఎఫెసి 5:5, కొలస్సి 1:13, హెబ్రీ 1:8 ప్రకటన 1:9 గమనించండి)

దేవుని రాజ్యమంటే ఆధ్యాత్మిక పరిపాలన. దాని మూలాధారము పరలోకంలో ఉన్నది. దేవుని రాజ్యమంటే మనుష్యుల హృదయాలలో దేవుడు పరిపాలించడం అని అర్థం వస్తుంది. బా॥ యోహాను, యేసుక్రీస్తు కూడా దేవుని రాజ్యం దగ్గరగా ఉందని చెప్పారు. ఇది నీడలాంటిది. అసలు రాజ్యంను శరీరాలు స్వతంత్రించుకోలేవు. దేవుని సన్నిధిలో ఆత్మలకు మాత్రమే అవకాశం. దీనిని శరీరాలతో పోల్చడం సరికాదు. లేఖనాలు ఆత్మసంబంధమైన విషయాలను మాత్రమే బోధిస్తున్నాయి.

<u>ఎవరికి సాక్షులుగా ఉండాలి ?</u>

పాత నిబంధనలో యెహోవాకి సాక్షులుగా ఉండాలని ఉన్నది.

**యెషయా 43:12ప్రకటించినవాడను నేనే, రక్షించినవాడను నేనే, దాని గ్రహింజేసిన వాడను నేనే, యే అన్య దేవతయు మీలో నుండి యుండలేదు. నేనే దేవుడను మీరే నాకు సాక్షులు, ఇదే యెహోవా వాక్కు.**

**యెషయా 44:8మీరు వెరవకుడి, భయపడకుడి పూర్వ కాలమునుండి నేను నీకు ఆ సంగతి వినిపించి తెలియజేయలేదా ? మీరే నా సాక్షులు, నేను తప్ప వేరొక దేవుడున్నాడా ? నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదుఉన్నట్టు నేనెరుగవు.**

పై వచనాలను బట్టి యెహోవా సాక్షులు ఒక డినామినేషన్‌గా అవతరించారు. లేఖనాలను తప్పుగా అర్థం చేసుకొని, తప్పుగా బోధిస్తూ క్రైస్తవులను తప్పు మార్గంలో నడిపిస్తున్నారు. మరి క్రొత్త నిబంధనలో యేసుక్రీస్తుని గూర్చిన విషయాలు వీరికి అవసరం లేదా ? <u>**యెషయ. 31:34 అర్థం ఏమిటి**</u> ?

**లూకా 24-47,48 యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. ఈ సంగతులకు మీరే సాక్షులు.**

**యోహాను 15:27మీరు మొదటనుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్య మిత్తురు.**

**<u>అపొ॥కా॥ 1:8</u> అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.**

**<u>అపొ॥కా॥2:32</u> ఈ యేసును దేవుడు లేపెను. దీనికి మేమందరము సాక్షులము**

**అపొ॥కా॥ 3:15 మీరు జీవాధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను; అందుకు మేము సాక్షులము.**

<u>**అపో.కా. 5:32**</u> **మేమును, దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమైయున్నామని చెప్పిరి.**

**<u>1 కొరింథి 15:15</u> దేవుడు క్రీస్తును లేపెననవి, ఆయనను గూర్చి మేము సాక్ష్యము చెప్పియున్నాము గదా ? మృతులు లేపబడిన యెడల దేవుడాయనను లేపలేదు గనుక మేమును దేవుని విషయమైఅబద్ధపు సాక్షులుగా అగపడుచున్నాము.**

**<u>1 పేతురు5:1</u> తోటిపెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను.**

పై వచనాలను బట్టి బైబిల్ బోధిస్తున్న వాక్యాన్ని బట్టి క్రైస్తవులు అయినవారు ఎవరికి సాక్షులుగా ఉండాలి? యెహోవా సాక్షులుగానా ? యేసుక్రీస్తు సాక్షులుగానా ఆలోచించండి. దేవుని వాక్యాన్ని మార్చే హక్కు వీరికి ఎవరిచ్చారో ?

## వెయ్యేళ్ళ పరిపాలన శరీరంతోనా ? ? ?

యెహోవా సాక్షులు శరీరంతోనే అంటున్నారు.మరి ఈ లేఖనాలు అర్థాలు ఏమిటి ?

**<u>ప్రసంగి 12:7</u> మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును. ఆత్మదాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును.**

**<u>1 థెస్సలోనికి 4:14-17</u> యేసుమృతి పొంది తిరిగిలేచెనని మనము నమ్మిన యెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడా వెంటబెట్టుకొని వచ్చును. మేము ప్రభు మాటను బట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడ వరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను, పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తునందుండి మృతులైన వారు మొదటలేతురు. ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమనకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడా ఉందుము.**

**<u>1 కొరింథి 15:50</u>సహోదరులారా, నేను చెప్పునది ఏమనగా ఏరక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొననేరవు. క్షయత, అక్షయతను స్వతంత్రించుకొనదు.**

**<u>(52వ)</u> ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను. మనమందరము నిద్రించము గాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూరమ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము. బూరమ్రోగును, అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు. మనము మార్పు పొందుదుము.**

**<u>యోహాను 18:36</u> యేసు - నా రాజ్యము యీలోక సంబంధమైనది కాదనెను.**

యేసు ప్రభువే దేవుని రాజ్యము ఈ భూమి మీద వుండదు అని చెప్తుంటే యెహోవా సాక్షులు, ఈ భూమి మీద యెహోవా రాజ్యము స్థాపిస్తాడని చెప్పడం బట్టి చూస్తుంటే, యేసు ప్రభువు అబద్ధం చెప్పైనా వుండాలి, వీళ్ళు అబద్ధాన్ని నమ్ముతూ అయినా వుండాలి... ఆలోచించండి.

**<u>1 పేతురు 3:10-12</u> అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆదినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కటమైన వేండ్రముతోలయమైపోవును. భూమియ దానిమీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవిగనుక, ఆకాశములు రవులుకొనిలయమై పోవునట్టియు, పంచ భూతములు మహా వేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో ఆపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను.**

**<u>యెషయ 24:19</u> భూమి బొత్తిగా బద్దలై పోవుచున్నది. భూమి కేవలము తునకలైపోవుచున్నది. భూమి బహుగా దద్దరిల్లుచున్నది.**

**<u>ప్రకటన 6:14</u> మరియు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథమువలెనై తొలగిపోయెను. ప్రతి కొండయు ప్రతి ద్వీపమును వాటి వాటి స్థానములు తప్పెను.**

<u>భూమిని దేవుడు లయం చేస్తుంటే ఏ భూమి మీద, ఏ శరీరంతో యెహోవా సాక్షులు జీవిస్తారో వారే ఆలోచించు కోవాలి.???</u>

# మానవ జీవితాన్ని శాసిస్తున్నది దేవుడా? జ్యోతిష శాస్త్రమా?

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

క్రొత్త సంవత్సరము వచ్చిందంటే ప్రతి ఒక్కరూ జాతకాలు చూపించుకోవడానికి ,తమ జీవితాలు ఆ సంవత్సరములోనైనా బాగుంటాయా? లేదా అనేవిషయాలు తెలుసుకోవడానికి, తమ పిల్లలకు పెళ్లిళ్లు అవుతాయా? లేదా? తమకు ఉద్యోగాలు వస్తాయా? లేదా? ఇలా రకరకాలుగా తమ జీవితాలలో జరుగబోయే విషయాలను తెలుసుకోవాలని, ఒకవేళ ఏదైనా జాతకంలో ఇబ్బందులు ఉంటే తాయిత్తులు, పూజలు, పుణ్యనదుల స్నానాదులు, రుద్రాక్షలు ధరించడం, రాగిరేకుల మీద మంత్రాలు,దాన ధర్మాలు వంటివి చేయడం ద్వారా, లేదా రంగు రాళ్ల ఉంగరాలను ధరించుకోవడం ద్వారా భవిష్యత్తును మార్చుకోవాలని ఆశతో ప్రతి ఒక్కరు వేలకు వేలు రూపాయలను తగలపెడుతున్నారు. వారికి మేలు జరుగితే తమ తాయిత్తు మహిమ అంటారు, లేకపోతే తాము చెప్పింది సరిగా ఆచరించలేదని అంటారు జ్యోతిష్యులు. ఇదొక ట్రెండ్ అయితే ఇటీ వల కాలంలో రంగు రాళ్ళను ధరించడం మాత్రమే కాకుండా పేరులో చిన్న మార్పుల ద్వారా అదృష్టాన్ని పొంద వచ్చని టి.విలలో ప్రచారాలు మొదలు పెట్టారు. కోట్లకు కోట్లు సంపాదిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయాలు ఏమిటంటే ఈ మోసగాళ్ల భారీన పడుతుంది చదువులేని పామరులు కాదు. ప్రొఫెషనల్ గా చదువుకున్నవారు. డాక్టర్లు,ఇంజనీరులు వంటి ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే కాదు రాజకీయనాయకులు కూడా ఈ మోసాలలో చిక్కుకుంటున్నారు.

తమ కష్టాన్ని నమ్ముకున్నవారు ఇలాంటి జ్యోతిష్యుల వలలో పడనప్పటికీ ఏ పనీపాటా లేనివారు చేసే ప్రచారాలను బట్టి చాలా మంది మోసపోతున్నారు. పేదవారు తమ ఆస్తులను సైతం అమ్మేసి ఈ మోసగాళ్లు చెప్పే వాటిని అనుసరిస్తున్నారు. చాలా బాధాకరమైన విషయాలు ఇవి. రోజుకో రకమైన జ్యోతిష్యం పుట్టుకొస్తుంది. రంగురాళ్లు, పేరు మార్పు, కోయ జ్యోతిష్యం,నెంబరు జ్యోతిష్యం ఇలా ఈ మోసం రోజుకో రంగు పులుముకొని, గంటకో ఆకారాన్ని మార్చుకొని ప్రజల మధ్య విలయతాండవం చేస్తుంది. ఎంతో ఆధునికముగా,టెక్నికల్‌గా అభివృద్ధి చెందినా సత్యాన్ని అలోచించక ప్రజలు మోసపోతూనే ఉన్నారు.

పూర్వకాలం జ్యోతిష్యులు తమకు మానవాతీత శక్తులు ఉన్నాయని, తమకు దివ్యదృష్టి ఉన్నదని నమ్మించేవారు. మానవులను సెంటిమెంట్‌ని ఆధారం చేసుకొని మోసం చేసేవారు.

## జ్యోతిష శాస్త్రం అంటే ఏమిటి?

భవిష్యత్‌ను గురించి చెప్పే జ్ఞానాన్ని జ్యోతిష శాస్త్రము అనవచ్చు. జ్యోతిష్యం అనేది ప్రాచీన విద్యగా కనిపిస్తుంది.జ్ఞానం తెలియని అమాయకులను, తాము మాత్రమే మేధావులము, దైవాంశ సంభూతులము, భవిష్యత్ తెలిసిన జ్ఞానులమని నమ్మించడం, మోసగించడం దీని లక్షణముగా కన్పిస్తుంది. పూర్వ కాలము హస్త సాముద్రికా శాస్త్రము, చిలుక జ్యోతిష్యము, ఏకముఖి రుద్రాక్షలు, రాగిరేకుల మీద మంత్రాలు, పూనకము వంటి అనాగరిక విషయాలతో ప్రజలను మోసం చేసేవారని చరిత్రలో అందరికీ తెలిసిన విషయమే.కంప్యూటర్ యుగంలో కూడా ఈ మోసం బలంగా జరుగుతుంది. కాకపోతే రూపం మార్చుకొని రంగురాళ్లు ధరించడం, పేరులో కొన్నిమార్పులు చేయడం, వంటి రూపములో అఫిషియల్ ఛీటింగ్ జరుగుతుంది. విధానం ఒక్కటే కాలాన్నిబట్టి కంప్యూటర్ జ్యోతిష్యంగా రూపు మారింది. వీటిని గురించి బైబిల్ ముందే తెలియజేసింది.

**<u>యాకోబు. 3:15.</u> ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చునది కాకా భూసంభందమైదియు, దయ్యముల జ్ఞానము వంటిదియునైయున్నది.**

**(1రాజులు. 22:22, 1 తిమోతి 4:1 గమనించండి)**

జ్యోతిష శాస్త్రం ఆకాశ నక్షత్రాలను కూడా విడిచిపెట్టలేదు. కాశంలో నక్షత్రరాశులను బట్టి పంచాంగములను, గంటల పంచాంగములను తయారు చేశారు. ఆకాశ నక్షత్రాలను గుణించి యమగండము,రాహుకాలము, గుళిక కాలము, మంచిరోజులు, చెడ్డరోజులు వంటి సెంటిమెంటు విషయాలను మానవులలో కలిగించి వారు భయపడుట ద్వారా పూర్తిగా తమకు లోబడి జీవించే దుస్థితికి జ్యోతిష శాస్త్రము మానవులను దిగజార్చివేసింది. ఆధునిక మానవుడు కూడా తన మనస్సాక్షి చెప్పినట్లు కాకుండా తనను శాసిస్తున్న జ్యోతిష శాస్త్రము చెప్పినట్లు చేస్తున్నాడంటే ప్రపంచం జ్యోతిష శాస్త్రానికి ఎంతగా బానిసగా మారిందో అర్థం చేసుకోవాలి.

ఆకాశ నక్షత్రాలు, రాశులు మానవ జాతకాలకు మూలాధారాలు కానేకావు అని దేవుని జ్ఞానము మొత్తుకుంటున్నా మనిషి దేవుని మాట వినడం లేదు. బైబిల్‌ని మత గ్రంథముగా దేవుడిని మత ప్రవక్తగా చూస్తున్నారే తప్ప సర్వసత్యాన్ని ఆలోచించడం లేదు. నక్షత్రాల పేర్లు జ్యోతిష శాస్త్రంలో ఉన్నాయంటారు జ్యోతిష్యులు. అవి ఏమిటంటే.అశ్వని, భరణి, కృత్రిక,రోహిణి,పుష్యమి, ఆశ్లేష, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, ........ మొ॥నవి. వీటిని గురించి బైబిల్ మాత్రమే చెప్పినదని, వాటిని సృష్టించడంలో దేవుని ఆలోచనలు వేరని, ఈ నక్షత్ర రాశులకు భూమిమీద వాతా వరణానికి సంభందం ఉన్నదని బైబిల్ ఏనడో చెప్పినది.ఆబైబిల్ ఆకాశ నక్షత్రాలను గురించి వేల సంవత్సరాలనుండి ఏమి చెపుతుందో గమనించండి.

**<u>యోబు.38:32</u>. కృత్రిక నక్షత్రములను నీవు బంధించగలవా?మృగశీర్షకు కట్లు విప్పగలవా? ఆకాశ మండలపు కట్టడలను నీవెరుగుదువా?దానికి భూమిమీద ఉన్న ప్రభుత్వమును నీవు స్థాపించగలవా?**

**<u>కీర్తన : 19:1-4</u>. ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది.వాటి కొలనూలు(భూమి ఆకర్షణ శక్తి)భూమి అంతటా వ్యాపించి యున్నది.**

**<u>కీర్తన.104:19</u>.ఋతువులను తెలుపుటకై ఆయన చంద్రుని నియమించెను.**

**(ఋతువుల వలన భూమిమీద ఎండాకాలం, చలికాలము,వర్షాకాలము ఏర్పడతాయి)**

**<u>కీర్తన.74:165,17</u>. పగలు నీదే, రాత్రి నీదే సూర్యచంద్రులను నీవే నియమించితివి.భూమికి సరిహద్దులను నియమించినవాడవు నీవే.(ఋతువులను)వేసవికాలమును,చలికాలమును నీవే కలుగ జేసితివి.**

**<u>యిర్మీయా.31:35.</u> పగటి వెలుగునకై సూర్యుని, రాత్రి వెలుగునకై చంద్ర, నక్షత్రాలను నియమించువాడు.**

దేవుడు మానవుని సంక్షేమము కోసం భూమిమీద నరునికి కావలసిన కాలములు ,ఋతువులు ఏర్పాటు కోసం ఆకాశంలో నక్షత్రాలను సృష్టిస్తే మానవుడు దేవుని వెక్కిరిస్తూ దేవుడు చేసిన సృష్టిని పూజించడమే కాక, వాటిని జాతకాలకోసం వాడుకోవడం విచారకరము.మానవుని వికృత చేష్టలకు విసిగి పోయిన దేవుడు చాలా బాధ పడుతున్నాడు.

**ఆది. 6:3. అప్పుడు యెహోవా! నా ఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు.వారు తమ అక్రమ విషయములలో నరమాత్రులైయున్నారు.**

**6,7 వచనాలు. తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయంలో నొచ్చుకొనెను.**

**ప్రసంగి.7:29. దేవుడు నరులను యథార్థవంతులుగా సృష్టించెను గానీ, వారు వివిధ తంత్రములను ఏర్పరచుకున్నారు. (ఆది.1:27)**

మానవుడు కన్నతండ్రియైన దేవుని భరించరాని దు:ఖానికి గురిచేసి , దేవుడు సృష్టించిన సృష్టములను పూజిస్తూ, మానవాళి మనుగడ కోసం చేసిన ఆకాశ నక్షత్రాను జ్యోతిష్యం పేరుతో దేవుని స్థానాన్ని ఆక్రమింపజేసి మానవ హృదయాలలో సృష్టికర్తకు బదులుగా జ్యోతిష్యశాస్త్రానికి స్థానమిచ్చి సాధించింది ఏమైనా ఉన్నదా అంటే!!! ఏమీ లేదనే చెప్పాలి. ధనాన్ని సంపాదిస్తున్నాడు. కానీ ధనం అనేది నరకాన్ని తప్పించదు. దేవుని సంపాదించి పెట్టదు.

ఒకనికి కలిమి విస్తరించుట జీవమునకు కారణం కాదని బైబిల్ ఎప్పుడో చెప్పేసిందని గ్రహించాలి.

## చర్మాంశనీయము.

1. జ్యోతిష శాస్త్రము అతి పురాతన మైనది, మూఢనమ్మకము దీనిలో ఎంత మాత్రము నిజము లేదు.

**1)జ్యోతిష్యులు బబులోనులో కోకొల్లలు:**

**దానియేలు. 22:10. కాగా రాజు తాను కనిన కలలను తెలియ చెప్పుటకై శకున గాండ్రను, గారడీ విద్య గల వానిని,మాంత్రికులను, కల్దీయులను పిలువనంపుడని ఆజ్ఞ ఇయ్యగా వారు వచ్చి రాజు సముఖమున నిలిచిరి**

**10 వ. అందుకు కల్దీయులు ఈలాగు ప్రత్యుత్తరమిచ్చిరి. భూమిమీద ఏ మనుష్యుడు రాజు అడిగిన సంగతి చెప్పజాలడు.**

**2) భవిష్యత్ తెలుసుకోవడానికి జ్యోతిష్యుల దగ్గరకు వెళ్లడం వెర్రితనము.**

**యెషయ.47:11-13. కీడు నీ మీదకు వచ్చును, నీవు మంత్రించి దాని పోగొట్టుకొన జాలవు. ఆ కీడు నీ మీద పడును. దాని నివారించుటకై నీవు ప్రాయశ్చిత్తం చేయజాలవు.**

**1కొరింథి: 1:20.ఈ లోక జ్ఞానమును దేవుడు వెర్రితనముగా చేసి యున్నాడు. (1కొరింథి.3:19 గమనించండి)**

**3.మానవుడు తాను వెదకి తెలుసుకోవాలని అనుకున్న దాన్ని కనిపెట్టలేక పోయాడు.**

**ప్రసంగి: 6:12. నీడవలే తమ దినములన్నియు వ్యర్థముగా గడుపుకొను మనుష్యులు బ్రతుకునందు ఏది వారికి క్షేమకరమైనదో ఎవరికి తెలియును.**

**ప్రసంగి. 8:17సూర్యుని క్రింద జరుగు క్రియలు (జ్యోతిష్యం ద్వారా) మనుష్యులు కనుగొనుట లేదనియు, కనుగొనవలెనని నరులు ఎంత ప్రయత్నించినను వారు కనుగొనుట లేదనియు, దాని తెలుసుకొనవలెనని జ్ఞానులు(జ్యోతిష్యులు) పూనుకొనినను వారైనను కనుగొనజాలరని నేను తెలుసుకొంటిని**

**4.కాలాలు,సమయాలు నిర్ణయించడం మానవుని పనికాదు.**

**అపో॥కా॥ 1:7. కాలమును, సమయమును, తండ్రి తన సాధీనమందుంచుకొనియున్నాడు. వాటిని తెలుసుకొనుట మీ పని కాదు**

**దానియేలు: 2:21,22 ఆయన కాలములను, సమయములను మార్చువాడైయున్న రోజులను త్రోసివేయుచు నియమించుచూఉన్నాడు**

**5.చరిత్ర గతులు, రాజకీయ మార్పులు దేవుని ఆధీనములో ఉన్నాయి.**

**దానియేలు : 4:26. సర్వోన్నతుడైన దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియై యున్నాడని, తానెవరికి దానిననుగ్రహించంప నిశ్చయించునో దానిననుగ్రహించును.**

**1 సమూయేలు: 2:6,8వ.జనులను సజీవులు గాను,మృతులుగాను చేయువాడు యెహోవాయే, పాతాళమునకు పంపుచూ,అందులోనుండి రప్పించువాడు ఆయనే.**

**యిర్మియా 27:5. అధిక బలము చేతను, చాచిన బాహువుచేతను భూమి మీద ఉన్న నరులను,జంతువులను నేను సృజించి ఎవరికిచ్చిన నాకు న్యాయమని తోచునో వారికే ఇచ్చుచున్నాను.**

**6.రేపు ఏమి సంభవించునో ఏ మానవుడికీ తెలియదు.**

**యాకోబు 4:14. రేపేమి సంభవించునో మీకు తెలియదు, మీ జీవమేపాటిది. (మత్తయి6:34)**

**యోబు 7:7. నాజీవము వట్టి ఊపిరియే.**

**కీర్తన 39:5. నీ సన్నిధిని నా ఆయుష్కాలము లేనట్టే యున్నది.**

**కీర్తన 102:5. పొగ ఎగిరిపోవునట్టుగా నా దినములు తరిగిపోవుచున్నది.**

**(కీర్తన144:4,/1 పేతురు 1:24/ సామెతలు 27:1)**

## <u>ముగింపు</u>

జ్యోతిష శాస్త్రాన్ని మూర్ఖముగా అనుసరిస్తున్న వారికి, జ్యోతిష శాస్త్రానికి బైబిల్ విసురుతున్న సవాలు.

**యోబు: 12:10. జీవరాశుల ప్రాణములు,మనుష్యులందరి ఆత్మలు ఆయన వశమున ఉన్నవి.**

**అపో॥కా॥ 1:7. కాలమును, సమయమును, తండ్రి తన సాధీనమందుంచుకొనియున్నాడు.**

<u>ప్రసంగి: 6:12</u>. **నీడవలే తమ దినములన్నియు వ్యర్థముగా గడుపుకొను మనుష్యులు బ్రతుకునందు ఏది వారికి క్షేమకరమైనదో ఎవరికి తెలియును.**

విజ్ఞులయిన వారు ఆలోచించవలసిన విషయాలు ఇవి. భవిష్యత్‌ని గురించి చెప్పి అమాయకులను మోసగిస్తున్న మనిషి ఈ లోకంలో అదృష్టమును గురించి మాయమాటలు చెపుతున్నాడని , వీటి వలన ఈ జీవితానంతరం కలుగు నరకము నుండి తప్పించలేడని గ్రహించాలి. దెయ్యంచేతిలో కీలు బొమ్మగా మారడానికి మానవుడు ఇష్టపడుతున్నాడు గానీ, దేవుడు చెప్పే సర్వసత్యాన్ని ఆలోచించడానికి ఇష్టపడక పోవడం చాలా దురదృష్టకరమైన విషయం. దేవుని పోలికగా సృష్టించబడిన మానవుడు దెయ్యం చేతిలో కీలుబొమ్మగా మారు జ్యోతిష్యమనే పేరుతో మోసం చేస్తూ దేవుని స్థానాన్ని ఆక్రమించాలని చూస్తున్నాడు. బైబిల్‌లో దేవుడు వ్రాయించిన ఒక భయంకరమైన నిజం చదవండి.

<u>2 థెస్సలోనిక 2:7</u>. **ధర్మవిరోధ సంభంధమైన మర్మము ఇప్పటికే క్రియ చేయుచున్నది.**

<u>యాకోబు. 3: 15</u>. **ఇది దెయ్యాల జ్ఞానము.**

<u>2 కొరింథి.4:4.</u> **క్రీస్తు మహిమను కనపరచు సువార్త ప్రకాశమానము లోకములోఉన్న వారికి ప్రకాశించకుండునట్లు ఈ యుగ సంభంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్రాలకు గ్రుడ్డితనము కలుగ చేసెను.**

సర్వాంతర్యామియైన మహాదేవుడు, భూమికి, ఆకాశములకు ఏకైక ప్రభువు, భూత,వర్తమాన,భవిష్యత్ కాలములలో సార్వభౌమాధికారియైన దేవుడు చెప్పినదే భూమిమీద ఇంతవరకు జరిగినది. జరుగుతోంది. జరుగబోతుంది........

**<u>ఆమేన్</u>**

# క్రైస్తవ జ్యోతిష్యులు

## బైబిల్ వర్సస్ జ్యోతిష శాస్త్రం

లోకంలో క్రైస్తవేతరులలో జ్యోతిష్యులు ఉన్నారు, మరి క్రైస్తవుల మధ్యలేరా? అపవాది అన్యులనే కాదు క్రైస్తవులను మరి భయంకరంగా మోసం చేస్తున్నాడు. క్రైస్తవేతరుల మధ్య జ్యోతిష్యులు తెలియక దేవునికి విరోధంగా బ్రతుకుతున్నారు. క్రైస్తవుల మధ్య ఉన్న దొంగ జ్యోతిష్యులు దేవుని గురించి తెలిసే వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, ఎదుటి వారిని విశ్వాసం నుండి తప్పించి అనేక మంది జీవితాలను నాశనం చేస్తున్నారు. దేవుని పిలుపును అందుకొని దేవుని సేవ చేసేవారు ఒక రకం అయితే, ఏ పనీ లేక లోకంలో బ్రతకలేక సేవకుల అవతారమెత్తి ధనం కోసం క్రైస్తవులను మభ్యపెట్టేరకం మరొక రకం. ప్రవచనాలు,స్వస్థతలు పేరున వీరు చేయని ఘోర కార్యక్రమాలు లేవు. దేవుని రాజ్యాన్ని నాశనం చేయడం వీరి ప్రధాన కర్తవ్యం. వీళ్లు డైరెక్టుగా క్రైస్తవులను నాశనం చేయరు. బోధకుల వేషం వేసుకుని బైబిల్ చదవని అమాయకులయిన క్రైస్తవులను నిర్ధాక్షణీయంగా ఆత్మీయంగా చంపేస్తుంటారు.

**2కొరింథి. 11:13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొను వారైయుండి దొంగ అపొస్తలులును,మోసగాండ్రగు పని వారునైయున్నారు , ఇది ఆశ్చర్యం కాదు, సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు.**

వీరు దేవుని ప్రజలను రక్షణ పొందిన వారిని కనికరించరు. వారి స్వార్థం కోసం దేవుని వాక్యాన్ని ఎలాగయినా మారుస్తారు. రక్షణను గురించి చెప్పరు. సోది చెపుతుంటారు, ప్రవచనాలు చెప్పి భయపెడతారు. ప్రవచన వరం ఉన్నదని అబద్దాలు చెపుతారు, స్వస్థతా వరం ఉన్నదని అబద్దాలు నమ్మిస్తారు. దేవుని వాక్యం మీద నుండి మనస్సును మళ్లిస్తారు. తుదకు భక్తి ముసుగులో నరకానికి తీసుకెళతారు. క్రీస్తు సిలువలో చేసిన త్యాగాన్ని నిరుపయోగం చేస్తారు. వీరు ఎవరో కాదు. పాస్టర్లే. పాస్టర్ల వేషం ధరించుకున్న అబద్ధ బోధకులు. వీరిని గురించి యేసు క్రీస్తు ముందుగానే చెప్పాడు.

**యోహాను. 16:2. మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొనుకాలము వచ్చుచున్నది.**

ఇలాంటి వారు స్వస్థతా ప్రార్థనలు చేస్తానంటారు,దొంగ సాక్ష్యములు చెపుతారు. దేవుడు మాట్లాడాడని అబద్ధం చెప్పి దైవదూషన చేయుటకు వెనుకాడరు. వీరిని గురించి బైబిల్ ముందే చెప్పింది. కొంత మంది తాము ప్రవక్తలమంటారు, కొంతమంది అపోస్తలులమంటారు. వాక్యం తెలియని క్రైస్తవులను నిర్ధాక్షణీయంగా మోసం చేస్తుంటారు. అందుకే ఎవరి ఆత్మను వారే రక్షించుకునే రోజులు రావాలి. ఎఫెసు సంఘంలో క్రైస్తవులు తెలివైన వారు. దొంగ బోధకులను పట్టుకున్నారు. గమనించండి.

**ప్రకటన 2:2అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్దీకులని నీవు కనుగొంటివి.**

అపోస్తలులు అంటే ఆది సంఘస్థాపకులు క్రీస్తుచేత నియమించబడినవారు. ఈ రోజున ప్రతి ఒక్కడు నేనే అపోస్తలుడిని అని ప్రకటించుకుంటున్నాడు. క్రొత్త నిబంధనలో ప్రవక్తలు లేరు, అపోస్తలులు లేరు. ఈ కాలంలో సేవకులు అని పిలువబడుచున్నారు. అపోస్తలులు అని చెప్పుకునేవారు రెండు లక్షణములు కలిగి యుండాలి అని బైబిల్ తెలియజేస్తుంది.

1. యేసుక్రీస్తు ని చూచి ఉండాలి.

**అపో.కా. 1: 21,22. యోహాను బాప్తీస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మన యొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయూ మనతో కలిసియున్న వీరిలో ఒకడు మనతో కూడా ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట అవశ్యమని చెప్పెను.** (23

వచనమును గమనించండి.)

**2. అపోస్తలుల చిహ్నములు కలిగియుండాలి.**

**2 కొరింథి. 12:12. సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుట వలన అపోస్తలునియొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనపరచబడెను.**

మరి ఇప్పుడు అపోస్తలులు పై లక్షణాలు కలిగి యున్నారా? ఎప్పుడో సూచక క్రియలు చేశాము అంటారు. ఇప్పుడు చెయ్యమంటే చెయ్యలేరు. కొంతమందిని అమాయకులను వంతలు పాడించుకుంటూ దేవుని జనాంగాన్ని నాశనం చేస్తున్నారు. ఈ రకమైన మోసగాళ్లు ఇప్పుడే కాదు ఆనాడు ఉన్నారు. ఎఫెసు సంఘము ఈ మోసగాళ్లను కనిపెట్టి ఉన్నది. అందుకే దేవుడు మెచ్చుకుంటున్నాడు.

**ప్రకటన 2:2 అపోస్తలులు కాకయే తాము అపోస్తలుల మని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్దీకులని నీవు కనుగొంటివి.**

ప్రవక్తలు నేడు ఉన్నారా?

**హెబ్రీ 1:1 పూర్వకాలమున నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను.**

ఈనాడు ప్రవక్తలు లేరు అని దేవుని వాక్యం స్పష్టంగా తెలియజేస్తుంది. మరి ఈనాడు ప్రవక్తలు అని పేరు పెట్టుకుంటున్నవారు బైబిల్ చదవరా? వీరు వాక్యాన్ని అర్థం చేసుకోరా? ఈ కాలంలో అపోస్తలులు లేరు, ప్రవక్తలు లేరు. వాక్యమే సుప్రీమ్. ఎవరయినను రక్షణ పొందాలన్నా, స్వస్థత పొందాలన్నా దేవుని వాక్యము ద్వారానే జరుగుతుంది. వినుట వలన విశ్వాసము కలుగును, అది క్రీస్తును గూర్చిన మాట వలన.

## ఆధునిక క్రైస్తవుల విధి

**యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలులోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**2 కొరింథి. 11:13-15. ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలులవేషముధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**1. తిమోతి. 4: 1,2 అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**యాకోబు 3:15. ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

**యోహాను 16:2. వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదరు; మిమ్మును చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొనుకాలము వచ్చుచున్నది.**

ఎవరి ఆత్మలకు వారే ఉత్తరవాదులు, క్రైస్తవ్యమా ఏమి వింటున్నామో, దేనిని ఆచరిస్తున్నామో వాక్యపు వెలుగులో పరీక్షించుకోవడం తప్పని సరి. లేకపోతే

కలిగే ఆత్మసంభందమైన అనర్ధాన్ని ఈ లోకంలో కరెన్సీ పూర్తిచేయలేదు, రక్షించలేదు..........

# దేవదూతలు మనుష్యకుమార్తెలను పెళ్ళిళ్లు చేసుకున్నారా?

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

**ఆది : 6:1-6**

**నరులు భూమి మీద విస్తరింపనారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినప్పుడు, దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కని వారని చూచి వారందరిలో తమకు మనస్సు వచ్చిన స్త్రీలను వివాహంచేసికొనిరి. అప్పుడు యెహోవా-నాఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు. వారుతమ అక్రమ విషయంలో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూట ఇరువదియేండ్లు అగుననెను. ఆ దినములలో నెఫీలీలను వారు భూమి మీదనుండిరి. తరువాతను ఉండిరి. దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారు పిల్లలను కనిరి, పూర్వకాలమందు పేరుపొదిన శూరులు వీరే. నరుల చెడుతనము భూమి మీదగొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలం చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

బైబిల్‌లో ఈ సంఘటన క్రైస్తవుల మధ్య వివాదస్పద సబ్జెక్టుగా మారింది. అనేకమంది బోధకులు సందర్భాలను అర్థం చేసుకోకుండా దేవునికుమారులంటే దేవదూతలని, మనుష్య కుమార్తెలంటే మానవులని, దేవదూతలకి, మనుషులకి పెళ్ళిళ్ళు చేస్తున్నారు. పూర్వకాలం నుండి గమనిస్తే జంతువులకు మనుషులకు పెళ్ళిళ్ళు చేసిన సంఘటనలున్నాయి, దెయ్యాలకు మనుషులకు పెళ్ళిళ్లు చేశారు, దేవతలకు, రాక్షసులకు పెళ్ళిళ్ళు చేశారు. ఇలా విచిత్రమైన పెళ్ళిళ్ళు ఇతహాసాలలో సందర్భాన్ని బట్టి చేసిన సంఘటనలు ఉన్నాయి. లాభం ఉందంటే మనుషులకి ప్రకృతిలో దేనితోనైనా పెళ్ళిళ్ళు జరిపే సంస్కృతి ఉన్న భూమి మీద క్రైస్తవులలో కూడా విచిత్ర వివాహాలు చేసే పెళ్ళిళ్ళ పేరయ్యలు బయలుదేరారు. వారు చేసిన పెళ్ళే దేవదూతలకు, మానవస్త్రీలకు జరిగిన పెళ్ళి. ఇది లేఖనాల సమర్థనీయంకాదు. బైబిల్ అలా బోధించలేదు.

బైబిల్ అలంకార రూపంలో వ్రాయబడినది. దీనిని **"యాంత్రోమార్ఫిజమ్"** అంటారు. పామరులకు సైతం అర్థం అయ్యేరీతిలో బైబిల్ వ్రాయబినది. ఈ బైబిల్‌లో ఉన్న జ్ఞానం సులువుగా అర్థం కావాలనే దేవుడు ఇలా వ్రాయించాడు. యేసుక్రీస్తు గొర్రెపిల్లతో పోల్చబడ్డాడు, గొర్రెపిల్ల కాదు, అటువంటి లక్షణాలు ఉన్నవాడని అర్థం. అపవాది ఘట సర్పంతో పోల్చబడ్డాడు నిజంగా ఘటసర్పం కాదు. అటువంటి లక్షణాలు కల్గినవాడు అని అర్థం గుణలక్షణాలను పోల్చి చెప్పడాన్ని యాంత్రోమార్ఫిజం అంటారు.

ప్రకటన గ్రంథంలో నలుగురు స్త్రీల వర్ణన వ్రాయబడియున్నది.

**<u>1.యెజబేలు :</u>** సంఘంలో ప్రవేశించిన తప్పుడు బోధలకు సూచన (ప్రకటన :2:20-23)

**<u>2.సూర్యుని ధరించుకొనిన స్త్రీ</u>** : ప్రకటన : 12వ అధ్యాయము ఇశ్రాయేలు జవాంగంనకు, శిశువు క్రీస్తుకి సూచన

**<u>3.వేశ్య</u>** : ప్రకటన 17వ అధ్యాయము - తప్పుడు మతానికి సూచన.

**4. పెండ్లి కుమార్తె ప్రకటన :** 19:6, 21:2 సంఘానికి సూచన సంఘం - వధువుక్రీస్తు పెండ్లికుమారుడు

స్త్రీలను గురించి వర్ణించడంలో అర్థం గుణలక్షణాలను తెలుసుకోవాలని, యేసుక్రీస్తు సులువుగా అర్థం చేసుకోవటానికి అనేక ఉపమానాలను బోధించాడు. సందర్భాన్నిబట్టి దేవుని రాజ్యమర్మాలు ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని రక్షణ పొందాలి, దేవుని కోసం బ్రతకాలి, దేవుని రాజ్యంలో అడుగుపెట్టాలి



ఆత్మీయ జీవితాన్ని కట్టుకోవటంలో జాగ్రత్తలు పాటించాలి. దేవుని ఏర్పాటును అర్థం చేసుకోవాలి.

పోల్చి చెప్పటం. అలాగే బైబిల్ అలంకార రూపంలో వ్రాయబడినది. పరిస్థితులనుబట్టి, సందర్భాన్ని బట్టి భావాన్ని అర్థం చేసుకోవాలి. బైబిల్‌లో Negative, Positive words ఉన్నాయి. అలాగని బైబిల్‌కి బైబిల్ వ్యతిరేకము కాదు. సందర్భాన్ని బట్టి అర్థ చేసుకోవాలి. ఉదా: దేవుడ్ని చూచి బ్రతికిన నరుడు లేడు అని ఉన్నది అలాగే అబ్రహాం దేవుని చూసెను అని ఉన్నది. అలాగని బైబిల్ చెప్పింది పొరపాటా ? మత్తయి 10-5,6లలో శిష్యుల్ని నశించుచున్న ఇశ్రాయేలీయుల యొద్దవేగాని అన్యజనుల మార్గంలోనికి వెళ్ళకూడదని చెప్పాడు. మత్తయి 28 అధ్యాయంలో సర్వసృష్టికి వెళ్ళి సువార్తను ప్రకటించమని చెప్పాడు. యేసుక్రీస్తు శిష్యులతో రెండు రకాలుగా ఎందుకు మాట్లాడాడు ? అంటే సందర్భాన్ని అర్థం చేసుకోవాలి.

దేవుని కుమారులు మనుష్యుల కుమార్తెలను పెళ్ళి చేసుకుంటే వారికి కలిగిన సంతతి నెఫిలీలు అని పిలువబడ్డారు. నెఫెలీలు అంటే హెబ్రీభాషలో బలాఢ్యులు, దీర్ఘ దేహులు అని అర్థం. ఈ సంతతి జల ప్రళయంలో నశించిపోయారు. అయినా సంఖ్యాకాండంలో నెఫిలీలు కన్పిస్తారు. వీళ్ళ ఆదికాండం 6:1-6 లో ఉన్న నెఫిలీలా? అంటే కాదు బలాఢ్యులు, దీర్ఘదేహం గలవాడు నెఫిలీ అనే హీబ్రూ పదము బలమైన జంతువులకు, దేవదారువంటి బలమైన వృక్షాలకు కూడా వాడబడినది. సందర్భాన్ని అర్థం చేసుకుంటే అన్నీ అర్థమవుతాయి. ఆదికాండం 6:1-6 లో ఉన్నవారు నశించిపోయారు జలప్రళయం తర్వాత ఏ మానవుడు బ్రతకలేదు. నోవహు కుటుంబం తప్ప. కానీ యెహోషువ పంపించిన వేగులవారికి కన్పించిన నెఫెలీలు వేరు.

## దేవుని కుమారులు ఎవరు ?

దేవదూతలు దేవుని కుమారులా ? కాదు. దేవుని పిల్లలకు సేవ చేయడానికి దేవుడు ఏర్పాటు చేసిన సేవకులు. దేవుని చిత్తాన్ని నెరవేర్చు ఆత్మలు.

**<u>హెబ్రీ 1 : 14</u> వీరు (దూతలు) రక్షణ అను స్వాస్థ్యం పొందబోవువారికి సేవ చేయుటకు పంపబడిన సేవకులైన ఆత్మలు**

ఆది 19:1తండ్రి చిత్తాన్ని నెరవేర్చాలి, సొదోమాని అగ్నిచేత కాల్చి, లోతు కుటుంబాన్ని కాపాడాలి. ఇది దూతల బాధ్యత అపొ॥కా 27:23ప్రకారం ఎవరైతే దేవుని పనిచేస్తారో ఆయనదూత వారిని కాపాడాలి.

ఆదికాండం 6వ అధ్యాయంలో ఉన్న ఈ సంఘటనకు సంభందించి దేవదూతలే ఇక్కడ వ్రాయబడిన దేవుని కుమారులు అని చెప్పటానికి ఏ ఆధారం లేదు. మరి దేవదూతలు ఆకాశంలో సంచరిస్తూ భూమిమీద స్త్రీలు అందమైన వారని చూచి దిగివచ్చి పెళ్ళిళ్ళు చేసుకొని, సంసారం చేసి, పిల్లల్ని కన్నారని వీళ్ళు ఎలా బోధిస్తున్నారు? బైబిల్ ప్రశ్నకు బైబిల్ మాత్రమే సమాధానం చెప్పాలి. మనిషి స్వంత మాటలు చెప్పకూడదు. దేవుని గ్రంథంలో ఒకమాటను కలపటానికి, ఒకమాటను తీసివేయటానికి ఎవరికీ అధికారం లేదు.

## ఆత్మల (దేవదూతల) స్థితి

**లూకా 20:28-36**

**ఈలోకపుజనులు పెండ్లి చేసుకొందురుగాని, పెండ్లికీయబడుదురు గాని పరమున మృతుల పునరుత్థానమును పొందుటకు యోగ్యులని ఎంచబడినవారు పెండ్లి చేసికొనరు పెండ్లికీయబడరు. వారు పునరుత్థానంలో పాలివారై యుండి దేవదూతల సమానులును, దేవుని కుమారులునై యుందురు.**

**మత్తయి : 22:24-30**

**29, మీరు లేఖనములను, దేవునిశక్తిని ఎరుగక పొరబడుచున్నారు. పునరుత్థానమందు పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు. పరలోకముందున్న దూతలవలెనుందురు.**

పరలోకంలో వున్నదేవదూతలకు పెళ్ళిళ్ళు చేసుకొనే పరిస్థితిలేదు అని యేసుప్రభువే చెప్తుంటే మరి క్రైస్తవ పెళ్ళిళ్ళ పేరయ్యలు ఏకారణంచేత దేవదూతలను తీసికొచ్చి భూమి మీద వున్న నరుల కుమార్తెలతో పెళ్ళిళ్ళు చేస్తున్నారో వారికే తెలియాలి. దేవదూతలకు శరీర కోర్కెలు వుంటే దేవుని సన్నిధి పరలోకం అనబడదు. పరలోకంలో స్వర్గంలో లాగ

రంభ, ఊర్వశి మేనక, తిలోత్తమ వంటి నాట్యగత్తెలు వేశ్యలు వుండరు. పరిశుద్ధుడై వున్న దేవుని సన్నిధి పరలోకం దేవదూతలు దేవుని చిత్తాన్ని నెనవేర్చుటకు ఏర్పాటు చేయబడినవాళ్ళు వీళ్ళు ఆయా కాలంలో దేవుని ఆజ్ఞలను నెరవేర్చటానికి భూమిమీదకు వచ్చారు. ఏ సందర్భంలోనూ పెళ్ళిళ్ళు చేసుకున్నట్లు లేదు. దూతలలో భార్యాభర్తలైన దూతలు ఉన్నట్లు ఏ గ్రంధంలోనూలేదు. వీరు పెళ్ళిళ్ళు చేసుకొనరు, పెండ్లికియ్యబడరు (మత్తయి 22:30)

యోబు 1:6లో దేవదూతలు దేవుని కుమారులు అని ఉన్నది. ఇది తర్జుమా పొరపాటు మాత్రమే. దేవుని యాజకులును కూడా దేవదూతలు అని బైబిల్ చెపుతుంది.

మలాకి 2:7 యాజకులు సైన్యములకు అధిపతియగు యెహోవా దూతలు గనుక జనులు వారినోట ధర్మశాస్త్ర విధులను నేర్చుకొందురు.

## దేవుని కుమారులు ఎవరు? నరుల కుమార్తెలు ఎవరు ??

**లూకా 3:37 కయినాను ఎనోషుకు, ఎనోషు షేతుకు, షేతు ఆదాముకు, ఆదాము దేవునికి కుమారుడు.**

**1కొరింథి 11:7-9 పురుషుడైతే దేవుని పోలికయు మహిమనైయున్నాడు గనుక తలమీద ముసుగు వేసుకొనకూడదు గాని స్త్రీ, పురుషిన మహిమయైయున్నది. ఏలయనగా స్త్రీ, పురుషుని నుండి కలిగెనేగాని పురుషుడు స్త్రీ నుండి కలగలేదు. మరియు స్త్రీ పురుషుని కొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టించబడలేదు.**

**రోమా 8:14 దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు.**

**ఆది 2:23 అప్పుడు ఆదాము ఇట్లనెను. నాయెముకలలో ఒక యెముక నామాంసములో మాంసము ఇది నరునిలో నుండి తీయబడెను గనుక నారి అనబడును.**

**1కొరింథి 11:7 పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునైయున్నాడు. గనుక తలమీద ముసుగు వేసుకొనకూడదు గాని స్త్రీ పురుషుని యొక్క మహిమయై యున్నది.**

**హవ్వ అపవాదిచేత నడిపించబడి దేవుని బిడ్డగా అధికారం పోగొట్టుకుంది. ఆది 5:25 మెతూషెల నూట ఎనుబది యేడేండ్లు బదికి లెమెకును కనెను.**

షేతు కుమారులు దేవుని కుమారులుగా అధికారం పొందినవాళ్ళు. నరుల కుమార్తెలు ఎవరంటె కయీను సంతతి.

**ఆది 4:16 అప్పుడు కయీను యెహోవా సన్నిధిలోనుండి బయలుదేరివెళ్ళి ఏదేనుకు తూర్పు దిక్కున నోదు దేశంలో కాపురముండెను.**

## కయీనుకు భార్య ఎక్కడ నుండి వచ్చింది ?

ఆదాము, హవ్వలకి మొదటి కుమారుడైన కయీనుకు నోదు దేశంలో భార్య ఉన్నది అంటే అంతకుముందే జనం విస్తరించి వుండాలి. ఆదాము కంటె ముందు మరొక జనం సృష్టించబడి వుండాలి. లేకపోతే ఆదాము, హవ్వలకి తొలిబిడ్డ కయీను అయితే మరొక స్త్రీ కయీను కోసం ఎక్కడనుండి వచ్చింది అనేది ఈనాటి క్రైస్తవులకు అర్థం కాని ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం కావాలంటే సందర్భాలను అర్తం చేసుకోవాలి.

ఆదికాండం నుండి ద్వితియోపదేశకాండం వరకు పంచగ్రంథులు అంటారు. ఈ పంచగ్రంథాలను మోషే వ్రాశాడు.

**నిర్గమ 17:14 అప్పుడు యెహోనా మోషేతో నిట్లనెను - నేను అమాలేకీయుల పేరు ఆకాశము క్రిందనుండ కుండ బొత్తిగా తుడిచివేయుదును గనుక జ్ఞాపకార్థముగా గ్రంథములో దీనివ్రాసి యెహోషువాకు వినిపించుము.**

**నిర్గమ 24:4 మరియు మోషే యెహోవా మాటలన్నిటిని వ్రాసి ఉదయమందు లేచి ఆకొండ దిగువను బలిపీఠమును ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల చొప్పున పండ్రెండు స్థంభములు కట్టి.**

**నిర్గమ 34:27 మరియు యెహోవా మోషేతో ఇట్లనెను. ఈవాక్యములను వ్రాసికొనుము ఏలయనగా ఈ వాక్యములను బట్టి నేను నీతోను ఇశ్రాయేలీయులతోను నిబంధన చేసియున్నాను.**

**సంఖ్యా 33:2 మోషే యెహోవా సెలవిచ్చిన ప్రకారము, వారి ప్రయాణములను బట్టి వారి సంచారక్రమములను వ్రాసెను. వారి సంచార క్రమముల ప్రకారము వారి ప్రయాణములు ఇవి.**

**1 రాజులు 2:3 నీ దేవుడైన యెహోవా అప్పగించినదానిని కాపాడి, ఆయన మార్గముల ననుసరించిన యెడల నీవు ఏ పని పూనుకొనినను ఎక్కడ తిరిగినను అన్నిటిలో వివేకముగా నడుచుకొందువు. మోషే ధర్మ శాస్త్రములో వ్రాయబడియున్న దేవుని కట్టడలను ఆయన నియమించిన ధర్మమంతటిని ఆయన న్యాయవిధులను శాసనములను గైకొనుము.**

ఈ గ్రంథాలను క్రీ.పూ. 1446 – 1406 మధ్యకాలంలో మోషే వ్రాశాడు. మోషే నిర్గమకాండంలో పుట్టాడు. ఆది కాండాన్ని గురించి వ్రాస్తున్నాడు.

**ఆదికాండం 4:16 అప్పుడు కయీను యెహోవా సన్నిధిలో నుండి బయలుదేరి వెళ్లి ఏథేనుకు తూర్పు దిక్కున నోదు దేశములో కాపురముండెను.**

కయీను పారిపోయినప్పుడు ఆ ప్రదేశం శూన్యము. మోషే ఆదికాండం వ్రాసే సమయానికి నోదు దేశం ఏర్పడింది. ఆరోజులలో మానవాళి దాదాపువెయ్యి సంవత్సరాలు బ్రతికారు. 5 సం॥ల కాలంలోనే ఖాళీ ప్రదేశాలు మనుషులతో నిండుతున్నాయి. మరి వేల సం॥ల కాలంలో నోదు దేశం, ఏర్పడదా ? మోషే వ్రాసే సమయాన్ని ఇక్కడ ఆలోచించాలి. ఆది 5వ అధ్యాయంలో ఈ విషయాలు వ్రాయబడి వున్నాయి. ఆదాము 130 సం॥ల వయస్సులో షేతును కన్నాడు. ఆదాము 930 సం॥లు బ్రదికాడు. (ఆది 5:5) షేతు 105 యేండ్లు వయస్సులో ఎనోషును కన్నాడు. షేతు బ్రతికిన దినములు 912 సం॥లు ఎనోషు 905 సం॥లు బ్రతికాడు. కాయీనాను 840 సం॥లు, మహలలేలు 895, యెరెదు 960, హనోకు 365, మెతూషెల 969, లెమెకు 777 సం॥లు బ్రతికెను. ఇన్ని సం॥లు బ్రతికినప్పుడు ఎంతమంది పిల్లల్ని కనివుంటారు. ?

ఈరోజు లోకంలో 20 సం॥లకే ఒకవ్యక్తి వివాహం చేస్తే 21 సం॥లో ఒక బిడ్డను కంటున్నాడు. 22 సం॥లో ఇంకొక బిడ్డను కంటున్నాడు. ఇలా ప్రతి సం॥నికి ఒక బిడ్డ చొప్పున కనవచ్చు. పుట్టిన బిడ్డ 20 సం॥లు వచ్చేసరికి పెళ్ళి చేస్తే తండ్రికి 40 సం॥ల వయస్సులో బిడ్డ మరొక బిడ్డను కనవచ్చు. ఒక 50 సం॥ల కాలానికే వేలల్లో సంతానాన్ని కనగలిగిన అవకాశం వున్నప్పుడు 1000 సం॥ల కాలంలో ఎన్ని లక్షలమందిని వారు కని వుంటారు? ఆ విధంగా వ్యాప్తిచెందిన జనాగంలో కయీను ఒక స్త్రీని పెళ్ళి చేసుకున్నాడు. పైగా పాతనిబంధన కాలంలో బహు భార్యత్వం వున్నట్లు ఆది : 30:1 లో వ్రాయబడివున్నది. ఆదికాండం 5వ అధ్యాయంలో ఆదాము దేవుని పోలిక. షేతు కాలంలో యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభం అయినది కాబట్టి షేతు సంతతి దేవుని కుమారులుగా పిలవబడ్డారు. కాబట్టి ఆదికాండం 6వ అధ్యాంలో వ్రాయబడి దేవుని కుమారులు దేవదూతలు కారు. షేతు సంతతి నరుల కుమార్తెలు కయీను సంతతి.

**ముగింపు**

క్రైస్తవేతరులు జంతువులకు, పక్షులకు, సూర్యునికి, చంద్రుడికి, మనుషులకి, వృక్షాలకి పెళ్ళిళ్ళు చేస్తుంటే క్రైస్తవులు దేవదూతలకు, మనుషులకు పెళ్ళిళ్ళు చేయటం ఎంత వరకు న్యాయమో ఆలోచించండి.

@@@

# యేసు బాల్యము ఎక్కడ?

By Rev.Dr. K.Noah. Director, Word Bible College

పాత నిబంధన గ్రంధములో ఆనాటి ప్రజల మధ్య దేవునికి విరోధమైన జ్ఞానాన్ని బోధించి దేవుని పోలిక చొప్పున సృష్టింపబడిన నరులను దేవునికి శత్రువులుగా మార్చి పరిశుద్ధులుగా బ్రతకవలసిన దేవుని జనాంగాన్ని వ్యభిచారులుగా మార్చి దేవునికోసం బ్రతకవలసిన ఆనాటి ప్రజలను లోకంకోసం బ్రతికేవిధంగా ప్రేరేపించి ప్రజల మధ్య కార్చిచ్చు రగిలించి కన్నతండ్రియైన దేవుడు తన చేతులతో, తన పిల్లలను తానే చంపుకొనే భయంకరమై యున్న దుస్థితిలోనికి దేవుని నడిపించి మానవాళిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆ తండ్రికి కడుపుకోతను మిగిల్చి ఈ లోకంలో వీరవిహారం చేస్తూ వున్న దెయ్యం యొక్క తంత్రం ఈనాటి క్రైస్తవులను ఎంత మాయ చేస్తున్నదో ఆలోచన చేస్తే ఆశ్చర్యం కలుగుతున్నది. భక్తుడి వేషం వేసుకొని మతం ముసుగులో మారణహోమాలు సృష్టిస్తువున్న పిశాచి వికృత స్వరూపం మానవాళికి కనబడకుండ వారి మనోనేత్రాలకు గ్రుడ్డితనం కలుగజేసి నీతిపరిచారకుడు వేషం ధరించుకొని, మానవకోటిని సమూలంగా నాశనం చేస్తున్న పైశాచిక, వికృత కరాళ నృత్యాలు దేవుని పిల్లలకు అర్థం కాకపోవటం చాలా విచిత్రంగా అనిపిస్తుంది.

సృష్టికర్తయైయున్న సర్వాధికారియైన దేవుడైయున్న యేసుక్రీస్తు దగ్గరకు వచ్చి (మత్తయి - 4వ అధ్యాయం) తనకు నమస్కారం చేయమంటున్న దెయ్యం యొక్క వికృతమైన ప్రకృతి విరుద్ధమైవున్న కోరికలను బట్టి దెయ్యం ఏమి కోరుకుంటుందో అర్థం చేసుకోవచ్చు, దీనిలో వున్న రహస్యం ఏమిటంటే దెయ్యం తన ఉనికిని, తన రూపాన్ని కనిపించనీయకుండా మర్మయుక్తముగా, ఏ బైబిలునైతే క్రైస్తవులు విశ్వసించారో ఆ బైబిలునే అర్థం కానీయకుండా చేసి యేసుక్రీస్తు బోధించిన రక్షణమార్గం అర్థం కానీయకుండా చేసి తన ఉద్దేశ్యాన్ని నెరవేర్చుకోవటమే.

దేవుడు మాట్లాడని మాటలను, సిద్ధాంతాలుగా బోధిస్తూ ఒకే బైబిలును అనుసరిస్తూ వున్న క్రైస్తవులు ఒకటిగా ఉండకుండా చేయటం, దేవుని వాక్యం మీద సందేహం కల్పించటం, నామకార్థజీవితాన్ని జీవించటానికి క్రైస్తవులను పురికొల్పటం అపవాది యొక్క నిత్యకృత్యము. 2009 సం॥ల క్రితం పిశాచిక బంధహస్తాలలో నలిగిపోతూవున్న తన పిల్లలను విడిపించాలని తండ్రియైన దేవుడు భావించి లోకకళ్యాణం కోసం బహుమానంగా తానే ఈ భూమి మీద జన్మించాడు సృష్టికర్తయైన దేవుడు. చివరకు యేసు పుట్టుకను కూడా కల్మషం చేయాలని చూస్తున్న అపవాది తంత్రంను గురించి ఆలోచిస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. దొంగ బోధకులు, అబద్ధ బోధకులు వస్తారని పౌలు క్రీ.శ 64 లో ఎలా వివరించాడో గమనించండి.

**<u>11 కొరింధి 11: 13-15.</u> ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపోస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపోస్తలులును మోసగాండ్రగు పనివారునైయున్నారు. ఇది ఆశ్చర్యము కాదు: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనుచున్నాడు. గనుక వాని పరిచారకులును నీతి పరిచారకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతికాదు. వారి క్రియల చొప్పున వారికంతము కలుగును.**

**<u>11 తిమోతి 4:1, 2.</u> అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు.**

**<u>యాకోబు 3:15.</u> ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చినది కాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది.**

**I యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి**

దేవుడు సత్యవంతుడు. ఆయనలో ఏ అవినీతి లేదు. అయితే పరిశుద్ధుడయిన యేసుని పనికట్టుకొని కొంతమంది వివర్శించు విధముగా అపవాది ప్రేరేపి స్తున్నాడు. మొదటినుండి యేసు మీద బురద జల్లడం అపవాదికి అలవాటు. క్రీస్తు మరణించి నపుడు ఎటువంటి కుట్ర చేశాడో ఈ వాక్యంచూస్తేతెలుస్తుంది.

**<u>మత్తయి. 28:12.</u> కాబట్టి వారు పెద్దలతో కూడి వచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాలా ద్రవ్యమిచ్చి మేము నిద్రపోవుచుండగా అతని శిష్యులు రాత్రివేళ వచ్చి అతనిని ఎత్తుకొని పోయిరనిమీరు చెప్పుడి.**

పై వచనమును గమనించినట్లయితే క్రీస్తు త్యాగమును నిరర్థకం చేయు పునాది యేసుక్రీస్తు మరణించి సమాధిలో ఉన్నపుడే పడినదని గమనించాలి. ఆ నాటినుండి ఈనాటి వరకు అపవాది ఆరోపణ క్రీస్తు సిలువ మరణము పైనే ఉన్నదని గ్రహించాలి. కారణం ఏమిటంటే సిలువ మరణం అపవాదిని ఓడించినది, మరణపు ముల్లును విరిచినది, సిలువ మరణము పాపమునుండి సర్వ మానవులను రక్షిస్తున్నది. కాబట్టి ఏ సిలువ మరణం సర్వమానవులను నరకము నుండి రక్షిస్తున్నదో ఆ సిలువ మరణం పైన అనుమానం కలిగించుట ద్వారా ప్రజలను రక్షణ పొందకుండా చేయడం అపవాది యొక్క తంత్రం.ఇదే తంత్రమును ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రయోగిస్తూఉన్నాడు అపవాది.యేసు క్రీస్తు సర్వాధికారమును భరించలేని అపవాది శాస్త్రులు, పరిసయ్యులతో ఆయన కార్యములను నిర్వీర్యం చేయునట్టు అపవాది వారిని ప్రేరేపించాడు. గమనించండి.

**<u>మత్తయి. 12:24.</u> పరిసయ్యులు ఆమాట విని ఈయన దయ్యములకు అధిపతి వలన బయల్జెబూలు వలననే దెయ్యములను వెళ్లగొట్టుచున్నాడు గానీ మరియొకని వలన కాదు అనిరి.**

ఆనాటి నుండి ఈ నాటి వరకు బైబిల్ మీద బురద జల్లేవారు, క్రీస్తుని నిందించేవారు వేల మంది వచ్చి ఎవరికిష్టం వచ్చినట్టు వారు స్టేట్ మెంట్లు ఇచ్చారు గానీ క్రైస్తవులలో విశ్వాసమును మార్చలేకపోయారు. ఎందుకంటే క్రైస్తవులు సర్వ సత్యముమ తెలుసుకున్నవారు, వెంబడిస్తున్నవారు.ఇదే కోవలో అపవాది క్రీస్తు జీవితం మీద మచ్చ వేయాలని కొంత మందిని ఎన్నుకున్నాడు. వారు యేసుని గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు, వ్రాస్తున్నారు.

డా.వేదవ్యాస్ ఐ.ఎ.యస్ అనే వ్యక్తి ఒక పుస్తకం వ్రాశారు. ఆపుస్తకం పేరు 1999 కలియుగాంతం-కాలజ్ఞానం.ఈ పుస్తకంలో 191 వ పేజీలో క్రీస్తు 12 ఏండ్లవాడై యుండగా తన జన్మస్థానం వీడి ఎక్కడికో వెళ్లిపోయినట్టు, తిరిగి 30 సంవత్సరముల తర్వాత స్వస్థలములో అడుగు పెట్టినట్టు అప్పటికే ఆయన వద్ద యోగా శక్తులు ఉన్నట్టు బైబిల్ చూస్తే కనబడుతుంది అని వ్రాశారు. సత్యం తెలియని అమాయకులు దీనిని నమ్ముతున్నారు. డా.వేదవ్యాస్ వ్రాసిన ఈ అబద్ధం దేనిని ఆధారం చేసుకొని వ్రాశారో ఆయనకే తెలియదు. ఆయన వ్రాసినది ఎంత అబద్ధమంటే ఆయన వ్రాసినట్టు 1999లో కలియుగాంతం కాలేదు. దీనిని బట్టి అతను ఎంత అజ్ఞానో అర్థం చేసుకోవచ్చు. తాను పరిశోధన చేయుట క్రైస్తవులకు అభ్యంతరం లేదు. కానీ ఆపేరుతో యేసు క్రీస్తుని కించపరిచే విధంగా కలం ఉన్నది కాదాని, పేజీలు ఉన్నాయి కదా అని బైబిల్ మీద పిచ్చిరాతలు వ్రాస్తే క్రైస్తవులు ఊరుకే ఉండరని, మత సాంప్రదాయాలను కాపాడడానికి భారత దేశ చట్టాలు ఉన్నాయని ఇలాంటి వారు గ్రహిస్తే మంచిది. ఇక అసలు విషయానికి వస్తే వేదవ్యాస్ లాంటి వారికి బుఱ్ఱ బద్దలయ్యే నిజం బైబిల్ లో వ్రాయబడియున్నది. గమనించండి.

## <u>యేసు బాల్యము ఎక్కడ?</u>

**<u>లూకా2:51.</u> అంతట యేసు వారితో కూడా నజరేతుకు వచ్చి వారికి( తల్లిదండ్రులకు)లోబడి యుండెను.ఆయనతల్లి(మరియ) ఈ సంగతులన్నియు హృదయంలో భద్రము చేసుకొనెను.**

**<u>లూకా2:52</u> యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్థిల్లుచుండెను..**

యేసు జన్మించినపుడు హేరోదు యేసుని చంపించబోతున్నాడని దేవదూతలచేత హెచ్చరించబడి ఐగుప్తుకు తల్లిదండ్రులతో కొనిపోబడిన యేసు నజరేతునకు వెళ్లి తల్లిదండ్రులకు లోబడియున్నాడని, వయస్సునందు వర్థిల్లుతున్నాడని అనగా వయసు నందు ఎదుగు తున్నాడని లేఖనాలలో ఇంత స్పష్టంగా వ్రాయబడియుంటే బైబిల్ మీద బురద జల్లాలనుకుంటున్న మూర్ఖులకు ఈ విషయం అర్థం కాదా???

యేసు క్రీస్తు నజరేతులో ఎదిగాడు. అంతేగాని డా. వేదవ్యాస్ లాంటి వారు కలియుగాంతం అనే పుస్తకంలో వ్రాసిన విధంగా ఇండియా రాలేదు. మంత్రాలు, తంత్రాలు నేర్చుకోవలసిన అవసరం సృష్టికర్తయైన యేసుకి లేదని వీరు అర్థం చేసుకోవాలి. యేసు తాను ఎదిగిన నజరేతునుండి వచ్చి యొర్ధాను నదిలో బాప్తీస్మం తీసుకున్నాడని బైబిల్ లో రికార్డు చేయబడియున్నది. ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలి..,గమనించండి.

**<u>మార్కు. 1:9</u> ఆ దినములలో యేసు గలిలయలోని నజరేతు లోనుండి వచ్చి యోర్దానులో నుండి వచ్చి యోహాను చేత బాప్తీస్మము పొందెను**

ఇంత స్పష్టముగా యేసు క్రీస్తు నజరేతులో ఎదిగి తల్లిదండ్రులకు లోబడి ఎదిగి పెద్దవాడయి, నజరేతులోనుండి వచ్చి యోర్దాను నదిలో యోహాను ద్వారా నీతిని నెరవేర్చుటకు బాప్తీస్మం పొందెనని బైబిల్ బోదిస్తుంటే క్రీస్తు విరోధులయిన వారు ఈ విధంగా బైబిల్ మీద, యేసు మీద బురద జల్లడం ఎందుకో???

# యేసుక్రీస్తు రెండవ రాకడ

**<u>మత్తయి. 24 : 3.</u> శిష్యులు యేసునొద్దకు వచ్చి..ఇవి ఎప్పుడు జరుగును. నీరాకడకు ,ఈ యుగ సమాప్తికి సూచనలేవి మాతో చెప్పుమనగా, యేసు ఎవరూ మిమ్మును మోసపరచకుండా చూచుకొనుడి. అనేకులు నాపేరట వచ్చి నేనే క్రీస్తునని పలువురిని మోసపరిచెదరు. మరియూ మీరు యుద్ధములను గూర్చియూ, యుద్ధ సమాచారములను గూర్చియూ వినబోదురు మీరు కలవర పడకుండాచూచుకొనుడి.**

**<u>యోహాను. 14:1</u> నా తండ్రి యింట అనేక నివాసములు కలవు....మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను.నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన ఎడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలా వచ్చి నాయొద్ద యుండుటకు మిమ్మునుతీసుకొనిపోవుదును.**

**<u>ప్రకటన. 22: 7.</u> నేను త్వరగా వచ్చుచున్నాను.వాని వాని క్రియలనుబట్టి నేను సిద్ధపరచినజీతమునాయొద్దయున్నది.**

యేసుక్రీస్తు ఒకసారి ఈ లోకానికి వచ్చి తన ప్రాణమును సర్వమానవుల కొసం సిలువలో పెట్టి వెల కట్టలేని రక్షణను అనుగ్రహించి ఆయన పరమునకు ఆరోహణమై వెళ్లిపోయాడుఆయన తిరిగిరాబోతున్నానని ముందుగానే తెలియజేశాడు.ప్రభువు రెండవ సారి రావడం ఖచ్చితం అని ఆయనే చెప్పాడు.ఈ భూమి తన బిడ్డలకు సురక్షితం కాదని దేవుడు తన ఆనాదికాల సంకల్పాన్నిబట్టి తన ప్రాణం పెట్టి రక్షించుకొన్న వధువు సంఘాన్ని తనలో తీసుకుని వెళ్ళడానికి వస్తాడు. అయితే ఎప్పుడు అనేది మాత్రం ఖచ్చితంగా మానవులకు తెలియదు. 1 థెస్సలోనిక. 5:2. లో అనుకోకుండా ప్రభువు దినము వచ్చును అని ఉన్నది. దొంగలాగ వస్తాడనీ, ఆయన ఎప్పుడు వచ్చేది తండ్రికి తప్ప ఎవరికీ తెలియదనీ ప్రభువు చెప్పినా ఆయన మాటలకు విలువ ఇవ్వకుండా అనేకమంది ఎవరిష్టం వచ్చినట్టు వారు ఆయన రాకడ తేదీలను విడుదల చేశారో చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

## <u>అనేకులు నిర్ణయించిన తేదీలు.</u>

క్రీ.శ.384లో వస్తాడని టికోనీయస్ అనునతడు ప్రచారం చేశాడు. ఇతని లెక్క ఏమిటంటే కాలము, కాలములు, అర్ధకాలము. అనే మాటలు దానియేలు గ్రంథము 12:7 లో వ్రాయబడిన లెక్క .

క్రీ.శ. 500 లో వస్తాడనీ హిప్పోనియన్ అనే గ్రీకు తత్వవేత్త చెప్పాడు.

క్రీ.శ.1250 లో వస్తాడని ఇటలీ సన్యాసి జోయాకీము తెలియజేశాడు

క్రీ.శ.1715 లో వస్తాడని ఐజక్ న్యూటన్ తెలియజేశాడు

క్రీ.శ.1883.,1910.,1914 లో వస్తాడని ఇలా అనేక మంది ఎవరిష్టం వచ్చినట్టు వారు వారి అభిప్రాయాలను తెలియజేశారు.క్రీ.శ.1938 అక్టోబరు 30న కుజ గ్రహంమీద దండయాత్ర జరుగబోతుందని ఇది క్రీస్తు రెండవరాకడను చూపిస్తుందని కొంతమంది తెలియజేశారు. క్రీ.శ.1969 లో యేసు వచ్చాడని, అప్పుడు మానవుడు చంద్రమండలము మీద కాలు మోపాడనీ, అప్పుడు అందరి దృష్టి చంద్రమండలము మీద ఉన్నదనీ, యేసు వచ్చినది ఎవరూ గ్రహించలేదనీ కొందరాతెలియజేశారు.

ఆ సమయంలో లారీ అనే వ్యక్తిలోనికి యేసు ఆత్మ విచ్చినదనీ ప్రచారం జరిగినది.1977 లో వెయ్యేళ్ల పరిపాలన ప్రారంభం అయినదనీ,1978 లో ప్రభువు తిరిగి రాబోతున్నాడనీ ప్రచారాలు జరిగాయి.ఆ తర్వాత ప్రతి 2000 సంవత్సరాలకు బైబిలులో భూమి మీద కొంత మార్పు జరుగుతుందనీ, 2000 లో తప్పక వస్తాడనీ కొంతమంది తెలియజేశారు.

1883 లోఫసిఫిక్ మహా సముద్రములో క్రాకటోవా దీవిలో అగ్ని పర్వతం పేలి జావా, సుమత్రా దీవులలో సునామీ వచ్చింది.

1977 లో ఆంధ్ర కోస్తా,గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఉప్పెన వలన లక్షల మంది చనిపోయారు. 300 కోట్ల నష్టం జరిగింది

1979 లో మే 13న నెల్లూరు,ప్రకాశం జిల్లాలలో వచ్చిన తుఫాను వలన 20,000 మంది చనిపోయారు. 500 చెరువులు తెగిపోయాయి, రైతులకు అపారమైన నష్టం వాటిల్లింది.

ఎందుకు ఇదంతా జరుగుతుంది? మనిషి తుఫానులను , భూకంపాలను ఆపగలడా? ఒక వేళ ఆపగలిగినా,,,, దేవుని ఉగ్రతను ఆపగలడా?దేవుని కోపాన్ని చల్లార్చ దానికి మనిషి దగ్గర ఏ మార్గాలు ఉన్నాయి?.... దీనిని గురించి మానవాళి ఆలోచించ గలిగిన రోజున లోక కళ్యాణము జరుగు తుంది.

కాల సంభందమైన సూచనలు.

**లూకా 17:26, 30. నోవహు దినములలో జరిగినట్టు మనుష్య కుమారుని దినములలో జరుగును.నోవహు దినములో తినుచూ, త్రాగుచూ,అమ్ముచూ, నాటుచూ, ఇండ్లు కట్టుకొనుచుండిరి. ఆ ప్రకారమే మనుష్యకుమారుని దినములలో కూడా జరుగును.**

నోవహు దినములను గూర్చి ఎందుకు ప్రస్తావిస్తున్నాడంటే ఆనాటి అవిధేయత వలన దేవుడు విసిగిపోయాడు.(ఆది. 6:3-6) వారు మద్యపానం చేస్తున్నారు, దేవునికి విరోధమైన పనులు చేస్తున్నారు.శాస్త్రీయంగా చూస్తే పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరము అని ప్రకటిస్తున్నారు. పొగాకులో నికోటిన్ అనే భయంకరమైన విష పదార్థం ఉన్నది. దీని వలన ఊపిరి తిత్తులు, జీర్ణాశయం విషపూరితమౌతాయి.దీనిని గురించి బైబిల్ ఏమి చెపుతుందో చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

**యోబు. 20:12. (ఖైనీ, గుట్కాల గురించి) చెడు తనము వారి నోటికి తియ్యగా ఉండెను.వీరు నాలుక క్రింద దానిని(పొగాకును)దాచిపెట్టిరి. దానిని పోనియ్యక భద్రము చేసుకొనిరి. నోట దానిని ఉంచుకొనిరి, అయినను వారి కడుపులో ఆహారము పులిచిపోవును.**

ఖైనీలను, గుట్కాలను నాలుక క్రింద పెట్టుకుంటారు, ఇది ఒక రకమైన మత్తును కల్గిస్తుంది. ఇది పొగాకు తో తయారుచేస్తారు.

**యోబు. 20:15.(మద్యపానమును గురించి) వారు ధనమును మ్రింగి వేసిరి. దానిని మరలా క్రక్కివేయుదురు. వారి కడుపులో నుండి దేవుడు దానిని కక్కించును.**

**యోబు. 20:16 (హెరాయిన్‌ను గురించి) వారు కట్ల పాముల విషమును పీల్చుదురు.హెరాయిన్ విషముతో తయారు చేయబడే ఒక మాదక ద్రవ్యము, దీనిని ముక్కుతో పీల్చుతారు, దీని వలన అధికమైన మత్తు వస్తుంది.**

**1కొరింథి.10: 6-10. వారిలో ఎక్కువ మంది దేవునికి ఇష్టులుగా ఉండలేక పోయిరి, జనులు తినుటకు, త్రాగుటకు కూర్చుండి ఆడుటకు లేచిరి.**

**ఫిలిప్పి.3:19. నాశనమే వారి అంతము.వారి కడుపే వారి దేవుడు. వారు ఖైనీలు, గుట్కాలు మత్తు పానీయాలు హెరాయిన్ లను తీసుకుంటూ తాము దేవుని ముందు సిగ్గు పడవలసిన విషయాలలో దేవుని లక్ష్యపెట్టక అతిశయ పడుతున్నారు. భూ సంభందమైన వాటియందే మనస్సునుంచుతున్నారు.**

సాంఘిక సూచనలు

జనాభా విపరీతంగా పెరిగిపోతుంది,ప్రజల మధ్య ప్రేమలు,లేక బందాలు, బాంధవ్యాలు దెబ్బతింటున్నాయి. దేశంలో అక్షరాస్యత పెరిగింది. వైజ్ఞానికంగా ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందినది. కాని మనుష్యులు ఒకరిని ఒకరు గౌరవించుకునే సంసృతి సమాజంలో లోపించింది. స్వార్థము,స్వలాభము ఎక్కువైపోతున్నాయి. నిరుద్యోగం ఎక్కువైపోయింది. విపరీతంగా పెరిగిపోతున్న ప్రజలకు ప్రభుత్వాలు ఉద్యోగాలను కల్పించలేక పోతుంది. అందువలన సమాజంలో సమాజ వ్యతిరేక కార్య కలాపాలు సాగుతున్నాయి.నిరుద్యోగులు దొంగతనాలకు అలవాటు

పడుతున్నారు,సమాజంలో వెూనగాళ్లు ఎక్కువై పోతున్నారు. పేదరికంను నిర్మూలించాలని స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా నిర్మూలించలేక పోవడానికి కారణం అది దేవునికి అవిధేయత వలన కలిగినది అని లోకం గ్రహించకపోవడమేనని చెప్పవచ్చు. బైబిల్ దృష్టిని గమనిస్తే ఈ విషయం బోధపడుతుంది.

**<u>దేవుని కోపం వలన పేదరికం.</u>**

**<u>1,సమూయేలు. 2:7.</u> యెహోవా దారిద్ర్యమును, ఐశ్వర్యమును కలుగజేయువాడు.**

**<u>దేవుడు ఎందుకు దారిద్ర్యాన్ని కలుగ జేస్తాడు?</u>**

**<u>సామెతలు 13:18.</u> శిక్షను ఉపేక్షించు వానికి అవమాన, దరిద్రతలు ప్రాప్తించును. పేదరికం.**

**<u>జకర్యా: 8:10</u> ఆ దినములకు ముందు మనుషులకు కూలి దొరకకయుండెను. పశువుల పనికి బాడుగ దొరకకపోయెను.**

**<u>మనుషుల అపరాధము వలన పేదరికం.</u>**

సాధారణంగా పేదరికానికి కారణాలు అనేకములు. ఇవి మనుష్యుల స్వయంకృతాపరాధం వలన కలుగును.క్రమము తప్పడం వలన అక్రమము విస్తరిస్తుందని దీని అర్ధము. గమనించండి.

**<u>1.సోమరితనం.</u>**

సామెతలు 6:10 ఇంకొంచెం నిద్ర, ఇంకొంచెం కునుకెదను, కొంచెంసేపు చేతులు ముదుచుకొని పరుండెదనుఅని నీవనుకొందువు. అందుచేత దోపిడిగాడు వచ్చినట్లు దారిద్ర్యము నీయొద్దకు వచ్చును.

సామెతలు. 10 :4.,బద్ధకముగా పనిచేయువాడు దరిద్రుడగును.

**<u>2.సుఖబోగములను కోరుకోవడం.త్రాగుడుకు బానిస కావడం.</u>**

సామెతలు. 21 : 17.సుఖభోగముల యందు వాంచ గలవానికి లేమి కలుగును.

సామెతలు. 23:21.త్రాగుబోతులు,తిండిబోతులు దరిద్రులగుదురు.

**<u>3.చెడు అలవాట్లు</u>**

సామెతలు 28:19. ....వ్యర్ధమైన వాటిని (త్రాగుడు, వ్యభిచారము,పేకాట,గుఱ్ఱపు పందాలు, లాటరీలు, షేరులు వంటివాటిని) అనుసరించువారికి కలుగు పేదరికం అంతా,ఇంతా కాదు.

**<u>4వడ్డీకి ఇవ్వడం.</u>**

సామెతలు.లాభమునొందవలెనని దరిద్రులకు(పేదవారికి)అన్యాయము చేయువారికి ధనవంతులకు ఇచ్చువానికి నష్టమే కలుగును.

లేవి. 25:36. నీ దేవునికి భయపడి వానియొద్ద వడ్డీనైనను తీసుకొనకూడదు.ు , నీ సహోదరుడు నీ వలన బ్రతక వలెను.

కీర్తన 15:5.(దేవుని భక్తుడు.) తన ద్రవ్యమును వడ్డీకి ఇయ్యడు. నిరపరాదిని చెరుపుటకై లంచం పుచ్చుకొనడు.

**<u>5.నిరుద్యోగము.</u>**

అన్నివిషయాలలో పోటీ తత్వము పెరిగి పోతుంది. దీని వలన నిరుద్యోగం పెరిగి పాశ్చాత్యదేశాలలో డబ్బు కోసం హత్యలు చేయడం ,వ్యభిచారము విపరీతంగా పెరిగి పోవడం జరుగుతుంది. మానవులు సమాజ పరంగా మానవతా విలువలను అభివృద్ధి అనే పేరుతో నాశనం చేస్తున్నారని ప్రపంచ మేథావులు భయపడుతున్నారు.నైతిక పతనం ప్రారంభం అయినది.సాటిమనుషులకు సహాయం చేసే నైజం మానవాళిలో కనుమరుగవుతుంది. ఇది ప్రభువు రెండవ రాకడకు గుర్తుగా కనిపిస్తుంది. ఏది ఏమైనా యేసు క్రీస్తు చెప్పిన సూచనలు ప్రస్తుతం తేటగా కనిపిస్తున్నాయి. అనుట వాస్తవమైన విషయంగా కనిపిస్తుంది.

**నైతిక సూచనలు.**

మానవుడు ఎంత అభివృద్ధి చెందినా నైతికంగా పతనమయ్యాడని ఖచ్చితంగా చెప్పవచ్చు. దొంగతనాలు,వ్యబిచారములు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, తల్లిదండ్రుల పెంపక లోపం ఏదైనా కావచ్చు. సమాజం నైతిక విలువలను కోల్పోయింది.భక్తి ముసుగులో భయంకరమైన మారణహోమాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రభువురాకడ ముందు జరగ వటసిన అంశాలు. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న భయంకరమైన సమస్యలు. దీనిని గమనించినపుడు ప్రభువు రాకడ సమీపంగా ఉన్నదని గమనించమని బైబిల్ బోదిస్తుంది.

**ఆధ్యాత్మికమైన సూచనలు.**

యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.

యోహాను 16-2. వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదురు. మిమ్మును ఆత్మీయంగా చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది. (యేసుక్రీస్తు అపొస్తులులకి అప్పగించిన బోధ లోకానికి తెలియజేయబడినది. పరిశుద్ధాత్మవరము పొందిన వ్యక్తి ఆ బోధ ప్రకారం జీవించాలి. పరిశుద్ధాత్మను పొందినవారు ఎలా జీవిస్తారో బైబిల్ చెవుతుంది).

అపొ॥ కార్య. 1-8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశమందంతటను, భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.

పరిశుద్ధాత్మ విషయంలో నేడు ఉన్న గలిబిలి అంతా ఇంతా కాదు. బైబిల్ పరిశుద్ధాత్మను పొందినవారు శక్తిని పొందుతారు అంటుంది. ఏ శక్తిని పొందుతారో ఆలోచించాలి.

గలతి 1: 6-9. క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు……… మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక, మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవునుగాక.

**వైజ్ఞానిక సూచనలు.**

ప్రపంచం ఈనాడు చాలా అభివృద్ధి చెందినది. 20 వ శతాబ్దంలో ప్రపంచం ఆధునిక పుంతలు తొక్కిందని చెప్పవచ్చు. వైర్‌లెస్ వ్యవస్థ వేగాన్ని పుంజుకుంది. కంప్యూటర్ ప్రపంచాన్ని శాశిస్తుంది.పాత కాలంలో కొన్ని నెలలలో సాదించే సమస్యలను సెకనులలో కంప్యూటర్ ద్వారా చేదిస్తున్నాడుమానవుడు. ప్రతి ఇంటిలో సగటున 4 సెల్‌ఫోనులు ఉన్నాయంటే ఆశ్చర్యం కలుగుతుంది. మానవుడు భూమి మీద ఉండి ఆకాశంలో నక్షత్రాల కదలికలు లెక్కలు కదుతున్నాడు.ఆకాశంలో ఏం జరుగుతుందో లోకానికి తెలియజెపుతున్నాడు. భూమిమీద నుండి మహాసముద్రము లోతులను పసికదుతున్నాడు. సముద్ర గర్భములో దాగియున్న మర్మాలను చేదిస్తున్నాడు.ప్రకృతి వైపరీత్యాలను ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాడు.తింటున్నారు , త్రాగుచున్నారు, దేవునికి హృదయంలో చోటు ఇవ్వక ఇంకా ఆది మానవుడిలా బ్రతుకుతున్నాడు. ఇది జరుగుతుందని ప్రభువు ఎప్పుడో చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది

**నైతిక సూచనలు.**

మానవుడు ఎంత అభివృద్ధి చెందినా నైతికంగా పతనమయ్యాడని ఖచ్చితంగా చెప్పవచ్చు. దొంగతనాలు,వ్యబిచారములు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, తల్లిదండ్రుల పెంపక లోపం ఏదైనా కావచ్చు.

సమాజం నైతిక విలువలను కోల్పోయింది. భక్తి ముసుగులో భయంకరమైన మారణహోమాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రభువురాకడ ముందు జరగ వటసిన అంశాలు. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న భయంకరమైన సమస్యలు. దీనిని గమనించినపుడు ప్రభువు రాకడ సమీపంగా ఉన్నదని గమనించమని బైబిల్ బోదిస్తుంది.

<u>**ఆధ్యాత్మికమైన సూచనలు.**</u>

**యోహాను 4:1. ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి.**

**యోహాను 16-2. వారు మిమ్మును సమాజ మందిరములో నుండి వెలివేయుదురు. మిమ్మును ఆత్మీయంగా చంపు ప్రతివాడు తాను దేవునికి సేవచేయుచున్నానని అనుకొను కాలము వచ్చుచున్నది. (యేసుక్రీస్తు అపొస్తులులకి అప్పగించిన బోధ లోకానికి తెలియజేయబడినది. పరిశుద్ధాత్మవరము పొందిన వ్యక్తి ఆ బోధ ప్రకారం జీవించాలి. పరిశుద్ధాత్మను పొందినవారు ఎలా జీవిస్తారో బైబిల్ చెపుతుంది).**

**అపొ॥ కార్య. 1-8. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశమందంతటను, భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను.**

పరిశుద్దాత్మ విషయంలో నేడు ఉన్న గలిబిలి అంతా ఇంతా కాదు. బైబిల్ పరిశుద్ధాత్మను పొందినవారు శక్తిని పొందుతారు అంటుంది. ఏ శక్తిని పొందుతారో ఆలోచించాలి.

గలతి 1: 6-9. క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు......... మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవునుగాక, మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవునుగాక.

# గుడ్ బై భూమి గుడ్ బై ???

**చంద్రుడి మీదకు ఎగిరిపోవాలనుకుంటున్న మానవుడు**

**అది నీకు సాధ్యం కాదు అంటున్న బైబిల్**

మానవులను సృష్టించడంలో దేవునికి ఒక ఏర్పాటు ఉన్నది. కారణం లేకుండా నరుడు సృష్టించబడలేదు. ఏ కారణం చేత దేవుడు ఎంతో ఇష్టంతో మానవులను సృష్టించుకున్నాడో ఆకారణం దేవుని కోసం నెరవేర లేదనే చెప్పాలి. వేద గ్రంధాన్ని చదివితే సర్వ మానవుల విషయంలో ఉన్న దేవుని ఏర్పాటు అర్థం అవుతుంది.

**ఎఫెసి 1:6,7 తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారాతనకు కుమారులను స్వీకరించుటకై ...... జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

పైన వ్రాయబడిన మాటను బట్టి మానవుడు ఒక ఏర్పాటు ప్రకారం భూమి మీద సృష్టించబడ్డాడు. దేవుని కోరికను తీర్చటానికి అని దేవుని మాటలలోనే చూడండి.

ఆది 1:28 మీరు ఫలించి అభివృద్ధి పొందండి, భూమిని నిండించండి.

అపొ 17:26 మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, ....

అయితే మానవుడు దేవునికి సంతోషాన్నివ్వాల్సింది దానికి బదులుగా దు:ఖాన్ని ఇచ్చాడు. దేవుడు తనలో నొచ్చుకునేట్టు చేశాడు. తిరుగుబాటు అనేది అనేక దశలుగా జరిగించి దేవుడ్ని ఆయాస పెట్టిన మానవుడ్ని చూచిన దేవుడు నరుడ్ని సృష్టించినందుకు సంతాపపడ్డాడని బైబిల్‌లో వ్రాయబడియున్నది.

**ఆది 6:3,6 అప్పుడు యెహోవా – నా ఆత్మ నరులతో ఎల్లప్పుడు వాదించదు. వారు తమ అక్రమ విషయములో నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగుననెను. ఆ దినములలో నెఫీలులను వారు భూమి మీద నుండిరి, తరువాతను ఉండిరి, దేవుని కుమారులు, నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలను కనిరి. పూర్వ కాలమందు పేరు పొందిన శూరులు వీరే నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలం చెడ్డదనియు యెహోవా చూచి, తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను.**

దేవుడు ఫలించమంటే దేవుని ఇష్టానికి వ్యతిరేకంగా అందరూ ఒకచోట జీవించాలనే తిరుగుబాటు నిర్ణయం దేవుని చేత చెదరగొట్టబడినది.

ఆది : 11:8 ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమి యందంతట వారిని చెదరగొట్టెను గనుక వారు ఆపట్టణమును కట్టుట మానిరి.

నరుని ఆశలు గమనించినట్లయితే మానవుని ఆశలతో అపవాది ఆశలలో సమానంగా ఉన్నట్లు కన్పిస్తున్నాయి. గమనించండి.

యెషయా 14:13 నేను ఆకాశమున కెక్కిపోయెదను. దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును. ఉత్తర దిక్కుననున్న సభా పర్వతము మీద కూర్చుందును.

అలాగే ఈనాడు మానవుడు దేవుడిచ్చిన భూమిని రణరంగంగా మార్చి, కలుషితం చేసి, మతం ముసుగులో మారణహోమాలు సృష్టించి, భూమిని కొలతలు వేసుకొని అమ్ముకొని ధన ధాహం తీరకోకాశంలోకి ఎగిరిపోయి ఇతర గ్రహాలలో నివాసం ఏర్పాటు చేసుకొని అక్కడకూడా ప్లాట్లు వేసి అమ్ముకొని, మరొక గ్రహంలోనికి ఎగిరిపోయి.... ఇలా బ్రతకాలని మానవుడు ఎంత వెర్రిగా ప్రవర్తిస్తున్నాడంటే, గ్రహాలలో వాతావరణం ఎక్కడైనా ఉందేమోనని

సంవత్సరాలకు సంవత్సరాలు సమయాన్ని, కోట్ల రూపాయల ధనాన్ని వెచ్చించి వృదా ప్రయాస పడుతున్నాడు. చంద్రుడి మీద అడుగు పెట్టి అక్కడ కూడా చీకటి సామ్రాజ్యాన్ని స్థాపించాలని ఇప్పటికే చంద్రుడి మీద స్థలాన్ని గజాల లెక్క అమ్మకానికి పెట్టాడు. ప్రపంచ దేశాలలో అనేకమంది చంద్రుడి మీద స్థలాన్ని కొనుక్కుంటున్నారు. ఇప్పటికే భారతీయులు కూడా ఈ వెర్రికి ఆకర్షితులై చంద్రుడి మీద స్థలాన్ని కొనుకున్నారు. చంద్రుడి మీద గాలి, నీరు, వాతావరణం లేదు. అయినా కృత్రిమంగా అక్కడ జీవితం గడపాలనే మానవుని తలంపు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది.

మూడవ ప్రపంచ యుద్ధం వస్తే ఈసారి అందమైన భూమి మరుభూమిగా మారిపోతుంది. ప్రపంచ అగ్రదేశాల దగ్గర భూమిని 100 సార్లు తగులబెట్టే అణు సంపత్తియున్నది. ఈసారి ప్రపంచయుద్ధం వస్తే భూమి మీద ప్రళయమే. అప్పుడు చంద్రగ్రహం మీదకి ఎగిరిపోయి అక్కడ జీవించాలి అని మనిషి ఆశ పడుతున్నాడు. దేవుడు మానవుల వెర్రి తనాన్ని చూచి నవ్వుతున్నాడు.

ఓబద్యా 1:4 (చంద్రమండలానికి వెళ్ళి)పక్షిరాజు గూడంత యెత్తున నివాసము చేసికొని నక్షత్రములలో నీవు దానిని కట్టినను అచ్చట నుండియు నేను నిన్ను క్రింద పడవేతును. ఇదే యెహోవా హక్కు.

ప్రసంగి 8:16,17 జ్ఞానాభ్యాసము చేయుటకును దివారాత్రులు కన్నులు నిద్రకానకుండ మనుష్యులు జరిగించు వ్యాపారములను చూచుటకును నా మనస్సు నేను నిలుపగా దేవుడు జరిగించునదంతయు నేను కనుగొంటిని, మరియు సూర్యుని క్రింద జరుగు క్రియలు మనుష్యులు కనుగొనలేరనియు, కనుగొనవలెనని మనుష్యులు ఎంత ప్రయత్నించినను వారు కనుగొనుటలేదనియు, దాని తెలిసికొన వలెనని జ్ఞానులు పూనుకొనినను వారైన కనుగొన జాలరనియు నేను తెలిసికొంటిని.

## దేవుని సృష్టికి బదులు ప్రతిసృష్టి

ప్రారంభం నుండి దేవుని మీద తిరుగుబాటు చేయాలని మానవుని ఆరాటం దేవునికి బాదను కల్గిస్తుంది. చంద్ర మండలంలో నరుడు అడుగుపెట్టినా త్రోసివేస్తానని దేవుడు హెచ్చరించిన మానవుడు మారడం లేదు. చంద్రుడ్ని దేవుడు సృష్టిచండంలో అంతరార్థం భూమిమీద నుండి నరుడు ఎగిరి పోయి చంద్ర మండలంలో జీవించాలని కాదు. గమనించండి. భూమి మీద మనుషులకు సేవ చేయాలని

**కీర్తన 104:19 ఋతువులను తెలుపుటకై ఆయన చంద్రుని నియమించెను. సూర్యునికి తన అస్తమయకాలము తెలియును.**

సృష్టికర్త తీర్మానాన్ని తృణీకరించిన మానవుడు ఏమి నష్టపోతున్నాడో అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఈ విశ్వంలో మనకున్నది ఒకటే భూమి అని శాస్త్రం అనేకసార్లు చెప్పింది. శాస్త్రవేత్తలు ఇతరగ్రహాలలో గ్రహాంతర జీవులు ఉన్నారా ? లేరు అని బైబిల్ అంటుంది. నివాసయోగ్య పరిస్థితులు ఉన్నాయా పరిశోధిస్తున్నాం అంటున్నారు.

అపొ॥కా 17:26,27 మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారు నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు.

యోబు నివాస యోగ్యమైనది భూమి మాత్రమే.

1991 సెప్టంబరు 26 గురువారం ఉదయం నలుగురు స్త్రీలు, నలుగురు పురుషులు నల్లరంగు యూనిఫారాలతో "బయోస్పియర్-2" అను మరో భూగోళాన్ని తమ కొరకు నిర్మించుకొని, దానిలోనికిపోయారు. దీనిని అమెరికాలోని అరిజోనాఎడారి మధ్యలో శాంటాకాటలినా పర్వత ప్రాంతాల దిగువన టక్సన్, నగరానికి 35 మైళ్ళు దూరంలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించుకొన్నారు పిచ్చివాళ్ళు. ఇంత ఖర్చు పెడుతూ

రూపొందించిన బయోస్పియర్ వలన సాధించేదేమైనా వుంది ? ప్రపంచాన్ని సృష్టించాలని ఉవ్విళ్ళూరు తున్నారు. ఈ అమాయక ప్రాణులు, ఇట్టి అభాగ్యులకు బైబిల్ చేసే బోధ ఏమిటో మీకు తెలుసా ?

## మనిషి సృష్టించిన మరో "భూ" గోళంబయోస్పియర్ - 2

1991 సెప్టెంబర్ 26, గురువారం ఉదయం......

వాళ్ళు ఎనిమిది మంది – నలుగురు స్త్రీలు, నలుగురు పురుషులు అందరూ నల్లరంగు యూనీఫారాలతో ఉన్నారు. వస్త్రధారణ శైలి మాత్రం ఫ్యూచరిస్టిక్‌గా అంతరిక్షంలోకి సాగి వెళ్ళే వ్యోమగాములు ధరించే పద్ధతిలో ఉంది. ఈ భూమి మీద తమ స్వాతంత్ర్యాన్ని స్వచ్ఛందంగా ఫుల్‌స్టాప్ పెట్టుకొంటున్న రీతిలో నవ్వుతూ దూరాన నిలబడ్డ వారికి వీడ్కోలు చెప్తున్న తీరులో చేతులూపుతూ కదిలారు. వాళ్ళ ఎదురుగా ఉంది మరో ప్రపంచం ! అమెరికాలోని అరిజోనా ఎడారి మధ్యలో శాంటాకాటలినా పర్వత ప్రాంతాల దిగువన టక్సన్ నగరానికి 35 మైళ్ళ దూరంలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకొన్న మరో ప్రపంచం అది. అక్కడ ఎత్తు పల్లాలుంటాయి, ఎడారులుంటాయి, సముద్రాలుంటాయి. సమస్త చరాచర జీవరాసి అంతా ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే – భూగోళాన్ని పోలిన విధంగానే అక్కడ అన్నీ ఉంటాయి. ఆ క్రొత్త ప్రపంచం పేరు 'బయోస్పియర్–2' ఆ ప్రపంచంలో రెండేళ్ళపాటు జీవించటానికి ముందుకొచ్చి, స్వచ్ఛందంగా అందులో బందీలయ్యారు ఈ ఎనిమిదిమంది బయోస్పియరియన్స్ !! భూగోళం మీద మరో 'భూగోళం' బయోస్పియర్–2 పై జరుగుతున్న ఈ ప్రయోగం అపూర్వమయింది. అందరు శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకట్టుకొంది.

## మాయజాలం కాదు

ఆకారంలో, చరిత్రలో సుప్రసిద్ధమైన మయాగడులక వలే కనిపిస్తుంది. 'బయోస్పియర్–2' పొడుగ్గా తళతళమెరిసే తెల్లటి రంగు ఉక్కు ముక్కల పైన గాజు అద్దాలతో నిర్మితమయిందీ బయోస్పియర్–2. వంపులు తిరిగిన గోడలతో, పైన చదరపు కప్పుతో మరో ప్రపంచం సృష్టి సాగింది. ఆ గోడల లోపల 539 అడుగుల పొడవుతో, 85 అడుగుల ఎత్తుతో మొత్తం 7 రకాల పర్యావరణాల నిర్మాణం జరిగింది. అమెజాన్ నదీ తీరాల్లోని దట్టమైన అడవి. అందులో ఒక సజీవ జలపాతం, రవ్వంత మేర సహారాను గుర్తుతెచ్చే ఎడారి, మెడగాస్కర్ మెక్సికోలలో ఉండే చీమలు దూరని చిట్టడవి కొంత, అడుగువేస్తే అలాగే కుంగిపోయే బురద నేలలు మరికొంత పేరుకు మాత్రమే కాదు, ఇవీన్న భూగోళం మీద ఉన్నట్లే అన్ని రకాల జీవులతోటి సజీవంగా అక్కడ సహజీవనం చేస్తుంటాయి. పందులు, కోళ్ళు, మేకలు, పలురకాల సూక్ష్మజీవులు, పండ్లతోటలు, కూరగాయల తోటలు – అందులో నివసించే 'బయోస్పియరియన్స్' కోసం ప్రత్యేకంగా గదులు, పనిచేసుకోవటానికి ఆఫీసులు అన్నీ ఉంటాయి. సూక్ష్మంగా చెప్పాలంటే అక్కడ "మినీ భూగోళం" సృష్టి జరిగింది.

## ఆలోచనకు రూపకల్పన

ఏడేళ్ళ క్రిందట తలెత్తిన చిన్న సందేహానికి ఇది రూపకల్పన అంటారు. మార్గరెట్ ఆగస్టీన్, ఆగస్టీన్ ఆర్కిటెక్ట్ కాగా తగిన సాంకేతిక సహాయాలు అందిస్తూ ఈ ప్రయోగంలో ముందున ఉంటున్నవారు పర్యావరణ శాస్త్రజ్ఞులు మార్క్ నెల్సన్, జాన్ అలెన్. వీరంతా లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎటో టెక్నిక్స్‌లో కలసి పనిచేస్తున్నపుడు – "కాలుష్యం లేని ప్రపంచం ఎలా వుంటుంది" ? కృత్రిమంగా ఓ ప్రపంచాన్ని సృష్టిస్తే అక్కడ జీవులు నివసిస్తాయా ? అలా నిర్మించే ప్రపంచం ఎంత పెద్దదయి వుండాలి ? అనే సందేహాలు వారిని చుట్టుముట్టాయి. అంతే ఆలోచనకు ఆకారాలు దిద్దారు. కొన్ని రఫ్ డిజైన్లు వేశాక, అలాంటి ప్రపంచ సృష్టికోసం ఆర్థిక వనరులు అందించే వ్యక్తికోసం వెతికారు. టెక్సాస్ నూనె వనరుల అధినేత ఎడ్వర్డ్ బాస్‌ను సంప్రదించారు. ఆయన ఆ ప్రాజెక్టును "ఓకే" చెయ్యడంతో బాటు డబ్బును గుప్పించడంతో మరో ప్రపంచం – బయోస్పియర్ – 2 నిర్మాణం ఆరంభం అయింది.

## భవిష్యత్తుకు శాంపిల్ టెస్ట్

"ఇప్పుడున్న భూగోళాన్ని ఎలా కాపాడుకోవటం అన్నది ఒక్కటే కాదు మా లక్ష్యం ! భూగోళంపై ఉన్న

జీవరాశి మరో చోట – ఏ అంగారక గ్రహం మీదో, ఏ చంద్రుని మీదో – నివసించదలిస్తే అక్కడ పరిస్థితులు ఎలా వుండాలనేది మేం శోధిస్తున్నాం ! కొందరికి కోడిపిల్లల్ని పెంచటంసరదా, మరి కొందరికి నక్షత్రాలను చూడడం సరదా ? మాకు గ్రహాంతర సీమల్లో నివాసయోగ్యమైన రీతిలో నవనాగరికతకు పునాదులు వేయటం ఇష్టం ! అంటారు జాన్ అలెన్. నవనాగరికత సృష్టి అనే పదం బాగుండ వచ్చుకానీ దాన్ని ఆకారంలోకి తేవటమంటే మాటలు కాదు. నిజమే ! ఆలోచనని ఆచరణలోనికి తేవటం కష్టం. కానీ ఎడ్వర్డ్ బాస్ మా వెనుకనున్నారు. ఆలోచన గనుక అందమైనదైతే దాన్ని ఆచరణలోనికి తేవటం 95 శాతం సాధ్యమని నమ్మే మనిషి ఆయన. అందుకే ఇప్పటికే 25 కోట్ల డాలర్లు పెట్టుబడి పెట్టారు. ఫలితాలకోసం వేచిచూస్తున్నారు ! అంటారు అలెన్. ఇదంతా నమ్మకం ఆ రోజు – కొత్త గ్రహం మీద మనిషికి నివాసయోగ్యమైన పరిస్థితులు ఎలా ఉండాలో ఇపుడు తాము పరీక్షించి చూస్తున్నామంటారు వాళ్ళు. గగనాంతర సీమల్లో గ్రహాంతరవాసానికి ఇది శాంపిల్ టెస్ట్. అమ్మటానికి అంతా రెడీగా ఉంచాలనేది వారి ఉద్దేశం. ఇప్పటి పెట్టుబడిలో రేపు డబ్బు చేసుకోవాలనేది వారి ప్రయత్నం.

## ఫలపుష్పాలు వేలకువేలు

'బయోస్పియర్–2' లో మొత్తం మీద 3,800 జాతుల ఫలపుష్ప వృక్షాలు, జంతువులు, సూక్ష్మజీవులతో పాటు ఎనిమిది మంది మనుషులూ నివసిస్తారు. బయోస్పియరిన్స్ అంటున్నారు. – లోపలే రెండేళ్ళపాటు ఉండిపోతారు. ఆ కాలంలో వారికి బయట ప్రపంచంతో ప్రత్యక్ష సంబంధాలేవీ ఉండవు. వార్తలూ విశేషాలనూ కంప్యూటర్ల ద్వారా, ఫాక్స్‌ల ద్వారా తెలుసుకోగలుగుతారు. తమ బంధువుల గురించి క్షేమ సమాచారాలు తెలుసుకోగలుగుతారు. రేడియో, టెలిఫోన్ల ద్వారా బయటవారితో మాట్లాడవచ్చు. అంతే ! అంతకు మించి వారికి ఇంకే సంబంధాలు ఉండవు".

## కాబోయే బయోస్పియరియన్ ?

బయోస్పియర్–2 లోపల ఉండటానికి ఉత్సాహం చూపించిన వారు పధ్నాలుగుమంది. లోపల ఎనిమిది మందే ఉండే వీలుంది కాబట్టి మిగిలిన వాళ్ళు బయటే ఉండిపోయి 2,500 సెన్సర్లు, కంప్యూటర్ల ద్వారా, బయోస్పియర్–2 లోపలి ఉష్ణోగ్రత, గాలిలో తేమ, కృత్రిమమైన ఇతర వాతావరణ సృష్టికి తగిన నియంత్రం చేస్తుంటారు. లోపలివన్నీ సరిగ్గా పనిచేసేందుకు 3.7 మోగావాట్ల విద్యుత్ కేంద్రం కూడా సిద్ధం చేసారు. దీని నిర్వహణ బయటవారి పనే ! రెండేళ్ళపాటు లోపల ఉండిపోయే వారికి – ప్రయోగంలో పాల్గొంటున్నందుకు 'జీత భత్యాలు' ఉంటాయి. వాటిని వాళ్ళు అందజేసిన బ్యాంక్ అక్కౌంట్లలో జమ చేస్తారు. రెండేళ్ళపాటూ లోపలి ఖర్చులన్నీ నిర్వాహకులవే కాబట్టి ప్రయోగంలో ఉండే బయోస్పియరియన్స్‌కు ఆ రెండేళ్ళజీతం 'చెక్కు' చెదరకుండా అలాగే ఉంటుంది. మరి వీరికి బయోస్పియర్ లోపల జీవితం ఎలా ఉంటుంది ? వాళ్ళు దైనందిన జీవితం ఉదయమే ఆరంభమవుతుంది. నిద్రలేవగానే నాలుగు గంటలపాటు – లోపలున్న ఎకో సిస్టమ్స్‌ను సరిచూసుకోవడం, లోపలే పొలాలు దున్ని పంటలు పండించుకోవటం, అపార్ట్‌మెంట్స్ శుభ్రం చేసుకోవటం, నీళ్ళకోసం స్ప్రింక్లర్లు, పంపులు, కంజెన్సర్ల వంటి వాటికి అవసరమైన నిర్వహణ, మరమ్మతులు చేసుకోవడంతో జరిగిపోతుంది – మధ్యాహ్న భోజనం తర్వాత – నాలుగు గంటలపాటు మళ్ళీపని – అక్కడి ప్రయోగశాలల్లో (బయోమ్స్ అంటారు వీటిని) భూసారాన్ని పరీక్షించటం, గాలిలో రసాయనాల మార్పుల్ని విశ్లేషించటం లోపల జంతువులు, పక్షులు, వృక్షాలు, మొక్కల బాగోగులు చూడటం తప్పని సరి, ఇలా మొత్తం 8 గంటల పని తర్వాత వారికి డ్యూటీ ఉండదు. ఆ తర్వాత మిగిలిన టైం – ఎవరిష్టం వచ్చినట్లు వారు గడుపుకోవచ్చు, అందరికీ లోపల వేర్వేరు అపార్ట్‌మెంట్స్ ఉంటాయి సిట్టింగ్ రూమ్, బెడ్ రూములతో పాటు ఆ అపార్ట్‌మెంట్స్‌లో అటకలూ ఉంటాయి. ప్రతి యూనిట్ అపార్ట్‌మెంట్‌లోనూ టెలివిజన్, వి.సి.ఆర్. సెట్ ఉంటుంది. లోపలి బయోస్పియరియన్ ఏమైనా అనారోగ్యం చేసి వెంటనే వైద్య చికిత్స కావాల్సి వస్తే లోపల ఆ సదుపాయాలుంటాయి. ఒక ఎలక్ట్రోకార్డియోగ్రాఫ్ (ఇ.సి.జి) ఒక ఎక్స్‌రే మిషన్ ఆఖరికి ఒక ఆపరేషన్ టేబులు సైతం లోపల ఏర్పాటు చేసారు. ఎనిమిది మందిలో ఒకరు వైద్యశాస్త్రంలో నిపుణులు గనుక మిగిలిన వారికి చిన్నా

చితకా రుగ్మతల గురించి భయంలేదు. మరీ సీరియస్ అయి లోపలి సదుపాయాలు సరిపోకపోతే ఎయిర్‌సీల్ తీసి రోగిని బయటకు పంపుతారు.

## అద్భుతాలకు సజీవసృష్టి

బయోస్పియర్-2 నిర్మాణం గత మూడేళ్ళ కాలంనుంచీ సాగింది. బయోస్పియరియన్స్‌గా బయోస్పియర్-2 లోపల నివసించాలని ఆశించిన 8 మంది నిపుణులు అహర్నిశలు బయోస్పియర్ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహించారు. వారికి మరో 60 మంది సాయం చేసారు. వీరు కాక వేలాదిమంది పరోక్షంగా బయోస్పియర్ నిర్మాణంలో పాలు పంచుకున్నారు. నిజానికి నాలుగు ఎకరాల గాజు భవనం నిర్మాణమే గొప్ప ఇంజనీరింగ్ ఫీట్ అంటున్నారు నిపుణులు. ఇక అందులో ఏడు విభిన్న పర్యావరణాల సృష్టి మరీ గొప్ప విశేషం, అరిజోనా ఎడారిలో అమెజాన్ అడవుల సృష్టి అంటే మామూలా ? ఊహాలోనే అద్భుతం అనిపించే ఆ సృష్టికోసం డిజైనర్లు ముందుగా బయోస్పియర్‌లో అడవికోసం నిర్దేశితమైన స్థలంలో పది అడుగుల లోతు తవ్వారు. అందులో సారవంతమైన మట్టిపోసి, దాని మీద 3 అడుగుల వరకు స్థానికమైన మట్టి చల్లారు. దానిపైన కొన్ని ట్రక్కుల కంపోస్ట్ మట్టిపోశారు. అప్పటికి ఆ మట్టి ఆమెజాన్ ప్రాంతాల మట్టికి సరిసమాన మయింది. ఆ మట్టిపై చివరగా ఫెర్న్, రబ్బర్‌వంటి మొక్కల్ని పాతారు. తర్వాత మిస్సోరీ బొటానికల్ గార్డెన్స్ నుంచి ఒక్కొక్కటి 35 అడుగుల ఎత్తుండే అమెజన్ చెట్లను తెచ్చి పాతారు. బయోస్పియర్ లోపలి వైపు నీడకోసం సైడ్ విండోలలో అల్లం, అరటివంటి వాటిని దట్టంగా పెంచారు. మొక్కల కోసం వెనుజాలా, కోస్టారికా, బెల్జియం, గయానా, బ్రెజిల్‌వంటి దేశాలన్నీ గాలించి తగినవాటిని తెచ్చారు. వీటన్నిటినీ ముందుగా రెండు (15 వేల ఘనపుటడుగుల) టెస్ట్ మాడ్యూల్స్‌లో పెట్టి 'బయోస్పియర్-2' వంటి బందిఖానాలో అవి ఎలా బతుకుతాయో పరీక్షించారు. స్వయంగా అవి సహజమైన ప్రకృతి వాతావరణంలో పెరిగే తీరుతోనే పెరగటానికి వీలుగా, పుష్పపరాగ సంపర్కానికి వీలుగా పలురకాల కీటకాలను కూడా పెట్టారు. ఇప్పుడు బయోస్పియర్-2లో పలురకాల తేనెటీగలు, (బ్లూ ఆర్చర్డ్ బీస్, ఆల్కలీ బీస్, బంబుల్‌బీస్, ఆయిల్ కలెక్టింగ్ బీస్, కార్పెంటర్ బీస్, హనీబీస్ వంటిలెన్నో) ఉన్నాయి. ఇవిగాక ఇతర జంతు, పక్షి జాతుల్నీ సహవాసం కోసంలోన ఉంచారు, వీటిలో ఆఖరికి గబ్బిలాలు కూడా ఉండటం విశేషం. బొద్దింకలు, చెదలు, ఆరుద్ర పురుగులు వంటి వాటిని కూడా ఉంచారు ఇవన్నీ అక్కడి మాలిన్యాల శుద్ధికి తోడ్పడతాయి. వీటి సంఖ్య అనంతంగా పెరిగిపోకుండా ఉండటానికి బల్లులు, కప్పలు, కీటకాల్ని భుజించే పక్షులవంటి వాటిని బయోస్పియర్ అతిథుల పట్టికలో చేర్చారు చూస్తుంటే ఇదంతా కౌపీన సంరక్షణార్థం .... అన్న రీతిలో సాగిందా అనిపిస్తుంది.

## పూలూ పళ్ళూ ... కూరలూ కాయలూ !

ఫల పుష్పజాతుల విషయంలోనూ ఇంతటి శ్రద్ధా తీసుకున్నారు. అక్కడికక్కడ తగినంత ఫలసాయం కోసం 24 వేల చదరపుటడుగుల భూభాగం సిద్ధం చేసారు. ఏడాది పొడుగునా అక్కడ టమాటాలు, క్యాబేజీ, బీన్స్, వరి గోధుమ, ప్రత్తి, అరటి, బంగాళాదుంపలు, ఆపిల్స్‌తో బాటు చెరకు, కాఫీ ఆఖరికి టీ మొక్కల్ని పెంచుతారు. ఈ ఫల పుష్పజాతులకు తోడుగా పందులు, కోళ్ళు, మేకల్నీ పోషిస్తారు.

## బయోస్పియర్‌కు ఊపిరితిత్తులు

ఏ జీవికయినా ప్రాథమికావసరం - ప్రాణవాయువు, లోపల తగినంత ప్రాణవాయువు ఉంటుందా ? అనేది శాస్త్రజ్ఞుల్ని కొంతకలవర పెట్టిన సమస్య అయ్యింది. బయటి ఉష్ణోగ్రతకు లోపలి గాలి వ్యాకోచం చెందటం, సంకోచిచంటం కూడా ఉంటుంది. ఈ మార్పుల్ని తట్టుకోవటానికి బయోస్పియర్‌కు 2-50 అడుగుల నిర్మాణాన్ని జత చేశారు. వీటిని 'బయోస్పియర్-2' కు గల ఊపిరితిత్తులుగా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. బయోస్పియర్‌లోని గాలి వేడెక్కగానే అందులోని గాలి కొంత బయోస్పియర్‌పై నుండే రబ్బర్ ట్యూబ్‌లోకి చేరుతుంది. లోపలిగాలి చల్లబడగానే ఆ గాలి కిందకు దిగుతుంది. ఈ లెక్కల్లో చూస్తే అన్ని జీవులకు మల్లే బయోస్పియర్‌కు కూడా ఉ

శ్వాసనిశ్వాసాలు ఉంటాయి. బయోస్పియర్‌ను అన్నివిధాల ఎయిర్ కండిషన్ చేశారు.

## త్రాగటానికి నీరు శుభ్రం

బయోస్పియర్-2 లో నివసించే ఎనిమిది మందికీ కూడా గాలి ఏర్పాట్లున్నాయి. అయితే వీరెవ్వరికీ ప్రత్యేకంగా ఆక్సిజన్ గొట్టాల వంటివేవీ ఏర్పాటు చేయలేదు. అలా చేస్తే ప్రయోగం ప్రాథమిక లక్ష్యమే దెబ్బతింటుంది. భూగోళంలో ఉన్నటువంటి పరిస్థితులలో మనిషి ఎలా జీవిస్తాడో చూడటం గదా మా లక్ష్యం ! ఆక్సిజన్ సరఫరా గొట్టాల ద్వారా చేస్తే ఒక పరీక్ష ఏముంటుందీ ! అంటారు జాన్ అలెన్. లోపల ఉన్న గాలితోనే జీవించగలరా అనేది చూడటమే ఆశయం. ఎయిర్ కండిషన్ల కండెన్సింగ్ కాయల్స్‌లోంచి చుక్క చుక్కగా పడే నీటిని వంటకు, శుభ్రతకు, జంతువులకు, ప్రయోగశాలల్లో మాత్రం వాడతారు. జాగ్రత్తకోసం, త్రాగే నీటిని మాత్రం ఫిల్టర్లతో శుభ్రం చేసి అల్ట్రావయోలిట్ కాంతితో స్టెరిలైజ్ చేస్తారు. లోపలుండే మానవుల మలమూత్రాలు - అక్కడే ఉండే బురద నేలల్లోకి పంపుతారు. ఆ బురద నేలల్లోని క్రిమి కీటకాలు వాటిని శుభ్రం చేసి నీటిని మాత్రం బయోస్పియర్‌లోని పంటపొలాల్లో వాడకానికి సరిపోయేవిగా మిగులుస్తాయి.

## మరి అసలు విషయమో ?

ఇదంతా ఒకతీరైతే, మనిషికి కావాల్సిన శరీరక అవసరాల మాటేమిటి, అనే ప్రశ్న ఉదయిస్తుంది ఎవరికైనా ! అసలు బయోస్పియర్‌ను బయటి నుంచి చూసేందుకు రోజు 750 మంది చొప్పున సందర్శకులు వస్తుంటారు. లోపల బయోస్పియరియన్స్ రెండేళ్ళపాటు ఉండి పోతారనగానే అందరి లోనూ కదలాడే ప్రశ్నలు కొన్ని ఉంటాయి. ముఖ్యంగా లోపలివారి సెక్సు జీవితం ఎలాగనేది తొలి ప్రశ్న ? బయోస్పియర్‌లోనూ సెక్స్ ఉంటుందా ? 'నిరాక్షేపణీయంగా ఉండొచ్చునంటారు శాస్త్రజ్ఞులు. లోపలికి వెళ్ళినవారు ఎనిమిది మందీ ఒంటరి వాళ్ళే. నలుగురు పురుషులు, నలుగురు స్త్రీలు గాబట్టి వాళ్ళలో వాళ్ళు ఇష్టం వచ్చినట్లు జతకట్టే వీలుంటుంది. ఆ విషయంలో నియమ నిబంధనలు ఏవీ తాము విధించేది లేదంటారు నిర్వాహకులు. అయితే ఒక్కటే షరతు 'బయోస్పియరియన్స్ మాత్రం బిడ్డల్ని కనరాదు' అనేది ఈ షరతు ! దీనికి మాత్రం ఎనిమిది మందీ అంగీకరించారు. లోపలి వారికి డబ్బు సమస్య ఉండదు. అసలు వారికి ఖర్చులే ఉండవు. ఇక దురదృష్టవశాత్తు లోపల ఉండగానే ఎవరైనా మరణిస్తే ఆ 'శవాన్ని' ఎయిర్ లాక్‌లోంచి బయటకు తోసేస్తారు అంతే !!

## ప్రైవేటు మనీతోనే ప్రయోగం

ఇంత ఖర్చు పెడుతూ రూపొందించిన బయోస్పియర్‌ల పట్ల సాధించేదేదైనా ఉందా ? ఈ విషయంలో చాలామందికి చాలా సందేహాలున్నాయి. అసలు బయోస్పియర్-2 ప్రయోగం విజయవంతం అవుతుందన్న విశ్వాసం కూడా కొందరికి లేదు. ముఖ్యంగా అమెరికా ప్రభుత్వానికి, ఈ ప్రయోగాలలో అమెరికా ప్రభుత్వం ఏమీ పాలుపంచుకోవటం లేదు. ఖర్చవుతున్న డబ్బంతా పూర్తిగా ప్రయివేటు ధనమే ! అంతా ఎడ్వర్డ్ బాస్‌దే ! "ఏ అంగారక గ్రహంమీదో మానవ నివాసం కోసం ఇంత శ్రమిస్తున్నారంటే నవ్వొస్తుంది అంగారక గ్రహం మీదికి మనిషి వెళ్ళటానికి ఇంకో శతాబ్దం పైనే పడుతుంది అప్పటి పరిస్థితులేలా ఉంటాయో ఇపుడే ఎందుకు ఆలోచించడం అంటారు. 'ఉటా' విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఫ్రాంక్ శాలిస్‌బరీ. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనాలో ప్రొఫెసర్ చార్లెస్ హచిన్‌సన్ అయితే "వీళ్ళంతా డబ్బెందుకు ఖర్చు పెడుతున్నారో అర్థం కావటం లేదు ! ఏమిటి వీళ్ళ లక్ష్యం?" అంటారు. ఆ మాటకు బయోస్పియర్ శాస్త్రజ్ఞులు నవ్వుతూ సమాధానం చెప్తారు - "వీళ్ళంతా సందేహరాయుళ్ళు! ఇవన్నీ ఎలా పనిచేస్తాయి, అని ప్రశ్నించే వీళ్ళకు పాజిటివ్ అప్రోచ్ లేదు, అన్నిటినీ సరిగా అమరిస్తే ఎందుకు పనిచేయవు అనేదే మా ప్రశ్న!" అంటారు. అమెరికా జియాలజికల్ సర్వేకు చెందిన టోని బర్గెస్ బయోస్పియార్‌లోని ఎడారి ప్రాంతాన్ని రూపొందించారు. "ఈ భూమి అంతా ఒక సజీవ ప్రాణివంటిదని గియా సిద్ధాంతం పేర్కొంటుంది. ఒక ప్రాణి తనలోని అన్ని వ్యవస్థలను నియంత్రిస్తున్నట్లు, భూమి కూడా తన వాతావరణాన్ని, సముద్రాలనీ, ఉష్ణోగ్రతల్నీ

నియంత్రిస్తుంది బయోస్పియర్‌లో వాళ్ళు రుజువు చేయదల్చింది అదే!" అంటారాయన. కానీ బయోస్పియర్-2 వెనుక మూలస్తంభాలలా ఉన్న వాళ్ళంతా ఒకప్పుడు "న్యూ మెక్సికో కమ్యూన్"లో భాగస్వాములే కావటం విశేషం. ఆ కమ్యూన్ గురించి పలువురికి సందేహాలున్న మాట వాస్తవం. దీనికి తోడు బాస్, ఆలెన్, మార్గరేట్ ప్రభృతులు కూడా ఎవ్వరి ప్రశ్నకు సూటిగా సమాధానాలు ఇవ్వరు. బయోస్పియర్-2 ప్రయోగంలో గతంలో పాల్గొన్న వారిలో కొందరు ఆ ప్రయోగం వెనుక నైతికాంశాల గురించి పలు ప్రశ్నలు వేస్తే వాళ్ళను ఉద్యోగాలలో నుండి తీసేస్తారు తప్ప ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేదు. టక్సన్ నగరంలో ఉంటూ, బయోస్పియర్-2 ప్రాజెక్ట్ నాయకులకు 12 సంవత్సరాలపాటు సలహాదారుడిగా ఉన్న ఫిజిషియన్ అండ్రో వీల్ అయితే – 'నాకు వాళ్ళ గురించి చాలా అనుమానాలు ఉన్నాయి' అని స్పష్టంగా ప్రకటించారు. అలా ఎందుకన్నావో చెప్పమంటూ బయోస్పియర్ వాళ్ళూ ఆయనకో నోటీస్ జారీ చేసారు. నోరుజారి నోటీసులు తెచ్చుకోవలసి వచ్చింది అడ్రోవీల్.

## కొత్త నాగరికతకు పునాది

ఇరవై సంవత్సరాల క్రితం జాన్ ఆలెన్, తనకో జీవితదర్శం ఉందని చెప్పేవారు. 'ఇప్పటి నాగరికత అంతా నాశనమైంది. ఇది కుళ్ళిన సంఘం. దాని శిథిలాలలోంచే నూతన నాగరికత నిర్మాణానికి మేం విత్తనాలు వేస్తున్నాం. ఈ నూతన నాగరికతకు సరిహద్దులు ఉండవు. గగనాంతర గ్రహ సీమల్లోకి సైతం ఈ నాగరికత విస్తరిస్తుంది. కొత్త మనిషి (బయోస్పియరియన్) నూతన జీవావరణంలో ఒక భాగమై ఉంటాడు ! మనిషి జీవనం, జీవావరణంలోని ఇతర జీవరాసుల ఉనికిపై ఆధారపడి ఉంటుంది. అదే మా ప్రయోగ లక్ష్యం! అని అంటారాయన. జాన్ అలెన్ 'జానీ డాల్ఫిన్' పేరుతు కవితలు కూడా రాస్తారు. బయోస్పియర్-2 దగ్గరున్న గిఫ్ట షాపుల్లో ఆయన రాసిన కవితలు కూడా సందర్శకులు కొనుక్కోవచ్చు ఆయన రాసిన పద్యాల్లో ఒకరి – ప్రయోగ లక్ష్యాన్ని సూటిగా చెప్తుందనుకోవచ్చు, వారి అసలు ఉద్దేశ్యం ఏమిటో, నిజాయితీ ఎంతో సరిగ్గా అంచనా వేయటం కష్టం కావచ్చు గాని-వారి ప్రయోగం మాత్రం అపూర్వం, అద్భుతం అన్నట్లు, అలెన్, సారీ – జానీ డాల్ఫిన్ రాసిన కవితకు స్వేచ్ఛానువాదం ఇది. చిన్న తనంలో మట్టి గుఱ్ఱాలు ఎక్కి సామ్రాజ్యాలు తిరిగాను,వయస్సులో మనసుతురంగమెక్కి సాహసాలు చేసానుఈ శరీర కణంలోంచి ఇక నక్షత్ర మండలాల్లోకి సాగిపోతానుఎన్నెన్నో ప్రగల్భాలతోను, సవాళ్ళతోను, ఎన్నో సంవత్సరాల కృషితోను, ఎంతోమంది శాస్త్రజ్ఞుల కృషితోను రూపొందించబడిన మరో ప్రపంచమైన "బయోస్పియర్-2" కడకు నిరపయోగమయిందనే చెప్పాలి. ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించి, వారిని ఆశ్చర్యచకితులను చేసి, టాటాలు చెప్పుకుంటూ లోనికి ప్రవేశించిన శాస్త్రజ్ఞులు బృందం "బ్రతుకుజీవుడా" అని బయటపడ్డారు. ఈ ఘోరం భూమి మీద జరిగింది గనుక బయట పడిన వీరు బ్రతికి బట్టకట్ట గలిగారు గాని ఆ ప్రయోగమేదో ఏ చంద్రుని మీదో, అంగారకుని మీదో జరిగితే, టాటాలు చెప్పిన 8 మందిని ప్రపంచం మరిచిపోయేది.

## "బయోస్పియర్" వైఫల్యానికి కారణాలు,

ఈనాడు 1-11-1993

"గత ఏడాది సెప్టెంబర్ 26న బయోస్పియర్-2లో రెండేళ్ళ కాలం ఉండవలసిన వారు అందులో ప్రాణ వాయువు బాగా తగ్గిపోయిన కారణంగా తప్పని సరై బయటకు వచ్చేసారు".

పై అధికారపు వార్తను బట్టి బయోస్పియర్ ప్రయోగం సర్వనాశనమయిందని జ్ఞానులు గుర్తించాలి. మనుష్య జ్ఞానం కంటే దేవుని జ్ఞానం ఎంత ఉన్నతమైనదో ఇప్పటికైనా ఈ లోకం తెలుసుకోవాలి. వీరీ ప్రయోగంలో సక్సెస్ కాలేరని బైబిల్ ముందుగానే చెప్పింది. (1 కొరింథీ 1:19 – 20)ఇంతవరకు అధునాతన పిచ్చి ప్రపంచము శాస్త్రవేత్తలను ఎలా మాయ చేస్తూ వున్నదో చదివారు. ఇక బైబిల్‌ని పరిశీలించండి.

**అపొ॥కా॥ 17:24-29 జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువై యున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును, ఊపిరిని,**

**సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైన కొదువయున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడవాడు కాడు. మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయన యందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము. ఉనికి కలిగియున్నాము. అటువలె మనమాయన సంతానమని ఈ కవీశ్వరులలో కొందరు చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమై యుండి, మనష్యుల చమత్కార కల్పనల వలన మల్చబడిన బంగారమునైనను, వెండినైనను, రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంపకూడదు.**

**యెషయా 45:18 ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు. ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా నుండునట్లు ఆయన దాని సృజింపలేదు. నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను. ఆయన సెలవిచ్చునదేమనగా, యెహోవాను నేనే మరి ఏ దేవుడును లేడు.**

**కీర్తనలు 115:16ఆకాశములు యెహోవావశముభూమిని ఆయన నరుల కిచ్చియున్నాడు. నివాసయోగ్యమైనది భూమి**

**ఆది 1:24-28దేవుడు వాటి వాటి జాతి ప్రకారము జీవముగల వాటిని,** అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను, పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించు గాకని పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు ఆయా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆయ జాతుల ప్రకారము పశువులను, ఆయా జాతులప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను. అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు మన స్వరూపమందు, మన పోలిక చొప్పున నరులను చేయుదము. వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను, పశువులను సమస్త భూమిని, భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా మీరు ఫలించి , అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి. సముద్రపు చేపలను, ఆకాశపక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను.

**యోబు 20:5 ఆది నుండి నరులను భూమి మీద నుంచబడిన కాలము మొదలుకొని ఈలాగు జరుగుచున్నది నీకు తెలియదా ?**

**యోబు 37:12,13 ఆయన వలన నడిపింపబడినవై నరులకు నివాస యోగ్యమైన భూగోళము మీద మెరుపును, మేఘములును సంచారము చేయును ఆయన వాటికి ఆజ్ఞాపించునది యావత్తును అని నెరవేర్చును. శిక్షకొరకే గాని తన భూలోకము కొరకే గాని కృప చేయుటకై గాని ఆయన ఆజ్ఞాపించిన దానిని అవి నెరవేర్చును.**

పై వచనాలను గమనిస్తే మానవులు భూమి మీద మాత్రమే బ్రతకాలి సృష్టిలో మరే గ్రహంలో కాదు అని బైబిల్ బోధిస్తుంది. భూమి మీద ప్రళయం సంభవించి ఒకవేళ భూమి లయమైపోతే అంతరిక్షంలో ఏ గ్రహమూ వుండదు. అన్నీ లయమైపోతాయి. (యెషయా 40:26, యిర్మియా 33:26, యోబు 38:33, కీర్తన 19:1-4; కీర్తన 74:16,17 గమనించండి).

**11 కొరింథి 3:10-12 భూమిమీద విద్యుదయస్కాంత ప్రభావం ఉండాలంటే, భూమి శూన్యంలో నిలబడాలంటే, భూమి మీద ఋతువులు ఏర్పడాలంటే నక్షత్రాలు, గ్రహాలు, సపోర్టు కావాలి. భూమే లేకపోతే అంతరిక్షంలో ఏ నక్షత్రం, గ్రహం ఉండదు. ఇవన్నీ ఒకదానికొకటి లింకింగ్ కలిగియున్నాయని బైబిల్ చెపుతుంది.**

## భూమి పరిస్థితి

గ్లోబల్ వార్మింగ్‌తో భూమి వేడెక్కిపోతుంది. భూమి రక్షణ కవచమైన ఓజోన్ పొర చిరిగిపోతుంది. సూర్య కాంతిని వడపోసే ఓజోన్ పొర, పలుచబడి, చిరిగిపోతే అతినీలలోహితకిరణాలు డైరెక్ట్‌గా భూమి మీద తాకితే

మానవాళి తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాలి. అధిక వేడి వలన భూమి భగ్గుమంటుంది. అంతే కాకుండా ప్రపంచ అగ్రరాజ్యాలు దగ్గర భూమి 100 సార్లు తగులబెట్టే మరణాయుదాలు, ఆటం, హైడ్రోజన్ యురేనియమ్, క్రిమి, లేజర్ బాంబులు పుష్కలంగా ఉన్నాయి. మూడవ ప్రపంచయుద్ధం వస్తే భూమి మరుభూమిగా మారిపోతుంది.

దేవుడు భూమిని అగ్నితో కాల్చబోతున్నాడు సంఘం విత్తబడిన తర్వాత, భూమి లయము చేయబడుతుంది. భూమి లయమయిపోతే అంతరిక్షం అంతరించిపోతుంది. అంతరిక్షంలో ఉన్న గ్రహాలు, నక్షత్రాలు భూమి కోసమే భూమి నరుని కోసం. నరుడు లేకపోతే భూమి అవసరం లేదు, భూమి లేకపోతే అంతరిక్షం అవసరంలేదు. భూమిని వదిలి అంతరిక్షానికి ఎగిరిపోవాలని అనుకుంటున్న అమాయక మానవుడి ఆశ నిరాశేనని బైబిల్ చెపుతుంది. జరుగుని దానిని ఆలోచించడం, కలలు కనడం మనిషికి అలవాటుగా మారింది. బైబిల్ గమనించండి.

**11పేతురు 3:10-12 అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును. భూమియు దాని మీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవిగనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహా వేండ్రముతో కరిగిపోనట్టియు, దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో ఆపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత్త గలవారై యుండవలెను.**